





# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక PEN POWER TELUGU DAILY ప్రశ్నించడం మన హక్కు








సంపుటి : 11 సంచిక :49 పేజీలు : 12 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : కాకినాడ బుధవారం 23 అక్టోబర్ 2024 వెల : 5/-రూ॥

VOLUME : 11 ISSUE :49 PAGES : 12 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : KAKINADA WED 23 OCTOBER 2024 PRICE : 5/- RS

Simultaneously Published form Kakinada,Visakhapatnam, Ongole Circulated by Srikakulam,Vizianagaram, Eluru,Vijayawada,Guntur, Nelloru,Chittur,YSR Kadapa, Kurnool, Anantapur




# ఏపీని డ్రోన్ హబ్‌గా మార్చడమే మా లక్ష్యం

- మంగళగిరిలోని సీకే కన్వెన్షన్ వేదికగా అమరావతి డ్రోన్ సమ్మిట్-2024
- సీఎం చంద్రబాబు నాయుడు చేతులమీదుగా ప్రారంభమైన సమ్మిట్
- డ్రోన్స్... ఫ్యూచర్ గేమ్ ఛేంజర్స్ అన్న చంద్రబాబు
- ఇకపై డ్రోన్ పైలట్ ప్రాజెక్టులకు ఏపీ వేదిక అవుతుందని వ్యాఖ్య
- మరో 15 రోజుల్లో డ్రోన్ పాలసీ తీసుకువస్తామని వెల్లడి

**పెన్ పవర్ డెస్క్:**ఏపీలోని కూటమి ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న అమరావతి డ్రోన్ సమ్మిట్-2024ను సీఎం చంద్రబాబు ప్రారంభించారు. మంగళగిరిలోని సీకే కన్వెన్షన్ వేదికగా ఈ సమ్మిట్ ప్రారంభమైంది. రెండు రోజులపాటు ఈ సమ్మిట్ జాతీయస్థాయిలో జరుగుతుందని అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ.. డ్రోన్ల వినియోగంలో ఆంధ్రప్రదేశ్‌ను దేశంలోనే టాప్‌లో ఉండేలా ఈ సదస్సు తొలి అడుగు కావాలని ఆకాంక్షించారు. ఇలాంటి కార్యక్రమం దేశంలోనే మొదటిది అని తెలిపారు. అలాగే డ్రోన్స్ అనేవి ఫ్యూచర్ గేమ్ ఛేంజర్స్ అని పేర్కొన్నారు. ఏపీని డ్రోన్ హబ్‌గా మార్చడమే తమ లక్ష్యమని చంద్రబాబు స్పష్టం చేశారు. విజయవాడ వరదల సమయంలో డ్రోన్ సేవలు కీలకంగా మారాయని గుర్తు చేశారు. రెస్క్యూ బృందాలు కూడా చేరుకోలేని చోటుకు డ్రోన్ల ద్వారా బాధితులకు ఆహారం, మెడిసిన్స్, తాగునీరు అందజేశామన్నారు. శాంతిభద్రతల పరిరక్షణలోనూ డ్రోన్స్ ఉపయోగపడతాయని తెలిపారు. ఎవరైనా తప్పు చేస్తే లైవ్ విజువల్స్‌తో సహా నిమిషాల్లో పట్టుకుని శిక్షిస్తామని ముఖ్యమంత్రి హెచ్చరించారు. ఇకపై డ్రోన్ పైలట్ ప్రాజెక్టులకు ఏపీ వేదిక అవుతుందన్నారు. మరో 15 రోజుల్లో డ్రోన్ పాలసీ తీసుకువస్తామని తెలిపారు. దీంతో పాటు డ్రోన్ సర్టిఫికేట్ ఏజెన్సీని కూడా ఏర్పాటు చేస్తామన్నారు. ఓర్వకల్లులో 300 ఎకరాల భూమిని కూడా కేటాయిస్తామని చంద్రబాబు చెప్పారు. డ్రోన్ కంపెనీలకు తమ ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందని తెలిపారు. థింక్ గ్లోబల్లీ.. యాక్ట్ గ్లోబల్లీ తమ ప్రభుత్వ విధానమని ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

## బిష్ణోయ్‌ని కాల్చి చంపండి.. కోటి రూపాయలు ఇస్తా..



**పెన్ పవర్ డెస్క్:**గ్యాంగ్‌స్టర్ లారెన్స్ బిష్ణోయ్‌ని ఎన్‌కౌంటర్‌లో హతమార్చిన పోలీసు అధికారికి క్షత్రియ కర్ణి సేన భారీ రివార్డు ప్రకటించింది. గతేడాది డిసెంబర్‌లో బిష్ణోయ్ ముఠా సభ్యులచే కాల్చి చంపబడిన ప్రముఖ రాజ్‌పుత్ నాయకుడు సుఖ్‌దేవ్ సింగ్ గోగమేడి మరణానికి ప్రతీకారంగా క్షత్రియ కర్ణి సేన నాయకుడు రాజ్ షెకావత్ ఈ రివార్డ్ ప్రకటించారు.
బిష్ణోయ్ దేశానికి ముప్పు అని పేర్కొన్న కర్ణి సేన జాతీయ అధ్యక్షుడు డాక్టర్ రాజ్ షెకావత్.. అతని హతమార్చిన ఏ పోలీసు అధికారికైనా కోటి పదకొండు లక్షల పదకొండు వేల రూపాయలు (రూ. 1,11,11,111/) రివార్డు ఇస్తామని తెలిపారు. ఈ మేరకు ఆయన వీడియో విడుదల చేశారు. కర్ణి సేన చీఫ్

వివరాలు 2లో..

## ఏపీలో సర్టిఫికెట్ల కష్టాలకు టాటా... వాట్సాప్ లో ఇస్తుంది మెటా

- యువగళంలో సర్టిఫికెట్ల కోసం ప్రజల కష్టాలు తెలుసుకున్న లోకేశ్
- వాట్సాప్ ద్వారా జారీ చేసే ఏర్పాటు చేస్తానని లోకేశ్ హామీ
- అధికారంలోకి రాగానే మాట నిలుపుకునే ప్రయత్నం
- వాట్సాప్ మాతృసంస్థ మెటాతో కీలక ఒప్పందం



**పెన్ పవర్ డెస్క్:**కుల ధృవీకరణ సర్టిఫికెట్ కావాలంటే మూడు గవర్నమెంట్ ఆఫీసులు, నలుగురు వరకూ వివిధ హోదాల అధికారులు, సిబ్బంది చుట్టూ ఓ వారం రోజులు తిరగాల్సిందే. కరెంటు, నల్లా, ఇంటి పన్ను, ఇతరత్రా బిల్లులు చెల్లించాలంటే సంబంధిత కార్యాలయాల్లో ఇప్పటికీ ఎడతెగని క్యూలలో నిరీక్షణ తప్పదు. నాడు తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ చేపట్టిన యువగళం పాదయాత్రలో ఈ సర్టిఫికెట్ల కష్టాలను యువత ఏకరువు పెట్టారు. వాట్సాప్ లో ఒక టెక్స్ట్ మెసేజ్ చేస్తే ఇంటికి, మనిషికి అవసరమైన సమస్త వస్తువులు వస్తున్నప్పుడు,

వివరాలు 2లో..


## దేశవ్యాప్తంగా సీఆర్‌పీఎస్ స్కూళ్లకు బాంబు బెదిరింపులు



**పెన్ పవర్ డెస్క్:**దేశవ్యాప్తంగా సీఆర్ పీఎఫ్ స్కూళ్లలో ఒకేసారి బాంబులు పెడుతున్నట్లు బెదిరింపు మెసేజ్ లు పంపించారు గుర్తుతెలియని దుండగులు. ఢిల్లీలోని రెండు, హైదరా బాద్ లోని ఒకటి సహా దేశవ్యాప్తంగా ఉన్న సెంట్రల్ రిజర్వ్ పోలీస్ ఫోర్స్ స్కూళ్లకు ఈమెయిల్స్ ద్వారా బెదింరిపు మేసేజ్ పంపించారు. ఈ మెయిల్స్

వివరాలు 2లో..

## హత్యకు గురైన బాలిక కుటుంబాన్ని పరామర్శించనున్న జగన్



- నేడు కడప జిల్లాలో పర్యటించనున్న వైసీపీ అధినేత
- గుంటూరు నుంచి హెలికాప్టర్ లో బద్వేల్ కు వెళ్లనున్న జగన్
- రాత్రికి పులివెందులలో బస

**పెన్ పవర్ డెస్క్:**బద్వేల్ లో ప్రేమోన్మాది చేతిలో ఇంటర్ బాలిక హత్యకు గురైన సంగతి తెలిసిందే. హత్యకు గురైన బాలిక కుటుంబ సభ్యులను వైసీపీ అధినేత జగన్ పరామర్శించనున్నారు. కడప జిల్లాలో జగన్ పర్యటించనున్నారు. గుంటూరు నుంచి

వివరాలు 2లో..

## వక్ఫ్ లా జేపీసీ సమావేశంలో రచ్చ రచ్చ..

### బాటిల్ పగలగొట్టిన టీఎంసీ ఎంపీ..చేతికి గాయం



- వక్ఫ్ బిల్లుపై జాయింట్ పార్లమెంటరీ కమిటీ సమావేశంలో అనూహ్య ఘటన
- ఢిల్లీలో వక్ఫ్ బిల్లుపై జాయింట్ పార్లమెంటరీ కమిటీ భేటీ
- బీజేపీ ఎంపీ అభిజిత్, టీఎంసీ ఎంపీ కల్యాణ్ బెనర్జీ మధ్య వాగ్వాదం
- గాజుతో తయారైన వాటర్ బాటిల్ విసిరిన కల్యాణ్ బెనర్జీ
- ఈ క్రమంలో కల్యాణ్ బెనర్జీకి గాయాలు
- ఆసుపత్రికి తీసుకెళ్లిన ఒవైసీ, సంజయ్ సింగ్

వివరాలు 2లో..

## ఇలాంటి వాళ్లు కూటమి ప్రభుత్వం గురించి మాట్లాడడం సిగ్గుచేటు

- ఇటీవల అత్యాకోడళ్లపై అత్యాచారం
- బద్వేలులో ప్రేమోన్మాది చేతిలో ఇంటర్ విద్యార్థిని బలి
- కూటమి ప్రభుత్వ పెద్దలను లక్ష్యంగా చేసుకున్న వైసీపీ నేతలు
- నేడు బద్వేలులో ఇంటర్ విద్యార్థిని కుటుంబీకులకు జగన్ పరామర్శ
- వైసీపీ విమర్శలకు ఘాటుగా బదులిచ్చిన హోంమంత్రి అనిత



**పెన్ పవర్ డెస్క్:**అత్తాకోడళ్లపై అత్యాచారం, బద్వేలులో ప్రేమోన్మాది చేతిలో ఇంటర్ విద్యార్థిని హత్యకు గురికావడం వంటి అంశాల్లో వైసీపీ నేతలు రాష్ట్ర ప్రభుత్వాన్ని తీవ్రస్థాయిలో విమర్శిస్తుండడం తెలిసిందే. సీఎం చంద్రబాబును, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ను, మంత్రి నారా లోకేశ్ ను, హోంమంత్రి అనితను వైసీపీ నేతలు లక్ష్యంగా చేసుకుని వాగ్బాణాలు

వివరాలు 2లో..

## ఏ ముఖ్యమంత్రి చేయని దుర్మార్గాలు జగన్ చేశారు



- ముంబై హీరోయిన్ ను పోలీసు అధికారులతో వేధించారన్న గొట్టిపాటి
- రాష్ట్రంలోని అన్ని వ్యవస్థలను నాశనం చేశారని విమర్శ
- రాష్ట్రాన్ని గాడిలో పెట్టే దిశగా చంద్రబాబు పని చేస్తున్నారని కితాబు

**పెన్ పవర్ డెస్క్:**వైసీపీ అధినేత జగన్ పై ఏపీ మంత్రి గొట్టిపాటి రవికుమార్ విమర్శలు గుప్పించారు. ఏ ముఖ్యమంత్రి చేయని దుర్మార్గపు పనులను ఐదేళ్ల పాలనలో జగన్ చేశారని ఆయన ఆరోపించారు. రాష్ట్రంలో శాంతిభద్రతలను పట్టించుకోలేదని అన్నారు. జగన్ చేసిన అరాచకాల వల్ల రాష్ట్రంలోని అన్ని వ్యవస్థలు నాశనమయ్యాయని చెప్పారు.

వివరాలు 2లో..

## సనాతన ధర్మాన్ని వ్యతిరేకిస్తూనే ఉంటా..

### మరో బాంబ్ పేల్చిన ఉదయనిధి స్టాలిన్

- సనాతన ధర్మ వివాదంపై మళ్లీ స్పందించిన ఉదయనిధి స్టాలిన్
- సనాతన ధర్మాన్ని డెంగ్యూ, మలేరియాతో పోల్చిన ఉదయనిధి
- ఆ వ్యాఖ్యలకు కట్టుబడే ఉన్నానని స్పష్టీకరణ
- పెరియార్, అన్నాదురై, కరుణానిధి అభిప్రాయాలనే వెల్లడించానని స్పష్టీకరణ
- క్షమాపణ చెప్పే ప్రసక్తే లేదని తేల్చి చెప్పిన ఉదయనిధి



**పెన్ పవర్ డెస్క్:**సనాతన ధర్మాన్ని నిర్మూలించాలంటూ గతంలో వివాదాస్పద వ్యాఖ్యలు చేసిన తమిళనాడు ఉప ముఖ్యమంత్రి ఉదయనిధి స్టాలిన్ మరోమారు ఆ వ్యాఖ్యలపై స్పందించారు. తాను చేసిన వ్యాఖ్యలపై క్షమాపణలు చెప్పే ప్రసక్తే లేదని తేల్చి చెప్పారు. గతేడాది సెప్టెంబర్‌లో చేసిన తన వ్యాఖ్యలను తప్పుగా అర్థం చేసుకున్నారని చెప్పారు. సోమవారం ఓ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. ద్రవిడ నేతలు పెరియార్, మాజీ ముఖ్యమంత్రులు సీఎన్ అన్నాదురై, ఎం. కరుణానిధి అభిప్రాయాలనే తాను వెల్లడించినట్టు చెప్పారు. 'మహిళలను చదువుకునేందుకు అనుమతించడం లేదు. వారు ఇల్లు

వివరాలు 2లో..

## ఎడిటర్ వ్యూ

# ఒక్కొక్కరు 16 మంది పిల్లలను కనండి

ప్లీజ్.. పెళ్లి చేసుకోండి, పిల్లల్ని కనండి, అవసరమైతే లీవ్స్ పెట్టండని అంటోంది. ఎందుకని ఈ మార్పు... మొన్న జపాన్, నిన్న చైనా... ఇప్పుడు భారత్... కొత్త స్లోగన్ అందుకుంటున్నాయి..యువత తగ్గిపోతున్న కారణంగా చైనా జీడీపీ కూడా తగ్గుతోంది కాబట్టి. ఇక జపాన్. అమెరికా తరువాత అత్యంత శక్తివంతమైన దేశం. ఎకానమీలో అమెరికా తరువాత జపానే. కాని, చేజేతులా ఆ ప్లేస్‌ను చైనాకు ఇచ్చేసింది. 2010 తరువాత ఆ సెకండ్ ప్లేస్‌ను చైనా లాగేసుకుంది. కారణం.. జపాన్‌లో పిల్లల సంఖ్య తగ్గడం. యువత తగ్గిపోయి వృద్ధుల సంఖ్య పెరిగినందుకు.. జపాన్ ఆర్థిక వ్యవస్థ కుంచించుకుపోయింది. ఇక ఇండియా. అతి త్వరలోనే జర్మనీని క్రాస్ చేసి జపాన్ ప్లేస్‌లోకి వెళ్లబోతోంది. మూడునాలుగేళ్లలో టాప్-3 ఎకానమీగా ఇండియా ఉండబోతోంది ఇండియా. కారణం.. యూత్ ఎక్కువగా ఉండడం. యువత లేని దేశాలు ఆర్థికపరంగా ఎలా కిందకు పడిపోతున్నాయో స్వయంగా చూస్తున్నాం. అదే యువత ఉన్న కారణంగా ఆర్థికంగా ఇండియా ఎలా ఎదుగుతోందో కూడా చూస్తున్నాం. యూత్ లేకపోతే దేశాలు అభివృద్ధి చెందడం లేదా, చైనా-జపాన్ టాప్ పొజిషన్‌లో లేవా అని. ఇప్పటికైతే.. ధనిక దేశాల జాబితాలో చైనా, జపాన్ సెకండ్ అండ్ థర్డ్ పొజిషన్‌లో ఉన్నాయి. కాని, చైనా, జపాన్ ఆర్థికవ్యవస్థల స్పీడ్ మెల్లమెల్లగా తగ్గుతూ వస్తోంది. కారణం.. యూత్ లేకపోవడమే. ఎప్పుడైనా సరే.. కొత్త టెక్నాలజీని అడాప్ట్ చేసుకునేదే యూత్. కొత్త టెక్నాలజీతో వచ్చే వస్తువులను కొనేదే యువత. వాళ్లే లేటెస్ట్ టెక్నాలజీ వెంట పడకపోతే.. ఇక వాటిని తయారు చేయాల్సిన అవసరం ఏంటి? అదే జరిగితే.. కొత్తగా కనిపెట్టడం కూడా అనవసరమే కదా. రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్, లేటెస్ట్ ఇన్నోవేషన్స్ అన్నీ దండగేగా. అందులోనూ యూత్‌లో రిస్క్ తీసుకునే కల్చర్ ఎక్కువగా ఉంటుంది. స్టార్టప్ కావొచ్చు, మరేదైనా బిజినెస్ కావొచ్చు.. రిస్క్ తీసుకుని ముందుకు వెళ్తేనే ప్రాఫిట్స్ వస్తాయి. అమ్మో రిస్క్ ఎందుకు అని భయపడితే.. అలాగే ఉండిపోతారు. సో, యూత్ లేని దగ్గర ఈ రిస్క్ కల్చర్ తగ్గిపోతుంది. అదే జరిగితే.. ఎకానమీపై ఎఫెక్ట్ చూపిస్తుంది.ఈ ప్రపంచంలో రెండు రకాల ఆర్థిక వ్యవస్థలు ఉన్నాయి. ఒకటి సేవింగ్ ఎకానమీ, రెండోది స్పెండింగ్ ఎకానమీ. నిన్న మొన్నటి వరకు ఇండియాది సేవింగ్ ఎకానమి. వచ్చిన దాన్లో ఎంతో కొంత దాచుకోవడమే చూశాం. ఇప్పుడు భవిష్యత్‌పై భయం పోయింది. ఎప్పుడేం జరుగుతుందోనన్న భయం లేదిప్పుడు. సో, దాచుకోవడం తగ్గించి కాస్త ఎక్కువ ఖర్చు చేయడం మొదలుపెడుతున్నాం. అమెరికాది ప్యూర్‌గా స్పెండింగ్ ఎకానమి. అక్కడ ఐదు రోజుల పాటు సంపాదించిన డబ్బుని వీకెండ్‌లోని రెండు రోజుల్లో ఖర్చు పెట్టేస్తారు. కారణం.. సోమవారం నుంచి మళ్లీ చేతిలో డబ్బులు పడతాయనే భరోసా. అమెరికా సహా యూరప్ దేశాలది స్పెండింగ్ ఎకానమిస్ కాబట్టే.. రెండు ప్రపంచ యుద్ధాలను ఫేస్ చేసిన తరువాత కూడా అంతే ఫాస్ట్‌గా డెవలప్ అయ్యాయి. అమెరికాను పక్కన పెడితే యూరప్ దేశాలు, జపాన్ ఇప్పటికీ స్పెండింగ్ ఎకానమీసే. కాకపోతే.. అక్కడ కొనే యూత్ లేరు. వృద్ధుల సంఖ్య పెరిగిపోవడంతో.. ఉన్న దాంతోనే సంతృప్తిపడడం ఎక్కువైపోయింది. సో, ఖర్చు పెట్టడం తగ్గిపోయింది. ఎక్కడైతే ఖర్చుపెట్టడం తగ్గుతుందో, ప్రాడక్ట్స్ సేల్స్ తగ్గుతాయో.. ఇక ఆ దేశ ఆర్థిక వ్యవస్థ కుచించుకుపోతున్నట్టే అర్థం. ప్రస్తుతం జపాన్‌లో ఆ పిరియడే నడుస్తోంది. చైనాలో త్వరలో అలాంటి సిచ్యుయేషన్ రాబోతోంది.ఇక ఫిన్లాండ్. ప్రపంచంలోనే ప్రజలు అత్యంత సంతోషంగా ఉన్న దేశాల్లో టాప్‌లో ఉంటుందది. నేరాలు లేని దేశం కూడా. ఎంత సంతోషమయమైన దేశం అయితే మాత్రం ఏం లాభం..! యూత్ లేరక్కడ. యునైటెడ్ నేషన్స్ ప్రకారం 2030 నాటికి ఫిన్లాండ్ దేశంలోని 47 శాతం మందికి పైగా ప్రజలు 65 సంవత్సరాలు దాటుతారు. అంటే.. దేశంలో సగానికి సగం వృద్ధులే. ప్రపంచ మొత్తం మీద జపాన్ తర్వాత 65 సంవత్సరాలు దాటిన వారు ఎక్కువగా ఉన్న దేశం ఫిన్లాండ్. ఇక కొరియా కూడా టెక్నాలజీలో అప్‌గ్రేడెడ్ కంట్రీనే. అక్కడ కూడా యూత్ తగ్గిపోతోంది. యూత్ తగ్గుతోంది అనడం కంటే.. అసలు పిల్లల్ని పెద్దగా కనడమే లేదు అని చెప్పుకోవాలేమో. ముగ్గురు చనిపోతుంటే ఒకరు పుడుతున్నారు. కొరియాతో పాటు జపాన్, చైనాలోనూ పెళ్లి, పిల్లలపై ఇంట్రస్టే కనిపించడం లేదు అక్కడి యువతకి. ఏమంటే.. సోలో బ్రతుకే సో బెటర్ అంటున్నారు. పెళ్లి చేసుకుంటే.. ఫ్యామిలీ బర్డెన్ మోయాలి, వాళ్ల కోసం కష్టపడాలి, ఇంకాస్త ఎక్కువ సంపాదించాలి అనే మెంటల్ స్ట్రెస్‌లో ఉన్నారు. సో, సింగిల్‌గా ఉన్నంత ఉత్తమం లేదనుకుంటున్నారు. అక్కడి ఆడవాళ్లు కూడా అదే మైండ్‌సెట్‌తో ఉన్నారు. పిల్లల్ని కనాలి, ఫ్యామిలీని చూసుకోవాలి, బండెడు చాకిరీ చేయాలి. అదే పెళ్లి చేసుకోకపోతే.. లైఫ్ అంతా సింగిల్‌గా ఉంటూనే ఎంజాయ్ చేయొచ్చు అని ఫీలవుతున్నారు. ఈ ట్రెండ్ ఇలాగే కొనసాగితే.. చైనా, జపాన్‌లో ఇప్పుడు కనిపిస్తున్న డెవలప్‌మెంట్ అంతా ఆగిపోతుంది. అభివృద్ధి తగ్గిపోతుంది కూడా. ఎందుకంటే.. టెక్నాలజీపైనా, రీసెర్చ్‌పైనా, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌పైనా పెట్టాల్సిన ఇన్వెస్ట్‌మెంట్‌ని.. భవిష్యత్తులో హాస్పిటల్స్ కోసం, ఓల్డ్ ఏజ్ హోమ్స్ కోసం, వారికి ఇవ్వాల్సిన పెన్షన్స్ కోసం, హెల్త్‌కేర్ సిస్టమ్ కోసం పెట్టాల్సి వస్తుంది. ఇప్పుడు దక్షిణాది రాష్ట్రాల్లో ఇదే స్లోగన్ వస్తోంది.. నిన్న చంద్రబాబు.. ఇవాళ స్టాలిన్ పిల్లలను కనండి అంటూ కామెంట్స్ చేసేస్తున్నారు.దక్షిణ భారతదేశంలో మధ్య వయసు వాళ్లే ఎక్కువగా కనిపిస్తున్నారిప్పుడు. 2047 నాటికి.. వీళ్లంతా వృద్ధుల జాబితాలోకి వెళ్తారు. సంతానోత్పత్తి రేటులో జాతీయ సగటు 2.1 ఉంటే.. సౌత్ ఇండియాలో సంతానోత్పత్తి రేటు 1.6కి పడిపోయింది. అంటే.. ఏపీతో సహా దక్షిణాదిన వృద్ధాప్య సమస్య సంకేతాలు కనిపించడం మొదలైందన్నమాట. ప్రస్తుతం ఇండియాలో యూత్ ఎక్కువగా ఉన్నారు కాబట్టి ఇప్పటికిప్పుడు వచ్చిన సమస్యేం లేదు. మన దగ్గరున్న యూత్ సగటు వయసు 29 సంవత్సరాలు. ప్రపంచంలో మరే దేశంలో లేని యూత్ ఇండియాలోనే ఉన్నారు. 2047 వరకు జనాభాపరంగా, యూత్ పరంగా మనకొచ్చిన ఇబ్బందేం లేదు. మరో పాతికేళ్ల వరకు ఇప్పుడున్న యువతే దేశాన్ని నడిపిస్తుంది. మరి ఆ తరువాత..? ఇప్పుడు యావరేజ్‌గా 29 ఏళ్లున్న వాళ్లు పాతికేళ్ల తరువాత రిటైర్మెంట్‌కు దగ్గరపడతారు. సో, 2047 తరువాత వృద్ధ భారతం తయారవొచ్చు. అలా కాకుండా ఉండాలంటే.. ఇదిగో ఇప్పటి నుంచే ఒక కుటుంబం ముగ్గురు నలుగురిని కనాలని చెబుతున్నారు. ఇద్దరు పిల్లల కంటే ఎక్కువ ఉంటే.. స్థానిక ఎన్నికల్లో పోటీ చేయకూడదనే చట్టం ఉంది. ఇప్పుడు సీఎం చంద్రబాబు ఏమంటున్నారో తెలుసా. ఇద్దరు పిల్లల కంటే ఎక్కువ ఉన్నవారు మాత్రమే స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసేందుకు అర్హులుగా చట్టం తీసుకురావాల్సిన అవసరం ఉంది అని.ఒకప్పుడు జనాభా నియంత్రణను పాటించి, విజయవంతంగా పూర్తి చేసింది దక్షిణాది రాష్ట్రాలే. అదే.. ఆనాడు చేసిన తప్పు అని ఇప్పుడు ఫీల్ అవుతున్నాయి. చదువుకున్న వాళ్లు ఎవరైనా.. ఒకరు లేదా ఇద్దరు అనే అనుకుంటారు. కేరళ.. అక్షరాస్యతలో ఫస్ట్ ర్యాంక్ సాధించిన రాష్ట్రం. అందుకే, కేరళ కూడా అదే పని చేసింది. అక్కడ జనాభాను బాగా నియంత్రించారు. 1970'బ, 1980'బ మధ్య జనాభా నియంత్రణకు చాలా ప్రాధాన్యత ఇచ్చారు. ఒకరిద్దరు పిల్లల్ని కంటే చాలు అంటూ ప్రభుత్వాలు పెద్ద ఎత్తున ప్రచారం చేయడంతో జనం కూడా అదే ఫాలో అయ్యారు. ఏపీ, తెలంగాణ, కేరళ, తమిళనాడు, కర్నాటక.. ఇలా రాష్ట్రాలన్నీ జనాభాను నియంత్రించాయి. అప్పుడు అలా చేసిన కారణంగా.. ఇప్పుడు వృద్ధుల సంఖ్య వేగంగా పెరిగే రాష్ట్రాలుగా మిగలబోతున్నాయి దక్షిణాది రాష్ట్రాలు. అందుకే, కేరళ సైతం జనాభాను పెంచేస్తామనే అంటోంది. దానికి తోడు కేంద్రం నుంచి రావాల్సిన వాటా కూడా జనాభా ప్రాతిపదికన ఇస్తున్నారు. దక్షిణాది రాష్ట్రాల్లోని ఎంపీ సీట్ల తగ్గి, ఉత్తరాది రాష్ట్రాల్లో ఎంపీ సీట్ల పెరిగే ప్రమాదం ఉంది. అంతేకాదు.. జీడీపీ వాటా కూడా తగ్గుతుంది. తమిళనాడు సీఎం స్టాలిన్ ఓ సంచలన ప్రకటన చేశారు. 'ప్రతి ఒక్క జంట.. 16 మంది పిల్లలను కనాలనే ఆలోచనతో ఎందుకు ఉండకూడదు' అని ప్రశ్నించారాయన. 'కొత్తగా పెళ్లయిన జంటలకు 16 రకాల ఆస్తులను పొందాలని పూర్వం పెద్దలు ఆశీర్వాదించేవారు. ఇప్పుడు ఆస్తికి బదులుగా 16 మంది పిల్లలను కనాలని, వారు ఆనందంగా జీవించాలని దీవించండి అంటున్నారు సీఎం స్టాలిన్. సీఎం స్టాలిన్‌ది ఆవేశం కాదు.. ఆవేదన. జనాభా నియంత్రణ విధానాలు పకడ్బందీగా అమలు చేసిన దక్షిణాది రాష్ట్రాలకు పార్లమెంటులో ప్రాతినిధ్యం తగ్గిపోయి, నిధుల కేటాయింపులో కోత పడుతోందన్న ఆవేదన.

# ఇలాంటి వాళ్లు కూటమి ప్రభుత్వం గురించి మాట్లాడడం సిగ్గుచేటు

- మొదటి పేజీ తరువాయి

విసురుతున్నారు.

అంతేకాదు, వైసీపీ అధినేత జగన్ రేపు బద్వేలు వెళ్లి ఇంటర్ విద్యార్థిని కుటుంబ సభ్యులను పరామర్శించనున్నారు. దీనిపై ఏపీ హోంమంత్రి అనిత స్పందించారు. మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో అనిత మీడియా సమావేశం నిర్వహించారు.

నేరస్థులు, నేర చరిత్ర కలిగినవారు అధికార ముసుగులో వ్యవస్థల్ని దుర్వినియాగం చేసిన వారు కూటమి ప్రభుత్వం గురించి మాట్లాడటం సిగ్గుచేటని అన్నారు. చంద్రబాబు తన విజన్ తో పోలీస్ వ్యవస్థతో సహా వ్యవస్థలన్నిటినీ పునరుద్ధరిస్తుంటే... బాబాయిని చంపించిన వారు, గత ఐదేళ్లలో మహిళలపై జరిగిన వేల నేరాలపై స్పందించని పులివెందుల ఎమ్మెల్యే గారు ఇప్పుడు మాట్లాడుతున్నారన్నారని వ్యంగ్యం ప్రదర్శించారు.

"2014-2019 మధ్య కాలంలో చంద్రబాబు శాంతిభద్రతలు, రక్షణ కోసం టెక్నాలజీని ఉపయోగించేలా పోలీస్ వ్యవస్థలో సమూల మార్పులు తీసుకొచ్చారు. 2014-2019 మధ్య %జజుచీు% లో డేటా అప్ లోడ్ చేయడంలో ఏపీ దేశంలోనే నెంబర్ వన్ గా ఉంది. జన సమూహం ఎక్కువగా ఉండే చోట ఫింగర్ ప్రింట్స్ సిస్టం కిట్ తో అనుమానాస్పదంగా ఉన్న వ్యక్తులని గుర్తించటం సులువయ్యేది. జగన్ వచ్చాక ఫింగర్ ప్రింట్స్ సిస్టం నిర్వహణ కోసం ఐదేళ్ల కాలానికి రూ.10 కోట్లు ఖర్చు పెట్టకుండా ఆ వ్యవస్థని మూలన పెట్టేశారు. అలాంటి వ్యక్తి ఈ రోజు శాంతి భద్రతల గురించి మాట్లాడటం సిగ్గు చేటు. జగన్ రెడ్డి హయాంలో నడిరోడ్డు మీద హత్యలు, అత్యాచారాలు, అఘాయిత్యాలు జరిగేవి. జగన్ రెడ్డి ఇంటికి కూత వేటు దూరంలో గంజాయి బ్యాచ్ అత్యాచారం చేస్తే ఒక్క మాట మాట్లాడలేదు. జగన్ రెడ్డి పాలనలో %చీజ=దీ% నివేదిక ప్రకారం మహిళలు, చిన్నారుల మీద 2,04,418 నేరాలు నమోదయ్యాయి. ఐదేళ్లపాటు జరిగిన నేరాలలో ఒక్క సంఘటనపై మాట్లాడని వ్యక్తి ఇప్పుడు శవ రాజకీయం కోసం ప్రాకులాడడానికి సిగ్గు పడాలన్నారు. 21 రోజుల్లో శిక్ష అంటూ చట్టబద్ధత లేని దిశా చట్టంతో హడావిడి చేసి 2018 లో టీడీపీ ప్రభుత్వం పెట్టిన 'ఫోర్త్ లయన్' యాప్ పేరు మార్చి దిశా యాప్ అని చెప్పి మగవాళ్లతో కూడా డౌన్ లోడ్ చేయించారు. దిశా యాప్ లేకపోవటం వల్లనే నేరాలు అని అబద్ధపు ప్రచారం చేస్తున్నారు. మరి మీ హయాంలో దిశా యాప్ ఉన్నప్పుడు అన్ని అఘాయిత్యాలు ఎలా జరిగాయి? గత ఐదేళ్లుగా పోలీసులని నేరాల అదుపు చేయడం కోసం కాకుండా తెలుగుదేశం, జనసేన నాయకులని వేధించడం కోసం ఉపయోగించారు. జగన్ రెడ్డీ...

మీ హయాంలో మీ నియోజకవర్గంలో నాగమ్మ, రమ్య, అనూష, శ్రీ లక్ష్మి ఇంత మందిపై అఘాయిత్యాలు జరిగినప్పుడు ఎందుకు పరామర్శించలేదు? ఇప్పుడు శవ రాజకీయం చేయడం కోసం కూటమి ప్రభుత్వంపై బురద జల్లడానికి పరామర్శలకు వెళుతున్నారా? రమ్య హత్య జరిగినప్పుడు పరామర్శకు వెలుతుంటే లోకేశ్ ను, నన్నూ అడ్డుకుని ఇబ్బందులు పెట్టారు. బెంగళూరులో రెస్ట్ తీసుకుంటూ అప్పుడప్పుడు రాష్ట్రానికి విజిటింగ్ కు వచ్చే జగన్... చంద్రబాబు గురించి, లోకేశ్ గురించి, పవన్ కళ్యాణ్ గురించి మాట్లాడటం సిగ్గు చేటు!" అంటూ అనిత ధ్వజమెత్తారు.

# బిష్ణోయ్‌ని కాల్చి చంపండి.. కోటి రూపాయలు ఇస్తా..

- మొదటి పేజీ తరువాయి

విడుదల చేసిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఆ వీడియోలో లారెన్స్ బిష్ణోయ్‌ని చంపిన పోలీసు అధికారికి రూ.1,11,11,111 రివార్డు ఇస్తామని తెలిపారు.

**పట్టపగలు కాల్చి చంపారు..**

గతేడాది డిసెంబర్ 5న లో కర్ణి సేన మాజీ చీఫ్, రాజ్‌పుత్ నాయకుడు సుఖ్‌దేవ్ సింగ్ గోగమేడి జైపూర్ లోని తన నివాసంలో టీ తాగుతుండగా గుర్తుతెలియని దుండగులచే కాల్చి చంపబడ్డారు. ఈ ఎదురుకాల్పుల్లో షూటర్లలో ఒకరైన నవీన్ సింగ్ షెకావత్ కూడా మరణించాడు. ఈ ఘటన జరిగిన కొన్ని గంటల తర్వాత లారెన్స్ బిష్ణోయ్ గ్యాంగ్ కాల్పులు జరిపింది తామేనని ప్రకటించింది.

**జైలులో ఉంటూనే హత్యలు, బెదిరింపులు**

డ్రగ్స్ స్మగ్లింగ్‌కు సంబంధించిన ఆరోపణలపై బిష్ణోయ్ ప్రస్తుతం గుజరాత్‌లోని సబర్మతి జైలులో ఉన్నాడు. అక్కడి నుంచే అతను తన ముఠాను నడిపిస్తున్నాడు. ఈ మధ్యనే బిష్ణోయ్ గ్యాంగ్ మహారాష్ట్ర మాజీ మంత్రి బాబా సిద్ధిక్‌ను కాల్చి చంపారు. అంతేకాదు, బాలీవుడ్ నటుడు సల్మాన్ ఖాన్‌ను చంపేస్తామని బెదిరిస్తున్నారు.

# హత్యకు గురైన బాలిక కుటుంబాన్ని పరామర్శించనున్న జగన్

- మొదటి పేజీ తరువాయి

హెలికాప్టర్ లో ఆయన బద్వేల్ కు చేరుకుంటారు. బద్వేల్ లోని రామాంజనేయ నగర్ లో ఉన్న బాలిక కుటుంబ సభ్యులను ఆయన కలవనున్నారు. వారిని పరామర్శించి, ఓదార్చనున్నారు. అనంతరం అక్కడి నుంచి పులివెందులకు చేరుకుంటారు. రేపు రాత్రి పులివెందులలో బస చేస్తారు. మరోవైపు, బాలికను హత్య చేసిన విఘ్నేశ్ ను పోలీసులు అరెస్ట్ చేసిన సంగతి విదితమే.

# సనాతన ధర్మాన్ని వ్యతిరేకిస్తూనే ఉంటా..

- మొదటి పేజీ తరువాయి

విడిచి బయటకు రాకూడదు. భర్తలు మరణిస్తే వారు కూడా చచ్చిపోవాలి. పెరియార్ దీనిని తీవ్రంగా ఖండించారు. నేనిప్పుడు పెరియార్, అన్నాదురై, కళైజ్ఞర్ (కరుణానిధి) మాటలనే చెప్పాను' అని ఉదయనిధి వివరించారు. ముఖ్యమంత్రి స్టాలిన్ కుమారుడైన ఉదయనిధి గత ఏడాది సెప్టెంబర్‌లో ఓ కార్యక్రమంలో మాట్లాడుతూ సనాతన ధర్మంపై వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. సనాతన ధర్మాన్ని 'డెంగ్యూ', 'మలేరియా'తో పోల్చారు. దానిని నిర్మూలించాల్సిన అవసరం ఉందని చెప్పారు. 'సనాతన నిర్మూలన సదస్సు'లో మాట్లాడుతూ ఆయన చేసిన ఈ వ్యాఖ్యలు దేశవ్యాప్తంగా విమర్శలకు దారితీశాయి. సనాతన ధర్మం అనేది సామాజిక న్యాయం, సమానత్వానికి వ్యతిరేకమని ఉదయనిధి పేర్కొన్నారు.

"నా వ్యాఖ్యలను వక్రీకరించారు. ఒక్క తమిళనాడులోనే కాదు.. దేశవ్యాప్తంగా నాపై కేసులు నమోదయ్యాయి. క్షమాపణలు చెప్పాలని వారు నన్ను డిమాండ్ చేస్తున్నారు. అయితే, చెప్పాల్సిన అవసరం లేదు. నా వ్యాఖ్యలపై నేను కట్టుబడి ఉన్నాను. నేను కళైజ్ఞర్ మనవడిని, క్షమాపణలు చెప్పే ప్రసక్తే లేదు" అని ఉదయనిధి తేల్చి చెప్పారు. తనపై నమోదైన కేసులను ఎదుర్కొంటానని స్పష్టం చేశారు.

# దేశవ్యాప్తంగా సీఆర్‌పీఎస్ స్కూళ్లకు బాంబు బెదిరింపులు

- మొదటి పేజీ తరువాయి

సోమవారం అర్ధరాత్రి పంపించినట్టు స్కూల్స్ యాజమాన్యం చెబుతోంది. దీంతో అలెర్ట్ అయిన పోలీసులు ఆయా స్కూళ్లలో భద్రతపరమైన తనిఖీలు చేస్తున్నారు. దీంతో పాటు తమిళనాడులోని కోయంబత్తూరు లోని చిన్న వెడంపట్టి , శరవణం పట్టిలో రెండు ప్రైవేట్ పాఠశాలలకు గుర్తు తెలియన వ్యక్తులు మంగళవారం బాంబు బెదిరింపు ఈమెయిల్స్ పంపించారు. ఢిల్లీలో ఆదివారం బాంబు పేలుడు తర్వాత తాజాగా దేశవ్యాప్తంగా సీఆర్ పీఎఫ్ స్కూళ్లకు, ఇతర కళాశాలకు బెదిరింపులు రావడం కలకలం రేపుతోంది. హైదరాబాద్ లోని జవహర్ నగర్ లో సీఆర్ పీఎఫ్ స్కూల్లో పోలీసులు తనిఖీలు నిర్వహించారు.

# వక్ఫ్ లా జేపీసీ సమావేశంలో రచ్చ రచ్చ..

**పెన్ పవర్ డెస్క్:**వక్ఫ్ లా జేపీసీ సమావేశంలో గందరగోళం నెలకొంది. మంగళవారం ( అక్టోబర్ 22) సమావేశం జరుగుతుండగా.. నేతల మధ్య వాగ్వాదం ముదిరింది. తృణమూల్ కాంగ్రెస్ ఎంపీ కళ్యాణ్ బెనర్జీ గ్లాస్ బాటిల్ ను తీసుకొని టేబుల్ పై కొట్టారు . దీంతో అతని చేతికి తీవ్రగాయమైంది. సమావేశాన్ని మధ్యంతరంగా నిలిపివేశారు. బీజేపీ నేత అభిజిత్ గంగోపాధ్యాయతో వాగ్వాదం సందర్భంగా బెనర్జీ బాటిల్ ను పగలగొట్టినట్లు తెలుస్తోంది. 2024 ఆగస్టులో లోక్ సభలో ఎన్డీయే ప్రభుత్వం ప్రవేశపెట్టిన వక్ఫ్ సవరణ బిల్లును సంయుక్త పార్లమెంటరీ కమిటీకి (జేపీసీ) పరిశీలనకు పంపిన విషయం తెలిసిందే.. మంగళవారం జేపీసీలో వక్ఫ్ సవరణ బిల్లుపై చర్చ జరిగింది. ఈ కమిటీకి బీజేపీకి చెందిన జగదాంబిక పాల్ అధ్యక్షత వహించారు. కమిటీ అధికార, ప్రతిపక్ష నేతల అభిప్రాయాలను తెలుసుకుంటున్న సమయంలో బీజేపీ తీవ్ర అభ్యంతర పదజాలం వాడిందని ప్రతిపక్షాలు ఆరోపించారు. ఇదే ఆరోపణలపై విపక్ష పార్టీలపై బీజేపీ ఎదురు దాడికి దిగింది. ఈ క్రమంలో కమిటీ చైర్ పర్సన్ జగదాంబిక పాల్ సమావేశాన్ని నిబంధనల ప్రకారం నిర్వహించకుండా బీజేపీ సభ్యులకు సపోర్టు చేశారని.. అందుకే వారంతా అభ్యంతరకర పదజాలం వాడారని ప్రతిపక్షాలు తెలిపాయి.

# ఇసుక పూర్తిగా ఉచితమని సీఎం చంద్రబాబు స్పష్టంగా చెప్పారు: మంత్రి పార్థసారథి

**ఏపీలో ఇసుకను పూర్తి ఉచితం చేసిన రాష్ట్ర ప్రభుత్వం**

**వైసీపీ నేతల ప్రచారాన్ని నమ్మవద్దన్న మంత్రి పార్థసారథి**

**ఇసుక కావాల్సిన వారు సొంత వాహనాల్లో తీసుకెళ్లవచ్చని వెల్లడి**

ఇసుక అంశంలో వైసీపీ నేతలు చేస్తున్న వ్యాఖ్యల పట్ల మంత్రి కొలుసు పార్థసారథి స్పందించారు. ఇసుకపై వైసీపీ నేతలు చేసే ఆరోపణలను నమ్మవద్దని అన్నారు. ఇసుక పూర్తిగా ఉచితమని సీఎం చంద్రబాబు స్పష్టంగా చెప్పారని వెల్లడించారు. వైసీపీ నేతల ఆరోపణలు నమ్మి ప్రజలు మోసపోవద్దని సూచించారు. ఇసుక కావాల్సిన వారు సొంత వాహనాల్లో తీసుకెళ్లవచ్చని, ఇసుక తవ్వకాల ఖర్చులు మాత్రమే చెల్లిస్తే సరిపోతుందని అన్నారు. ఉచిత ఇసుకను దారిమళ్లిస్తే కఠిన చర్యలు తప్పవని మంత్రి పార్థసారథి హెచ్చరించారు.

# ఏ ముఖ్యమంత్రి చేయని దుర్మార్గాలు జగన్ చేశారు

- మొదటి పేజీ తరువాయి

వైసీపీ పాలనలో రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ నాశనమయిందని దుయ్యబట్టారు. అందుకే వైసీపీని 11 స్థానాలకు ప్రజలు పరిమితం చేశారని ఎద్దేవా చేశారు.ముంబై హీరోయిన్ ను పోలీసు అధికారులతో వేధించారని గొట్టిపాటి మండిపడ్డారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత శాంతిభద్రతలు గాడిలో పడ్డాయని చెప్పారు. రాష్ట్రంలో శాంతిభద్రతలకు ఎవరు విఘాతం కలిగించినా కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. చంద్రబాబు సీఎం అయిన మొదటి రోజు నుంచే రాష్ట్రాన్ని గాడిలో పెట్టే దిశగా పని చేస్తున్నారని చెప్పారు. గత టీడీపీ ప్రభుత్వంలో విద్యుత్ ఛార్జీలు ఒక్క రూపాయి కూడా పెంచలేదని గుర్తు చేశారు.ఎంతో ముందుచూపుతో 20 ఏళ్ల క్రితమే ముఖ్యమంత్రి చంద్రబాబు టెక్నాలజీని అభివృద్ధి చేశారని తెలిపారు. విద్యుత్ రంగంలో విప్లవాత్మకమైన మార్పులను తీసుకొచ్చేందుకు కృషి చేస్తున్నారని చెప్పారు. అన్ని రంగాల్లో పెట్టుబడులను ఆహ్వానిస్తున్నామని తెలిపారు.

# ఏపీలో సర్టిఫికెట్ల కష్టాలకు టాటా... వాట్సాప్ లో ఇస్తుంది మెటా

- మొదటి పేజీ తరువాయి

సేవలు అందుతున్నప్పుడు.. ఒక సర్టిఫికెట్ కోసం ఆఫీసులు చుట్టూ పనులు మానుకుని మరీ తిరగాల్సిన పరిస్థితికి చెక్ పెడతామని, ప్రభుత్వంలోకి రాగానే... వాట్సాప్ ద్వారా పర్మినెంట్ సర్టిఫికెట్ పొందే అవకాశం కల్పిస్తామని నారా లోకేశ్ హామీ ఇచ్చారు. అధికారంలోకి రాగానే కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలు ఒక్కొక్కటి నెరవేరుస్తోంది. విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రిగా బాధ్యతలు నిర్వర్తిస్తున్న నారా లోకేశ్ యువగళం పాదయాత్రలో ఇచ్చిన హామీలన్నీ ప్రాధాన్యతాక్రమంలో అమలు చేస్తున్నారు. ప్రతి ఏటా క్యాస్ట్ సర్టిఫికెట్ల కోసం కార్యాలయాల చుట్టూ తిరిగే అవసరం లేకుండా వాట్సాప్ ద్వారా పొందే పద్ధతి అందుబాటులోకి తీసుకొస్తున్నారు. అలాగే వివిధ రకాల బిల్లులు వాట్సాప్ ద్వారా చెల్లించేయవచ్చు. ఫేస్‌బుక్, వాట్సాప్, ఇన్ స్టా ఫ్లాట్ ఫామ్స్ ద్వారా ప్రపంచమంతా విస్తరించిన మెటాతో ఏపీ ప్రభుత్వం కీలక ఒప్పందం కుదుర్చుకోనుంది. ఐటీ, ఎలక్ట్రానిక్స్, ఆర్టీజీ, విద్య శాఖల మంత్రి నారా లోకేశ్ చొరవతో ప్రజలకు ప్రభుత్వం నుంచి పౌరసేవలు వాట్సాప్ బిజినెస్ ద్వారా అందించేందుకు మెటా అంగీకరించింది. మెటా ఫ్లాట్ ఫాం వాట్సాప్ బిజినెస్ ద్వారా ఇకపై క్యాస్ట్, ఇతరత్రా సర్టిఫికెట్లు వేగంగా, సులభంగా పొందేందుకు వీలవుతుంది. అలాగే నకిలీలు, ట్యాంపరింగ్ అవకాశం లేకుండా పారదర్శకంగా ఆన్‌లైన్‌లోనే సర్టిఫికెట్ల జారీ ఉంటుంది.

మెటా నుంచి కన్సల్టేషన్ టెక్నికల్ సపోర్ట్, ఈ గవర్నెన్స్ అమలు, ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ ద్వారా మరిన్ని పౌర సేవలు ఏపీ ప్రభుత్వానికి అందించేలా మంత్రి నారా లోకేశ్ నేతృత్వంలో ఏపీ అధికారులు, మెటా ప్రతినిధులు ఢిల్లీ లోని 1 జన్ పథ్ లో జరిగిన కార్యక్రమంలో ఎంవోయూ (ఒప్పందం) చేసుకున్నారు.

**యువగళం హామీలు నెరవేర్చడంలో మెటాతో ఎంవోయూ ఒక మైలురాయి: మంత్రి నారా లోకేశ్**

మెటాతో ఎంవోయూ ఒక చారిత్రాత్మకమైన మైలురాయి అని మంత్రి లోకేశ్ అభివర్ణించారు. "యువగళం పాదయాత్రలో విద్యార్థులు, నిరుద్యోగులు వివిధ సర్టిఫికెట్ల కోసం పడుతున్న కష్టాలు ప్రత్యక్షంగా చూసి... మొబైల్‌లోనే ఆయా సర్టిఫికెట్లు అందిస్తాం అని హామీ ఇచ్చాను. మాట ఇచ్చినట్టే వాట్సాప్ లోనే సర్టిఫికెట్లు, పౌరసేవలు పొందేలా నేడు మెటాతో ఒప్పందం చేసుకున్నాం. రానున్న రోజుల్లో మరిన్ని సేవలు ఆన్‌లైన్‌లో అతి సులువుగా, పారదర్శకంగా, అతి వేగంగా పొందే ఏర్పాట్లు చేస్తాం" అని లోకేశ్ భరోసా ఇచ్చారు.

**ఏపీ ప్రభుత్వంతో ఒప్పందం చాలా సంతోషం: మెటా ఇండియా**

మెటాలో ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ సేవలను వాడుకుని వాట్సాప్ ద్వారా ఏపీ ప్రజలకు పౌర సేవలను అందించేందుకు ఏపీ ప్రభుత్వంతో ఒప్పందం చేసుకోవడం చాలా సంతోషంగా ఉందని మెటా ఇండియా వైస్ ప్రెసిడెంట్ సంధ్యా దేవనాథన్ ప్రకటించారు.

అందరూ తమకు కావాల్సిన సేవలు పొందేందుకు వీలుగా ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్, వాట్సాప్ అప్లికేషన్ ప్రోగ్రామింగ్ ఇంటర్ ఫేస్ ఉంటుందని, మా డిజిటల్ టెక్నాలజీని వాడుకుని ఏపీ ప్రభుత్వం ద్వారా ప్రజలకు మరిన్ని ఉత్తమసేవలు అందించగలమని ఆశాభావం వ్యక్తం చేశారు.

10 YEAR ANNIVERSARY 2014 - 2024
# పెన్ పవర్
ఉభయ గోదావరి
కాకినాడ । డా॥ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ । తూర్పు గోదావరి । పశ్చిమ గోదావరి । ఏలూరు







# చందన స్వరూపుడు శ్రీనివాసుడు బ్రహ్మోత్సవాలు అంగ రంగ వైభవంగా

**సరస్వతి అలంకరణలో శ్రీవారు హంస వాహన సేవ.**
**స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించిన జనసేన ఇంచార్జ్ బండారు శ్రీనివాస్ దంపతులు.**

ఆత్రేయపురం పెన్ పవర్ అక్టోబర్ 22
కోనసీమ తిరుమల వెంకటేశ్వర స్వామి అలివేలు మంగ పద్మావతి సమేతంగా కొలువై ఉన్న స్వయంభు క్షేత్రంలో శ్రీవారి12వ వార్షిక బ్రహ్మోత్సవాలు రెండవ రోజు మంగళవారం సరస్వతి అలంకరణలో స్వామివారి హంస వాహనం పై భక్తులకు దర్శనం కల్పించారు. ఆలయ ప్రధాన అర్చకులు ఖండవల్లి రాజేశ్వర వరప్రసాదాచార్యులు ఆధ్వర్యంలో స్వామి వారి పూజా కార్యక్రమాలు ఉదయం 9:30 నిమిషాలకు విశ్వక్సేన పూజ,పుణ్యాహవచనము,సప్త కళశారాధన,మహాస్నపనము, వసంతోత్సవము,అష్టదళ పాదపద్మారాధన,ప్రధాన హెూమములు, నీరాజన,మంత్రపుష్పములతో స్వామి వారి ఎంతో గణనీయంగా అర్చకులు పూజా కార్యక్రమాలు నిర్వహించారు. స్వామి వారి పూజా కార్యక్రమంలో ఆలయ ఉప కమిషనర్ ఎన్.ఎస్. చక్రధర్ రావు దంపతులు. మండల టిడిపి అధ్యక్షులు ముదునూరి వెంకటరాజు (గబ్బర్ సింగ్) దంపతులు,అతని సోదరుడు, లొల్ల గ్రామ సర్పంచ్ కాయల జగన్నాథం దంపతులు స్వామి వారి పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. బ్రహ్మోత్సవాల్లో భాగంగా భద్రాచలంలో వేచి ఉన్న శ్రీ సీతారామ స్వామి వారి దేవస్థానం ఉత్సవమూర్తులు శ్రీ స్వామివారి

-4లో





# జిల్లాలో నీటి సంఘాల ఎన్నికల,కి ప్రణాళిక విడుదల కలెక్టర్



అమలాపురం, పెన్ పవర్, స్టాఫ్ రిపోర్టర్,అక్టోబర్ 22: డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో 83 నీటి వినియోగదారుల సంఘాలకు ఎన్నికలు 40 రోజుల కార్యాచ రణ ప్రణాళిక ప్రకారం షెడ్యూ ల్ విడుదల అయిందని ఆర్ మహేష్ కుమార్ మంగళవా రం ఒక ప్రకటనలో తెలిపా రు. జిల్లాలో 82o1 మేజరు ఒక మైనర్ నీటి వినియోగ దారుల సంఘాలు ఉన్నాయ న్నారు. జిల్లా వ్యాప్తంగా 14 డిస్ట్రిబ్యూటరీ సంఘాలు ఉండగా వీటిలో సెంట్రల్ డెల్టాకు సంబంధించి తొమ్మి డిస్ట్రిబ్యూటరీ సంఘాలు 56 నీటి వినియోగదారుల సంఘా ల పరిధిలో ఉన్నాయన్నారు. అదేవిధంగా తూర్పు డెల్టాకు సంబంధించి ఐదు డిస్ట్రిబ్యూ టరీ సంఘాలు 27 నీటి వినియోగదారుల సంఘాల పరిధిలో ఉన్నాయన్నారు. సెంట్రల్ డెల్టాలో ఉన్న తొమ్మి డిస్ట్రిబ్యూటరీ సంఘాల కు సంబంధించి ప్రాజెక్ట్ కమిటీకి ఎన్నికలు జిల్లా లోనే జరుగుతాయని, తూర్పు డెల్టాకు సం బంధించి ప్రాజెక్ట్ కమిటీకి ఎన్నికలు కాకినాడ జిల్లా కేంద్రంలో నిర్వహిస్తారన్నారు.కోనసీమ జిల్లా లోని 83 నీటి వినియోగ దారుల సంఘాల ఎన్ని కలకు సంబంధించి నోటిఫికేషన్- 1 21.10.2024 విడుదల చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ తెలిపారు. సదరు ఎన్నికలకు సంబంధించిన షెడ్యూల్ కమాండ్ ఏరియా డెవలప్మెంట్ ఆథారిటీ కమిషనర్ విజయవాడ వారు జారీచేసియున్నారని తెలియచేశారు. ఆ మేరకు ఎన్నికలకు అనుగుణంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో పూర్తి షెడ్యూల్ ఈ క్రిం విధ%శీ%గా జారీచేయడ మైనదన్నా రు..సదరు ఎన్నికల ప్రక్రియ కు సంబంధించి ఓటరు జాబితా సిద్ధం చేయుటకు ప్రతి మండలానికి నీటి వినియోగ దారుల సంఘం పరిధిలో సంబంధిత తహశీల్దార్ల / డిటిను ఆథరైజ్డ్ అధికా రిగా ఆయకట్టు వివరాలు సరిచూచుటకు సంబంధిత నీటి పారుదల శాఖ తరపున సహాయ కార్యనిర్వహక ఇంజనీర్లను నియమించడం జరిగినదని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రాదేశిక నియోజకవర్గాల యొక్క ప్రచురణకు ది 31.10. 2024 గాను,ప్రాదేశిక నియోజకవర్గాలు అభ్యం తరాలు స్వీకరణ - 01.11.2024 నుంచి 02.11.2024 వరకు నిర్ణయించారన్నారు. .ప్రాదేశిక నియోజకవర్గాల అభ్యం తరాలపై నిర్ణయం ధి 03.11.2024 గా నిర్ధారిం చారన్నారు..ప్రాదేశిక నియోజకవర్గాలు యొక్క తు ప్రచురణ ది 03.11.2024 న ఉంటుందన్నారుభూ యాజమానుల ఓటరు జాబితా తయారీ సమయం ది 06.11. 2024 నుండి 10.11. 2024 వరకు కేటాయించారన్నారు.. భూయాజమాన్య ఓటరు జాబితాలపై అభ్యంతరాల స్వీకరణకు సమయం . 11.11. 2024 మరియు 12.11. 2024 గా నిర్దేశిం చారన్నారు భూయాజమా నుల ఓటరు జాబితాల అభ్యం తరాలపై నిర్ణయానికి ది - 13.11.2024 నిర్ధారిం చారన్నారు.భూయాజమానులు తు ఓటరు జాబితా ప్రకటన అదే రోజున ప్రాదేశిక నియోజక వర్గాలు మరియు నీటి యాజమాన్య సంఘాలు, డిస్టిబ్యూటరీ కమిటీ, ప్రాజెక్టు కమిటీల ఎన్నికల ప్రకటన 20.11.2024 ప్రాదేశిక నియోజకవర్గాలు మరియు నీటి వినియోగదారుల సంఘాలు పోలింగ్ తేదీ 21.11.2024 నుంచి 23.11.2024 - డిస్టిబ్యూటరీ కమిటీ పోలింగ్ తేది.24.11. 2024 నుంచి 26.11 .2024 వరకు నిర్దేశించారన్నారు.ప్రాజెక్టు కమిటీల పోలింగ్ తేదీ - 27.11. 2024 నుంచి 29 11 2024 గా నిర్దేశించారన్నారు.

# చందన స్వరూపుడు శ్రీనివాసుడు
# బ్రహ్మోత్సవాలు అంగ రంగ వైభవంగా




- 3 పేజి తరువాయి

ఆలయ ప్రచార రథం తో మంగళ వాయిద్యాల నడుమ ఆలయానికి చేరుకున్నారు. సాయంత్రం కొత్తపేట జనసేనపార్టీ ఇంచార్జ్ బండారు శ్రీనివాస్ దంపతులు శ్రీవారి ఆలయానికి చేరుకున్నారు. వీరిని ఆలయ మర్యాదలతో అర్చకులు స్వాగతించారు. అనంతరం స్వామివారికి పట్టు వస్త్రాములు సమర్పించారు. సాయంత్రం ఆలయ సన్నిధిలో,స్వస్తి వచనము,ప్రధాన హెూమములు, హనుమత్ మూలమంత్ర హవనము,అష్టోత్తర కళశారాధన,పంచశయ్యాధివాసము,దిగ్ దేవతా బలిహరణ, నీరాజన,మంత్రపుష్పములతో స్వామివారికి అర్చన భక్తులకు తీర్థప్రసాదాలు అందిస్తారు. సరస్వతీ అలంకరణతో హంస వాహన సేవలో స్వామివారు ఆలయ మాడ వీధుల్లో భక్తులకు దర్శనం ఇచ్చారు . శ్రీవారి బ్రహ్మోత్సవాలు తిలకించడానికి వచ్చిన భక్తులకు ఆలయ సన్నిధిలో అలంకరించిన చేసిన విద్యుత్ దీపాలు భక్తులను మంత్రమృతులను చేసిందని, విద్యుత్ అలంకరణ ఎంతో చక్కగా అలంకరించాలని చూడడానికి రెండు కళ్ళు చాలవు అనే విధంగా అలంకరించారని ఈ అలంకరణలో స్వామి వారు హంస వాహన సేవలో విహరిస్తూ భక్తులకు ఆశీర్వచనాలు అందించారు. ఈ కార్యక్రమంలో ర్యాలి గ్రామ మాజీ సర్పంచ్ పేర్చర్ల పల్లంరాజు వర్మ, నాయకులు టిడిపి గ్రామ అధ్యక్షులు మెర్ల నాగేశ్వరరావు, జనసేన గ్రామ అధ్యక్షులు బందెల గురవయ్య,అర్చకులు,గ్రామ ప్రజలు భక్తులు అత్యధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పాత్రికేయ మిత్రుడు రమేష్ కు నివాళులు




**టీ నర్సాపురం, కామవరపుకోట, పెన్ పవర్, అక్టోబర్ 22:** వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు మాజీ ఎంపీటీసీ చిలుకూరి సుబ్బారావు తనయుడు చిలుకూరి రమేష్ అనారోగ్యంతో సోమవారం రాత్రి మృతి చెందారు. రమేష్ మృతదేహానికి పలువురు నాయకులు, పాత్రికేయులు నివాళు లర్పించారు. రమేష్ జంగారెడ్డిగూడెం లో ఒక ప్రముఖ పత్రికకు రిపోర్టర్ గా పనిచేస్తున్నారు. అలాగే రమేష్ కంప్యూటర్, సాఫ్ట్వేర్,హార్డ్వేర్ చేయడంలో దిట్టగా పేరు పొందారు. నివాళులర్పించిన వారిలో సొసైటీ మాజీ అధ్యక్షులు గంట సత్యంబాబు, మాజీ జెడ్పీటీసీ గంట సుధీర్ బాబు, మాజీ ఉపసర్పంచ్ నెక్కలపు సూర్యనారాయణ, సిపిఐ నాయకులు టీవీఎస్ రాజు, జనసేన నాయకులు బొబ్బిలి వీరబాబు, వైసీపీ నాయకులు డాక్టర్ రామకృష్ణ, నానాది సాగర్, కొవ్వూరి భాగ్యరాజ్, పుర ప్రముఖులు అయితం మహేష్, వేముల జగన్, బండారు ప్రసాద్, గరగా నరసింహ, షేక్ ఇబ్రహీం, కొండూరు సురేష్, వాసా సుబ్రహ్మణ్యం పాత్రికేయ మిత్రులు ఉస్సే లక్ష్మీనారాయణ, అచ్యుత రాము, వీరమల్ల మధు, వంద వాసు శ్రీనివాస్, మామిడి శెట్టి ప్రసాద్, ఉడా కృష్ణ ప్రసాద్, కంచర్ల శ్రీనివాస్, నాగరాజు, నాగసూరి బాలు, శ్రీహరిబాబు, వెంకట్, ప్రవీణ్, మురళి తదితరులు పాల్గొన్నారు.

# రెవెన్యూ సదస్సు

తాహశీల్దార్ టి.ఆర్ రాజేశ్వరరావు




**ఆత్రేయపురం పెన్ పవర్ అక్టోబర్ 22:** పులివెందుల గ్రామంలో నిర్వహించిన రెవెన్యూ సదస్సు కార్యక్రమంలో పాల్గొన్న మండల తహశీల్దార్ టి.ఆర్ రాజేశ్వరరావు.

మంగళవారం పులి దిండు గ్రామంలో ఏర్పాటు చేసిన రెవెన్యూ సదస్సు లో తాసిల్దార్ మాట్లాడుతూ గ్రామ సభలో భూ రీ సర్వే అర్జీలు 1 నమోదు కాగా పరిష్కరించడానికి 15 రోజులు నిర్ణయిత గడువు అవుతుందని. అక్టోబర్ 22 నుండి నవంబరు ఆరు వరకు అర్జీలను పరిష్కరించి చర్యలు తీసుకోవాలని .టి ఆర్ రాజేశ్వరరావుఅన్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది సర్వేయర్లు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## రేఖపల్లి మద్యంషాపు ను తక్షణమే తొలిగించాలి.




**వి.ఆర్.పురం పెన్.పవర్.అక్టోబర్.22:** మండలంలోని రేఖపల్లి పంచాయతీ పరిధిలోని రేఖపల్లి గ్రామంలో ఉన్నమద్యం షాపు తక్షణమే అక్కడ నుంచి తొలగించాలని భారత ప్రజాతంత్ర మహిళా సంఘం ఐద్వా జిల్లా కార్యదర్శి వి.పద్మ అన్నారు. మహిళా సంఘం ఆధ్వర్యంలో మద్యం షాపు వద్ద మంగళవారం అర్ధగంట సమయం ధర్నా నిర్వహించారు. తహసీల్దార్ కార్యాలయం వద్ద మహిళలు 30 నిమిషాల సమయం కార్యాలయం ముందు నినాదాలు చేశారు. ఈసందర్భంగా ఐద్వా జిల్లా కార్యదర్శి పద్మ మాట్లాడుతూ రేఖపల్లి గ్రామంలో ప్రభుత్వ వైద్యాశాల,ప్రార్థన మందిరం,సాయిబాబా ఆలయం ప్రధాన రహదారి ప్రక్కన మద్యం షాపు పెట్టడంతో రహదారి పై తిరిగేదుకు మహిళలకు విద్యార్థులు,చుట్టు పక్కల గృహ నివాస దారులు నానా ఇబ్బందులు పడుతున్నారని,తక్షణమే మద్యం ఆషాపును వేరే చోటకు మార్చాలని,అన్నారు. వైసిపి ప్రభుత్వ హయాంలోవైసిపి పెద్దల సహకారంతో రేఖపల్లి ప్రదేశంలో మద్యం దుకాణాన్ని ప్రారంభించడం జరిగిందని, అధికారులకు పోలీసులకు ఎన్నిసార్లు విన్న మించిన పట్టించుకోవట్లేదని మద్యం షాపును తక్షణమే అక్కడ నుండి తొలగించి ఊరికి చివర ప్రాంతంలో పెట్టాలని,లేనిపక్షంలో పెద్ద ఎత్తున మహిళ సంఘాల ద్వారా ధర్నాకు దిగుతామని హెచ్చరించారు,అనంతరం సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని మండల తహసీల్దార్,సరస్వతి కు అందజేశారు. తహసీల్దార్,మాట్లాడుతూ అక్కడ నుండి తొలగిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మహిళా సంఘం నాయకులు పూనెం సరోజిని,రేవు గంగాభవాని,ముత్యాల గాయత్రి,రేపు సావిత్రి,వడ్డానపు లక్ష్మి,ముంజపు వెంకటరమణ,ముత్యాల వరలక్ష్మి,తదితరులు పాల్గొన్నారు.

## ప్రెసింగి కి రైతు సంఘం సత్కారం



**కాకినాడ. పెన్ పవర్ అక్టోబర్ 22 :** సూపర్ బజార్ చైర్మన్ గా ఎన్నికైన జనసేన రాష్ట్ర నాయకుడు ప్రెసింగి ఆదినారాయణ ను ఆర్ టి సి కాంప్లెక్స్ రైతు బజార్ రైతు సంఘం సత్కరించింది. ప్రముఖ సామాజికవేత్త దూసర్లపూడి రమణ రాజు చేతుల మీదుగా అంబేద్కర్ చిత్రపటాన్ని అందజేసి శు భాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భం గా రమణరాజు మాట్లా డుతూ దివంగత ఎస్ ఆర్ ఎం టి అధినేత కంటిపూడి వీర్రాజు చౌదరి హయాం లో అప్పటి తొలి చైర్మన్ యార్లగడ్డ దశరథ రామారావు చేసిన కృషి సూపర్ బజార్ కాంప్లెక్స్ నిర్మాణం నగర చరిత్రలో నిలిచిన అపూర్వ ఘట్టం కాగా ఇందుకు దోహదమయిన దివంగత లోక్ సభాపతి గంటి మోహన చంద్ర బాలయోగి మాజీ మున్సిపల్ చైర్మన్ జ్యోతుల సీతారామ మూర్తి సహకార సంస్థ చైర్మన్ ఆకాశం శ్రీరామ చంద్ర మూర్తి తోడ్పాటు వలన సూపర్ బజార్ అగ్రగామిగా నిలిచింద న్నారు. మరల ప్రెసింగి ఆదినారాయణ హయాంలో పదవీ బాధ్యతలకు మాత్రమే పరిమితం కాకుండా అభివృద్ధికి మలుపుగా నూతన అధ్యాయానికి శ్రీకారం చుట్టాలని మెగా సూపర్ బజార్ చేయాలని కోరారు. మెయిన్ రోడ్ కాంప్లెక్స్ లో మరో అదనపు అంతస్తు నిర్మించాలన్నా రు. జిల్లా కేంద్రంలో మెగా సూపర్ బజార్ గా ప్రగతి మెట్లు సాధించాలని ఆకాంక్షించారు. డిప్యూటీ సి ఎం కొణిదెల పవన్ కళ్యాణ్ సంపూర్ణ సహకారం వున్నందున మెగా ప్రాజెక్ట్ నిర్మాణానికి శంఖుస్థాపన చేయించి భవిష్యత్తులో రాష్ట్ర స్థాయి పదవీ బాధ్యతలు పొందాలన్నారు. ప్రెసింగి రాజకీయ జీవితంలో పదవుల కోసం ఆరాటం చూపకుండా పూర్వ కాంగ్రెస్ హయాంలో మల్లాడి స్వామి 1989లో రెండవసారి ఎమ్మెల్యే గా ఎన్నికవ్వడానికి మంత్రిగా చరిత్ర సాధించిన ఘనత వెనుక ఆయన అందించిన కృషి ఒక మైలురాయి కాగా.. 1999లో వనమాడి వేంకటేశ్వరరావు తొలి సారి ప్రవేశం చేసిన తెదేపా రాజకీయాల్లో అప్పటి ఎమ్మెల్యేగా ఎన్నికవ్వడానికి తనకున్న అనుభవంతో సంపూర్ణంగా దోహద పడిన తీరు నిఘంటువుగా నిలిచిందన్నారు. అదే కృషి అనుభవంతో పవన్ కళ్యాణ్ కు అండగా మొదటి అడుగు నుండి బాసటగా నిలిచిన కారణంగా కూటమి ప్రభుత్వం రావడానికి రాజకీయ శ్రేణుల్లో చైతన్యం రావడానికి కలిసి వచ్చిందన్నారు. ప్రెసింగి మాట్లాడుతూ నగర అభివృద్ధి కోసం పాటుపడే పెద్దల సలహాలు సూచనలు స్వీకరించి పవన్ కళ్యాణ్ బొలిశెట్టి సత్య వనమాడి కొండబాబు పంతం నానాజీ తంగెళ్ళ ఉదయ శ్రీనివాస్ సహకారంతో కూటమి ప్రతినిధుల ద్వారా సూపర్ బజార్ అభివృద్ధి ప్రణాళిక చేపడతామని పేర్కొన్నారు.

## లయన్స్ ప్రొఫెషనల్ ఆధ్వర్యాన ఉచిత షుగర్ పరీక్షలు.




**కాకినాడ. పెన్ పవర్ అక్టోబర్ 22 :** స్థానిక ఈశ్వర్ నగర్ వద్ద ఉన్న ఇండియన్ రెడ్ క్రాస్ “ఆశ్రయ” వృద్ధుల సంక్షేమ ఆశ్రమం లో లయన్స్ క్లబ్ కాకినాడ ప్రొఫెషనల్ అధ్వర్యంలో ఆశ్రమం లోని వారందరికీ షుగర్ పరీక్షలు నిర్వహించారు. ఈ సంధర్భంగా రాష్ట్ర ఐడిఎ కన్వీనర్ డా అడ్డాల మాట్లాడుతూ” డయాబెటిస్ అనేది ప్యాంక్రియాస్ తగినంత ఇన్సులిన్‌ను ఉత్పత్తి చేయనప్పుడు లేదా శరీరం ఉత్పత్తి చేసే ఇన్సులిన్‌ను సమర్థవంతంగా ఉపయోగించలేనప్పుడు సంభవిస్తుంది అని

మధుమేహం యొక్క లక్షణాలు

అతిగా దాహం వేయటం

సాధారణం కంటే ఎక్కువగా మూత్ర విసర్జన చేయవలసి ఉండటం అస్పష్టమైన దృష్టి

అలసటగా అనిపించుట

అనుకోకుండా బరువు తగ్గడం వంటివి చూడటం జరుగుతుందని,

కాలక్రమేణా, మధుమేహం గుండె, కళ్ళు, మూత్రపిండాలు మరియు నరాలలోని రక్త నాళాలను దెబ్బతీస్తుంది అని తెలిపారు.

శరీర బరువును నియంత్రణ లో ఉంచుకోవడం ప్రతిరోజూ కనీసం 30 నిమిషాల మితమైన వ్యాయామంతో శారీరకంగా చురుకుగా ఉండటం

ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవడం మరియు చక్కెర మరియు కొవ్వు పదార్థాల ను నివారించడం పొగాకు మద్యం అలవాట్ల కు దూరంగా ఉండటం వంటి అలవాట్ల తో ఆరోగ్యకరమైన జీవనం సాగించవచ్చని అన్నారు. ఈ కార్యక్రమం లో లయన్స్ ప్రొఫెషనల్ అధ్యక్షుడు బి రవికుమార్, బి వి ఎస్ ఎన్ రెడ్డి, వీరభద్ర రావు,ఆశ్రమం లోని పెద్దలు పాల్గొన్నారు.

## పీఎం విశ్వకర్మ యోజన పథకానికి సంబంధించి స్టేజ్-2 ధ్రువీకరణ ప్రారంభం



**కాకినాడ. పెన్ పవర్ అక్టోబర్ 22 :** చేతివృత్తిదారులను ప్రోత్సహించేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రధానమంత్రి విశ్వకర్మ పథకానికి సంబంధించి కాకినాడ నగరపాలక సంస్థ పరిధిలో నమోదు చేసుకున్న చేతి వృత్తి లబ్ధిదారులను జిల్లా స్థాయిలో ఆమోదం చేయు నిమిత్తం స్టేజ్ 2 ధ్రువీకరణ కార్యక్రమం కాకినాడ నగరంలో ప్రారంభమైంది. దీనికి సంబంధించిన నోడల్ ఆఫీసర్లు, సచివాలయ వెల్ఫేర్ సెక్రటరీలు, మెప్మా కమ్యూనిటీ ఆర్గనైజర్లు బృందాలుగా ఏర్పాటై సోమ, మంగళవారాల్లో ఈ ధ్రువీకరణ కార్యక్రమాన్ని చేపట్టారు. బుధవారం ఈ ధ్రువీకరణ నివేదికను జిల్లా కలెక్టరేట్‌లో అందజేయనున్నారు. కమిషనర్ భావన ఆదేశాలతో సర్కిల్ ప్రత్యేక అధికారి పర్యవేక్షణలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన పథకానికి సంబంధించి కమిషనర్ భావన ఇటీవల అధికారులతో సమావేశం నిర్వహించారు. లబ్ధిదారుల ధ్రువీకరణను చేపట్టాలని సూచించారు.

### తాళ్ళపూడి పంచాయతీలో
# ఎస్.ఆర్.శంకరన్ జయంతి



**తాళ్ళపూడి, పెన్ పవర్, అక్టోబర్ 22:** తాళ్ళపూడి పంచాయతీ కార్యాలయంలో ఆదర్శ ఐఏఎస్ ఎస్.ఆర్.శంకరన్ జయంతిని ఘనంగా నిర్వహించారు. శంకరన్ చిత్రపటానికి పంచాయతీ కార్యదర్శి కె.యస్.వి.వీరన్న పూలమాల వేసి నివాళు లు అర్పించారు. ఈ సందర్భంగా కార్యదర్శి వీరన్న మాట్లాడుతూ ఎస్.ఆర్.శంకరన్ నెల్లూరు కలెక్టర్ గా, సాంఘిక సంక్షేమ శాఖ ముఖ్యకార్యదర్శిగా, కేంద్ర గ్రామీణ అభివృద్ధి శాఖ కార్యదర్శిగా, త్రిపుర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా పలు హెూదాల్లో పనిచేశారని తెలిపారు. బొగ్గు గనులు జాతీయం చేయడంలో, వెట్టి చాకిరి నిర్మూలించడంలో, దేశ వ్యాప్తంగా ఐటిడిఏల ఏర్పాటులో కీలక పాత్ర పోషించారని, ఏ హెూదాలో ఉన్నా సాధారణ జీవితాన్నే గడిపారని తెలిపారు. నిరంతరం ప్రజల సేవకు అంకితం అయ్యారని ఆయనను ఆదర్శంగా తీసుకుని పనిచేయాలని ఉద్యోగులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వెల్ఫేర్ అసిస్టెంట్ గణేష్, ఏ.ఎన్.ఎం స్వర్ణలత, విలేజ్ సర్వేయర్ విజయదుర్గ, ఎం.ఎల్.హెచ్.పి తేజ, ఆశావర్కర్ కుమారి, పంచాయతీ సిబ్బంది గిరిబాబు తదితరులు పాల్గొన్నారు.

# మెరుగైన వైద్యం అందించడమే సీఎం చంద్రబాబు లక్ష్యం

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేసిన "పిల్లి" దంపతులు



**కాకినాడ.పెన్ పవర్ అక్టోబర్ 22 :** కాకినాడ రూరల్ మండలం సూర్యారావు పేట లైట్ హౌస్ ప్రాంతానికి చెందిన దూడ దుర్గారావు కి సీఎం రిలీఫ్ ఫండ్ కింద రూ.77,470 లు మంజూరైంది.అందుకు సంబంధించిన చెక్కును మాజీ ఎమ్మెల్యే పిల్లి అనంత లక్ష్మి సత్యనారాయణ మూర్తి దంపతులు అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేదప్రజలకు మెరుగైన వైద్యం అందించడమే ముఖ్యమంత్రి చంద్రబాబు లక్ష్యమన్నారు. బడుగు బలహీన వర్గాల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు.నిధులు లేకపోయినా ఆపదలో ఉన్న ఏ ఒక్క కుటుంబం బాధ పడకూడదన్న సదుద్దేశం తో తమ విజ్ఞప్తి మేరకు బాధితునికి సీఎం రిలీఫ్ ఫండ్ మంజూరు చేయడం పట్ల ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి కృతజ్ఞతలు తెలిపారు.

## పొన్నాడ కుటుంబానికి ఆర్థిక సహకారం

- జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి జ్యోతులశ్రీనివాస్



**గొల్లప్రోలు అక్టోబర్ 22 పెన్ పవర్ :** గొల్లప్రోలు మండలం దుర్గాడ గ్రామంలో మంగళవారం బీసీ కాలనీలో నివాసముంటున్న పొన్నాడ నాగమణి అకాల మరణానికి చింతిస్తూ ఆమె చిత్రపటానికి నివాళులర్పిస్తూ జనసేన పార్టీ తూర్పుగోదావరి ఉమ్మడి జిల్లా కార్యదర్శి జ్యోతుల శ్రీనివాసు ఆ కుటుంబానికి ఆర్థిక విరాళం అందించారు అనంతరం కుటుంబ సభ్యులైనపొన్నాడఆదివిష్ణువేణఅమ్మకు ధైర్యం చెప్పి నేనున్నానంటూ ఆ కుటుంబానికి జనసేన పార్టీ అండగా ఉంటుందని భరోసా కల్పించారు పొన్నాడ నాగమణి మరణంబీమా కు సంబంధించిన విషయాలు జనసేన పార్టీ తరపున బీమా సహకారం అందుతుందని ఆ కుటుంబానికి జనసేన పార్టీ ఉమ్మడిజిల్లా కార్యదర్శి జ్యోతుల శ్రీనివాసు తెలియపరిచారు మృతురాలు కి మిగిలిన కర్మకాండ పెద్దకర్మ కార్యక్రమాలకు జ్యోతుల ఆర్థిక సహకారం అందించి ఆ పేద కుటుంబాన్ని ఆదుకున్నారు ఈ కార్యక్రమంలో ఆయన వెంట. దుర్గాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మాజీ చైర్మన్ కంద శ్రీనివాస్ మొగలి శ్రీను జ్యోతుల సీత రాంబాబుపొలం త్రిమూర్తులు మంతెన గణేష్ కోలా శివ సకినాల లచ్చు బాబు సాయి ప్రియ సేవాసమితి జిల్లా కార్యదర్శి మేకల కృష్ణ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఆటో డ్రైవర్ ను అభినందించిన ఎస్పీ



**రాజమహేంద్రవరం, పెన్ పవర్, అక్టోబర్ 22 :** ఇద్దరు మైనర్ బాలికల మిస్సింగ్ కేసు చేదించడంలో పోలీస్ డిపార్ట్మెంట్ కు సరైన సమయంలో సహాయ సహకారాలు అందించిన ఆటో డ్రైవర్ ను జిల్లా ఎస్పి నరసింహ కిషోర్ అభినందించి దుస్సలువాతో సత్కరించారు. వివరాల్లోకి వెళ్ళితే రాజమహేంద్రవరం వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఇద్దరు మైనర్ బాలికల మిస్సింగ్ కేసులో దేవరపల్లికి చెందిన కోటేశ్వరరావు అనే ఆటో డ్రైవర్ పోలీస్ వారికి సహకరించి బాలికలను క్షేమంగా వారి తల్లిదండ్రులకు అప్పజెప్పడంలో ప్రధానపాత్ర పోషించారని తెలుసుకున్న ఎస్పి ఆటో డ్రైవర్ ను పిలిపించి ప్రత్యేకంగా అభినందించి, సాలువ కప్పి ఘనంగా సత్కరించినారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ఈ ఆటో డ్రైవర్ అందరూ స్ఫూర్తిగా తీసుకొని మిగిలిన వారు కూడా తమ వంతుగా వారికి తెలిసిన సమాచారాన్ని జిల్లా పోలీసులకి అందించి, సహకరించవలసినదిగా విజ్ఞప్తి చేసారు.

## రెవెన్యూ సమస్యల పరిష్కారానికే గ్రామసభలు



**పెద్దాపురం, పెన్ పవర్, అక్టోబర్ 22 :** రెవెన్యూ సమస్యలు పరిష్కారానికే రాష్ట్ర ప్రభుత్వం గ్రామ సభలు నిర్వహిస్తుందని రైతులు వీటిని సద్వినియోగం చేసుకోవాలని పెద్దాపురం తహసీల్దార్ సిహెచ్ వెంకటలక్ష్మి అన్నారు. మండల పరిధిలోని సిరివాడ గ్రామంలో మంగళవారం నిర్వహించిన రెవెన్యూ గ్రామ సభలో ఆమె పాల్గొని మాట్లాడారు. గత ప్రభుత్వం గ్రామాల్లో రైతుల భూ సమస్యలను పరిష్కరించేందుకు భూముల రీసర్వే కార్యక్రమం చేపట్టడం జరిగిందని, ఇంకా ఎక్కడైనా సమస్యలు తలెత్తినట్లయితే వాటిని పూర్తి చేయడం కోసం రెవెన్యూ గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా రీ సర్వేలో వచ్చిన భూ సమస్యలపై రైతుల నుంచి వినతులు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ, పంచాయతీ అధికారులు, రైతులు పాల్గొన్నారు

# ఉన్నత ఆదర్శ విలువలు కలిగిన గొప్ప మానవతావాది ఎస్ఆర్.శంకరన్





- జిల్లా కలెక్టర్ షణ్మోహన్

**కాకినాడ.పెన్ పవర్ అక్టోబర్ 22 :** దేశ చరిత్రలో ఉన్న ఐఏఎస్ అధికారులలో ఉన్నత ఆదర్శ విలువలు కలిగిన గొప్ప మానవతావాది ఎస్ఆర్.శంకరన్ అని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ పేర్కొన్నారు.మంగళవారం ఎస్ఆర్.శంకరన్(సిరిగరత్తూర్ రామనాథన్ శంకరన్) 90వ జయంతిని పురస్కరించుకుని కాకినాడ కలెక్టర్ కార్యాలయం ఆవరణలో ఉన్న ఆయన విగ్రహానికి జిల్లా కలెక్టర్ షణ్మోహన్, ట్రైనీ కలెక్టర్ హెచ్ఎస్.భావన, జిల్లా రెవెన్యూ అధికారి డా.డి.తిప్పేనాయక్,కాకినాడ ఆర్డీవో ఎస్ మల్లి బాబు,జిల్లా రెడ్ క్రాస్ చైర్మన్ వైడీ.రామారావు తదితరులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ షణ్మోహన్ మాట్లాడుతూ దేశంలో గుర్తుపెట్టుకునే ఉత్తమ ఐఏఎస్ అధికారులలో ఎస్ఆర్.శంకరన్ ఒకరని అన్నారు. ఆయనను గుర్తు చేసుకుంటూ నేటికీ ఘనంగా రాష్ట్ర వ్యాప్తంగా ఆయన జయంతిని జరుపుకుంటున్నాం అంటే ఆయనకున్న ప్రాముఖ్యత,ఆయన చేసిన సేవలే కారణమన్నారు. సామాజికంగా,ఆర్థికంగా వెనకబడిన వర్గాల అభ్యున్నతికి ఆయన ఎంతగానో పాటు పడ్డారన్నారు.ప్రతిఒక్కరూ ఆయన జీవిత విధానాన్ని ఆదర్శంగా తీసుకుని స్ఫూర్తి పొందాలని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ షణ్మోహన్ కోరారు.ట్రైనీ కలెక్టర్ హెచ్ఎస్ భావన మాట్లాడుతూ ఎస్ఆర్ శంకరన్ బడుగు బలహీన వర్గాల సంక్షేమానికి కృషి చేశారన్నారు. కాకినాడ ఆర్డీఓ ఎస్.మల్లిబాబు మాట్లాడుతూ జీవితాంతం ప్రజలకు నిబద్ధులై ఉండే అరుదైన అధికారుల్లో ఎస్ఆర్ శంకరన్ ప్రథమ స్థానంలో ఉంటారన్నారు.రెడ్ క్రాస్ చైర్మన్ వై.డి రామారావు మాట్లాడుతూ ఆయన బతికినంత కాలం దళిత, గిరిజన, ఆదివాసీ అట్టడుగు వర్గాల కోసం ప్రత్యేకంగా పనిచేసి వారి గుండెల్లో ప్రత్యేక స్థానం సంపాదించారన్నారు.అంటరానితనం రూపుమాపడానికి ఆయన కృషి ఎంతో ఉందని,పేదవర్గాలకు ఇళ్ల స్థలాలు,భూములు పంపిణీ చేసిన ఘనత ఆయనకే దక్కుతుందని దళిత నేత రామేశ్వరావు అన్నారు.బడుగు జీవుల ఆత్మ గౌరవ కోసం తన జీవితాన్ని త్యాగం చేశారని,పదవీ విరమణ అనంతరం పౌర సమాజం కోసం అట్టడుగు వర్గాల హక్కుల పరిరక్షణ కోసం పోరాడిన మహనీయుడు ఎస్ఆర్ శంకరన్ అని సామాజిక హక్కుల వేదిక చైర్మన్ తాటిపాక మధు కొనియాడారు.కార్యక్రమంలో వివిధ ప్రజా సంఘాల నాయకులు, కలెక్టరేట్ అధికారులు సిబ్బంది, ఎస్సీ, ఎస్టీ బీసీ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## విజయవంతంగా విద్యా ప్రవేశ్ పరీక్షలు





**కాట్రేనికోన, పెన్ పవర్, అక్టోబర్ 22:** కాట్రేనికోన మండలం పల్లాం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో మంగళవారం ఒకటవ తరగతి విద్యార్థులకు విద్యా ప్రవేశ్ ఎండ్‌లైన్ టెస్ట్‌ను నిర్వహించారు. జిల్లాలో పైలట్ ప్రాజెక్టుగా మండలంలోని పల్లాం, చిర్రయానం, బహ్మసమేథ్యం పాఠశాలలను కేంద్ర ప్రభుత్వం ఎంపిక చేసింది. ఈ ఏడాది జూన్‌లో బేస్‌లైన్ పరీక్షను నిర్వహించగా, 90 రోజుల కార్యక్రమం అనంతరం ఎండ్‌లైన్ టెస్ట్‌ను నిర్వహించారు. ఎండ్‌లైన్ టెస్ట్ నిర్వహణా తీరును డిప్యూటీ కలెక్టర్ మరియు సమగ్ర శిక్షా అదనపు ప్రాజెక్టు కోఆర్డినేటర్ ఎ.మదుసూధనరావు, అకడమిక్ మానిటరింగ్ అధికారి పి.రాంబాబులు పరిశీలించారు. ఈ సందర్భంగా ఏపీసీ మదుసూధనరావు మాట్లాడుతూ విద్యార్థుల్లో అభ్యసన సామర్థ్యాలను మెరుగుపర్చేందుకు ఉద్దేశించిన విద్యాప్రవేశ్ 90 రోజుల కార్యక్రమం జిల్లాలో విజయవంతంగా సాగిందన్నారు. ఒకటవ తరగతి విద్యార్థులకు రోజుకు రెండు గంటల పాటు ప్రత్యేక తరగతులను నిర్వహించామన్నారు. విద్యా ప్రవేశ్ అమలు తీరును పరిశీలించే క్రమంలో భాగంగా జిల్లాలో కాట్రేనికోన మండలంలోని మూడు పాఠశాలలను పైలట్ ప్రాజెక్టుగా ఎంపిక చేశారన్నారు. అకడమిక్ మానిటరింగ్ అధికారి పి.రాంబాబు మాట్లాడుతూ ఎంపిక చేసిన ఫీల్డ్ ఇన్వెస్టిగేటర్లు పి.సత్యనారాయణ, ఏడుకొండలు విద్యార్థులకు పరీక్షను నిర్వహించినట్లు తెలిపారు. న్యూ ఎడ్యుకేషన్ పాలసీ%-%2020, నిపుణ్‌భారత్‌లో భాగంగా ఒకటవ తరగతి బోధన చేసే ఉపాధ్యాయులకు ఫౌండేషన్ లిటరసీ అండ్ న్యూమరసీలో ఆరు రోజుల పాటు రెసిడెన్షియల్ శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. జిల్లాలో 1,285 మంది ఉపాధ్యాయులకు 14 బ్యాచ్‌ల్లో శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. మొదటి బ్యాచ్ శిక్షణ ప్రారంభమైనట్లు ఆయన తెలిపారు. అనంతరం జెడ్పీ ఉన్నత పాఠశాలలో వారు మధ్యాహ్న భోజన కార్యక్రమాన్ని పరిశీలించారు. కార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారి%-%2 ఎం.వెంకటరమణ, జెడ్పీ ఉన్నత పాఠశాల హెచ్ఎం మీనాకుమార్, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మల్లాడి తేజేశ్వరి, ఉపాధ్యాయులు షేక్ నూర్జహాన్, పి.భవానీశిరీష తదితరులు పాల్గొన్నారు.

## పారిశ్రామికవేత్తల సమస్యలు పరిష్కరించాలని వినతి



**తాడేపల్లిగూడెం, పెన్ పవర్ , అక్టోబర్ 22:** పారిశ్రామికవేత్తల సమస్యలు పరిష్కరించాలని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ ను పలువురు పారిశ్రామికవేత్తలు కోరారు. ఈ మేరకు మంగళవారం మండల కేంద్రమైన ఉంగుటూరు వచ్చిన మంత్రికి పారిశ్రామికవేత్తలు అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు మనోజ్, నరిసే సోమేశ్వరావులు వినతి పత్రం సమర్పించారు. ఉంగుటూరు ఎమ్మెల్యే పత్సమట్ల ధర్మరాజు ఆధ్వర్యంలో ఇండస్ట్రీ సమస్యలు మంత్రికి వివరించారు. ఉంగుటూరు రైల్వే గేటును 3 అడుగులకు వెడల్పు చేయాలని కోరారు. దాని వల్ల కంటైనర్స్ రాకపోకలకు ఉపయోగకరంగా ఉంటుందని వారు తెలిపారు. ఉంగుటూరు లో ఉన్న 40 పరిశ్రమలకు ఇండస్ట్రీ బిజినెస్ పార్క్ ఏర్పాటు నిమిత్తం 100 ఎకరాలు కేటాయించాలని మంత్రికి ఇచ్చిన వినతి పత్రంలో వారు కోరారు.

## ఘనంగా నిర్వహించిన కొమరం భీం 123 జయంతి వేడుకలు.



**దేవీపట్నం,పెన్ పవర్,అక్టోబర్22:** కొమరం భీం 123వ జయంతి సందర్భంగా ఘనంగా పూలమాలతో ఉపాధ్యాయులు,విద్యార్థులు,ఆదివాసీ నాయకులు నివాళులర్పించామని ఆదివాసి జేఏసీ రాష్ట్ర వైస్ చైర్మన్ తెల్లం శేఖర్ తెలిపారు.ఆయన మాట్లాడుతూ అల్లూరి సీతారామరాజు జిల్లా,రంపచోడవరం నియోజకవర్గం,దేవి పట్నం మండలం,దేవారం గ్రామపంచాయతీ పరిధిలోని పోతవరం గ్రామంలో ఉన్న ఎంపీపీ పాఠశాల నందు కొమరం భీం 123 జయంతి సందర్భంగా ఘనంగా పూలమాలతో కొమరం భీం చిత్రపటానికి ఉపాధ్యాయులు,విద్యార్థులు,ఆదివాసీ నాయకులు నివాళులర్పించామన్నారు.ఆదివాసి పోరాట యోధుడు కొమరం భీం జల్ జంగిల్ జమీన్ నినాదంతో ఆదివాసీల హక్కుల కోసం అలుపెరగన పోరాటం చేసి ఆదివాసీల స్వయంపాలన రాష్ట్ర సాధనే లక్ష్యంగా పోరాటం సాగించి అమరుడైన పోరాట యోధుడు కొమరం భీం అన్నారు.ఆదివాసీ యువతీ యువకులు కొమరం భీం పోరాట స్ఫూర్తితో షెడ్యూల్డ్ ప్రాంతంలో ఉన్న భూమి,నీరు,అడవి సహజ సంపదలు,వంద శాతం ఉద్యోగాల పై మాకే హక్కులు కావాలని ఉద్యమించి సాధించినప్పుడే కొమరం భీం కు నిజమైన నివాళు లు అర్పించినట్టన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పి.పండు రెడ్డి,ఉపాధ్యాయుడు కొమరం రామ కృష్ణ దొర,ఎస్.ఎం.సి చైర్మన్ కొమరం వెంకటేశ్వర్లు దొర,మాజీ ఎస్.ఎం.సి చైర్మన్ తుర్రం రమేష్ దొర,ఆదివాసి జేఏసీ రాష్ట్ర కార్యదర్శి కారం రామన్న దొర,విద్యార్థులు,పాల్గొన్నారు.


## మైనర్ విద్యార్థులకు పోలీస్ స్టేషన్లో కౌన్సెలింగ్




**రాజమహేంద్రవరం, పెన్ పవర్, అక్టోబర్ 22 :** రాజమహేంద్రవరం నగర మరియు గ్రామీణంలో ఎస్పీ డి నరసింహ కిషోర్ ప్రారంభించిన మహిళా రక్షక్ టీం చురుగ్గా పనిచేస్తూ పలువురి ప్రశంసలు అందుకుంటున్నారు. వివరాల్లోకి వెళ్ళితే రాజమహేంద్రవరం ఆర్టీసీ కాంప్లెక్స్ సమీపంలో ఇద్దర మైనరు పిల్లలు (విద్యార్థులు) కాలేజీకి వెళ్లకుండా రోడ్డుపై తిరుగుతున్నట్లు గమనించిన మహిళా రక్షక్ టీం వారి వద్దకు చేరుకొని ప్రశ్నించారు. విద్యార్థులు భయపడుతూ సమాధానం ఇవ్వడంతో వారిని పోలీస్ స్టేషన్ కి తరలించి ప్రశ్నించగా విద్యార్థులు ఇద్దరూ ఓ జూనియర్ కళాశాలలో ఫస్ట్ ఇంటర్ చదువుతున్నట్లుగా చెప్పారు. వీరిద్దరూ దేవరాపల్లి మండలం ప్రశాంతి నగర్ కు చెందిన వారిగా గుర్తించారు. మహిళా రక్షక్ టీం విద్యార్థుల తల్లిదండ్రులకు సమాచారం ఇచ్చి వారిని పోలీస్ స్టేషన్ కు పిలిపించి, తల్లిదండ్రులకు కూడా కౌన్సిలింగ్ ఇచ్చారు. తర్వాత మైనర్ పిల్లలను వారి తల్లిదండ్రులకు అప్పగించారు. ఎస్పీ డి నరసింహ కిషోర్ ప్రవేశపెట్టిన మహిళా రక్షక్ టీం మెరుగైన పని తీరు కనబరుస్తుందని స్థానికులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే చాలామంది మైనర్ బాలికలకు కౌన్సెలింగ్ ఇచ్చి వారి తల్లిదండ్రులకు అప్పచెప్పారు. యువత ప్రేమ (వ్యామోహం)లో పడి చెడిపోతుందని మహిళా రక్షక్ టీం చాలా మెరుగ్గా పనిచేస్తుందని ముఖ్యంగా కాలేజీ విద్యార్థిని విద్యార్థులకు మైనర్ పిల్లలకు కౌన్సిలింగ్ ఎంతో ఉపయోగకరంగా ఉందని స్థానికులు వ్యక్తం చేస్తున్నారు. మహిళా రక్షక్ టీంకు ఇంచార్జిగా పనిచేస్తున్న మాతృ మరియు వారి టీం పనితీరు చాలా బాగుందని నగరవాసులు, విద్యార్థుల తల్లిదండ్రుల ప్రశంసలును సైతం పొందుతున్నారు.

# గ్రామ స్వరాజ్యం వైపు కూటమి ప్రభుత్వం అడుగులు

## బొమ్మూరు, రాజవోలు గ్రామాల్లో పల్లె పండుగ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే గోరంట్ల..





**రాజమహేంద్రవరం, పెన్ పవర్, అక్టోబర్ 22:**గ్రామ స్వరాజ్యం వైపు కూటమి ప్రభుత్వం అడుగులు వేస్తుందని, గ్రామాల అభివృద్ధి కూటమి ప్రభుత్వ లక్ష్యమని రూరల్ శాసనసభ్యులు గోరంట్ల బుచ్చయ్య చౌదరి పేర్కొన్నారు. పల్లె పండుగ వారోత్సవాలు పురస్కరించుకుని ఈరోజు బొమ్మూరు, రాజవోలు గ్రామాల్లో నిర్వహించిన పల్లె పండుగ కార్యక్రమాల్లో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఆ సందర్భంగా ఎమ్మెల్యే గోరంట్ల మాట్లాడుతూ ఈరోజు బొమ్మూరు గ్రామంలో వీరభద్రరావు కాలనీ నందు 1కోటి రూపాయల రోడ్లు, డ్రైన్లు పనులను మరియు రాజవోలు గ్రామంలో 55 లక్షల రూపాయల రోడ్లు మరియు డ్రైన్లు పనులను మొదలు పెడుతున్నామని తెలిపారు. వీరభద్ర కాలనీ నందు స్థానిక మహిళలు కరెంటు సమస్యను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు, వాటిపై స్పందించిన ఎమ్మెల్యే డి.బ్లాక్ నుండి వీరభద్రరావు కాలనీ వరకు నూతన లైను ఏర్పాటు చేసి కరెంటు సమస్యను వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. రాజవోలు గ్రామంలో బరియల్ గ్రౌండ్ ఆధునీకరణ పనులకు 10 లక్షల రూపాయలు మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. . మండల తె.దే.పా మత్సేటి ప్రసాద్, నిమ్మలపూడి రామకృష్ణ, కామిని భాస్కర్, కామిని ప్రసాద్ చౌదరి, బీమారాశెట్టి రమేష్, వల్లురి శ్రీరామ్ చౌదరి, ఎంపీడీవో శ్రీనివాసరావు, ఎమ్మార్వో కుమార్, దుద్దుపుడి రామకృష్ణ, గాలి వేంకటేశ్వరరావు, పిల్లా తనూజా, గారపాటి నాగేశ్వరరావు, రాయుడు సునీల్, నడిగట్ల కామేష్, పలివెల సత్యనారాయణ, మత్సేటి త్రిలోక్, చేపల వెంకట్రావు, కోటిపల్లి అమ్ములు, పేట వీరలక్ష్మి, రాయుడు అలేఖ్య, కంచర్ల వెంకట లక్ష్మి, అడ్డాల శ్రీను, యార్లగడ్డ సునీల్, అంగర రాజు, సాంబారి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# చోరీ కేసులో ఇద్దరు నిందితులు అరెస్టు



**ఆలమూరు, పెన్ పవర్, అక్టోబర్ 22:**ఆలమూరు మండలం జొన్నాడ గ్రామంలో చిటికిన సోమరాజు ఇంటిలో ఈనెల 16వ తేదీ అర్ధరాత్రి జరిగిన చోరీ కేసులో అంతర్ జిల్లాకు చెందిన ఇద్దరు నిందితులను అరెస్టు చేసి వారి వద్ద నుండి మెత్తం 312 గ్రాములు బంగారానికి గాను 121 గ్రాముల బంగారపు వస్తువులను స్వాధీనం చేసుకున్నట్లు రావులపాలెం రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ విద్యాసాగర్ తెలిపారు.ఈ మేరకు మంగళవారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సీఐ విద్యాసాగర్ స్థానిక ఎస్సై అశోక్ తో కలసి నిందితుల అరెస్టుకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. ఏలూరు రేంజ్ ఐజి అశోక్ కుమార్ ఆదేశాలతో,జిల్లా ఎస్పీ కృష్ణారావు పర్యవేక్షణలో కొత్తపేట ఎస్డిపిఓ గోవిందరావు ఆధ్వర్యంలో సిఐ విద్యాసాగర్ కు రాబడిన సమాచారం మేరకు జొన్నాడ గ్రామంలో చిటికెన సోమరాజు అనే వ్యక్తి తన భార్య సీతకు అనారోగ్య కారణంతో గత కొంతకాలంగా తమ ఇంటికి తాళం వేసి హైదరాబాద్ కి వెళ్లడంతో వారి ఇంట్లో ఈనెల 16వ తేదీన జరిగిన చోరీకి సంబంధించి సోమరాజు అల్లుడు జానా మారుతి శివరాం ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారణ చేపట్టామన్నారు.సిసి టివి ఫుటేజీ ఆధారంగా భీమవరం వన్ టౌన్ పరిధిలోని పందిరి వెంకటనారాయణ(32) అలాగే నెల్లూరు జిల్లాకు చెందిన షేక్ అహ్మద్ భాష (42) అనే వ్యక్తులను గుర్తించి అరెస్టు చేశామన్నారు. ఈ నిందితులపై గతంలో సుమారు 60 కేసులు పైన వివిధ పోలీస్ స్టేషన్లలో నమోదు చేయడం జరిగిందన్నారు. జైలులో పరిచయంతో వీరిద్దరూ ఈ దొంగతనానికి వడికట్టారన్నారు. ఐదు రోజుల్లోనే కేసును ఛేదించి నిందితుల దగ్గర ఉన్న



నగదును స్వాధీనం చేసుకుని సీజ్ చేసామన్నారు. అలాగే ఆలమూరు మెజిస్ట్రేట్ వారి ఆదేశాలతో ముద్దాయిలను రిమాండ్ కు తరలించామన్నారు. మిగిలిన బంగారపు వస్తువులను నెల్లూరు జిల్లా నుండి రికవరీ చేయవలసి ఉందన్నారు. అదేవిధంగా స్థానిక ప్రజలు వ్యక్తిగత జాగ్రత్తలు వహిస్తూ ఎవరి ఇంటికి వారు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని కోరారు. ఈ కేసును ఛేదించడంలో అత్యంత ప్రతిభ కనబరిచిన సిఐ విద్యాసాగర్ ను, స్థానిక ఎస్ఐ అశోక్ తో పాటు పోలీస్ సిబ్బందిని ఉన్నత స్థాయి అధికారులు అభినందించారని,నియోజకవర్గం వ్యాప్తంగా టీమును ఏర్పాటు చేసి దొంగతనాలపై ప్రత్యేక నిఘా పెట్టి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని సీఐ స్పష్టం చేశారు.

# బాలిక మృతి పై కేసు నమోదు



**ఆలమూరు, పెన్ పవర్, అక్టోబర్ 22:**ఆలమూరు మండలంలోని మడికి శివారు చిలకలపాడు గ్రామానికి చెందిన చెక్కపల్లి బాబి కుమార్తె వెన్నెల 15 ఏళ్ల బాలిక మృతి పై పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ఒక ప్రైవేటు పాఠశాలలో పదో తరగతి చదువుతున్న ఈ బాలిక దసరా సెలవులు ఇవ్వడంలేదని జిల్లా యంత్రాంగానికి ఫిర్యాదు చేసిందని,అనంతరం పాఠశాల యాజమాన్యం సెలవులు ప్రకటించిందని, పాఠశాల తెరిచిన అనంతరం పదో తరగతి ఉత్తీర్ణత కావడం కష్టమని బాలికను యాజమాన్యం ఒత్తిడికి గురిచేయడంతో బాలిక ఈనెల 18వ తేదీన ఉరి వేసుకుని చనిపోయినట్లు తండ్రి ఆవేదనతో రాసిన ఒక పోస్టు సోషల్ మీడియాలో రెండు రోజులపాటు హల్ చల్ చేసింది. అయితే దీనిపై తండ్రి బాబి స్థానిక పోలీస్ స్టేషన్లో మంగళవారం ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు. ఈ మేరకు స్కూల్ యాజమాన్యాన్ని స్థానిక పెన్ పవర్ రిపోర్టర్ వివరణ అడగగా బాలిక చనిపోయిన రెండు మూడు రోజులు ముందు తమ పాఠశాలకు రాలేదని తెలుపుతూ తాము ఎవర్ని ఇబ్బందులకు గురి చేయలేదన్నారు. దీనిపై ఏఐఎస్ఎఫ్ విద్యార్థుల సంఘాలు మంగళవారం పాఠశాల ఆవరణంలో నిరసనలు తెలియజేశారు.

# గండి పోశమ్మ అమ్మవారి ఆలయాన్ని సందర్శించిన ఉన్నత అధికారులు.....





- దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారిని లక్ష్మీ సుధారాణి.
- ఏపీ జెన్కో అసిస్టెంట్ డైరెక్టర్ రామ్మోహన్.

**దేవీపట్నం,పెన్ పవర్,అక్టోబర్22:**మండలంలో గొందూరు గ్రామంలో ఉన్న మాతృశ్రీ గండి పోశమ్మ అమ్మవారి ఆలయమును అల్లూరి సీతారామరాజు జిల్లా దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారిని కే.లక్ష్మి సుధారాణి సందర్శించారు.అమ్మవారి ఆలయమును,ఆలయ పరిసర ప్రాంతాలను పర్యవేక్షించారు. గోదావరి నీటిమట్టం,అక్కడ ఉన్న పరిస్థితులను,ఆలయం శుభ్రపరచు పనులను పరిశీలించారు.దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారిని లక్ష్మీ సుధారాణి మాట్లాడుతూ...గోదావరి నీటిమట్టం ఇంకా అధికంగా, ప్రమాదకరంగా ఉన్న కారణంగా ఎవరో కూడా అమ్మవారి దర్శనాలకు భక్తులను,ఆలయ ప్రారంభం తేదీలను అధికారులు ప్రకటించువరకు ఆలయం వద్దకు రావద్దని, గోదావరి దరిదాపులకు కూడా వెళ్లవద్దని విజ్ఞప్తి చేశారు.పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణం వల్ల ముంపునకు గురవుతున్న అమ్మవారి ఆలయ పరిరక్షణ, అభివృద్ధిపై ఏపీ జెన్కో అధికారులతో సమావేశమయ్యారు. ఏపీ జెన్కో అసిస్టెంట్ డైరెక్టర్ రామ్మోహన్ తో భేటీ అయ్యి ఆలయ నిర్మాణం,స్థితిగతుల కోసం చర్చించారు.ఏపీ జెన్కో అసిస్టెంట్ డైరెక్టర్ మాట్లాడుతూ... అమ్మవారి ఆలయం పోలవరం ప్రాజెక్టు ముంపు బారి నుండి కాపాడే అభివృద్ధి చేయడంలో తాము తప్పక సహకరిస్తామని ఏపీ జెన్కో ఆలయ అభివృద్ధి పనులు ముందుండి నడిపిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆలయ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ వెంకటలక్ష్మి కుమార్,జూనియర్ అసిస్టెంట్ వెంకటేశ్వరరావు,గ్రామస్తులు, స్థానిక నాయకులు,ఆలయ సిబ్బంది,తదితరులు,పాల్గొన్నారు.

# వరి పరిశోధన స్థానాన్ని పరిశీలించిన కేంద్ర విత్తన శాస్త్రవేత్తల బృందం



**పెనుమంట్ర, పెన్ పవర్,అక్టోబర్ 22:**మండలంలోని మారుటేరు ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానాన్ని కేంద్ర విత్తన పరిశీలనా బృందం మంగళవారం పరిశీలించింది. ఈ సందర్భంగా రాష్ట్రంలో సాగులో ఉన్న వరి రకాల ప్రదర్శనా క్షేత్రాన్ని సందర్శించి వివరాలు తెలుసుకున్నారు. పరిశోధనా కేంద్రం లో ఉన్న మూల విత్తనోత్పత్తి క్షేత్రం మరియు ప్రజననకారుని విత్తనోత్పత్తి క్షేత్రాలు, విత్తన గిడ్డంగి మరియు విత్తన శుద్ధి కర్మాగారాలను సందర్శించి తగు సలహాలు, సూచనలు చేసారు. తదుపరి మారుటేరు పరిశోధనా స్థానంలో జరుగుతున్న పరిశోధన మరియు విత్తనోత్పత్తి కార్యక్రమాలపై అభినందనలు తెలియజేశారు. ఈ బృందంలో భారత వ్యవసాయ పరిశోధనా మండలి, కొత్త డిల్లీ కి చెందిన ప్రధాన శాస్త్రవేత్త (విత్తన అభివృద్ధి శాస్త్రం) డా.సందీప్ కుమార్ లాల్, డా.అశ్వినీకుమార్, ప్రధాన శాస్త్రవేత్త (విత్తన అభివృద్ధి శాస్త్రం), కర్నాల్, డా.భోజరాజ నాయక్, సీనియర్ శాస్త్రవేత్త (విత్తన అభివృద్ధి శాస్త్రం), బెంగళూరు, డా.ప్రతాప్ భాన్ సింగ్, అసిస్టెంట్ ప్రొఫెసర్, ఎం.పి.యు.ఎ.టి, ఉదయపూర్, డా.బనోత్ వినేష్, శాస్త్రవేత్త (విత్తన అభివృద్ధి శాస్త్రం), మౌ, ఎన్.జి.రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం తరఫున విత్తన సంచాలకులు డా.వై.సతీష్, ప్రధాన శాస్త్రవేత్త డా.కృష్ణా నాయక్ మరియు పరిశోధనా సహా సంచాలకులు డా.టి.శ్రీనివాస్, ప్రధాన శాస్త్రవేత్త (వరి) డా.ఎం.గిరిజా రాణి మరియు శాస్త్రవేత్తల బృందం పాల్గొన్నారు.

# ఆర్టీసీ ప్రయాణం... సురక్షితం..సుఖవంతం

- రాజమండ్రి - విశాఖపట్నం నూతన బస్సు సర్వీస్ ప్రారంభం



**రాజమహేంద్రవరం, పెన్ పవర్, అక్టోబర్ 22:**ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు ఆర్టీసీ ఎప్పుడు ముందుంటుందని రాజమండ్రి సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) అన్నారు. మంగళవారం స్థానిక ఆర్టీసీ బస్టాండ్ నందు రాజమండ్రి – విశాఖపట్నం నూతన బస్సు సర్వీస్ ను ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు, ఆర్టీసీ అధికారులు, స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్టీసీ వ్యవస్థ అంటే ఒక నమ్మకమని, ప్రజలను తమ యొక్క గమ్య స్థానాలకు సురక్షితంగా తీసుకువెళ్లే వ్యవస్థ ఏదైనా ఉందంటే అది ఆర్టీసీ అని తెలియజేశారు. ఆర్టీసీ భద్రతా ప్రమాణాలను పాటిస్తూ ఎప్పటికప్పుడు తమ సేవలను విస్తరిస్తూ ప్రయాణికుల ప్రయాణికుల మన్ననలు పొందుతూ ముందుకెళుతుందన్నారు. భవిష్యత్తులో కూడా ఇదే స్ఫూర్తితో ఆర్టీసీ కార్యాచరణను కొనసాగిస్తూ ముందుకు వెళు తూ ప్రజలకు ఉత్తమమైన సేవలు అందిస్తుందని పేర్కొన్నారు. ఇచ్చిన హామీలు మేరకు ఎన్డీఏ కూటమి ప్రభుత్వం తమ బాధ్యతలను నిర్వహిస్తుందన్నారు. ఇందులో భాగంగా ఇప్పటికీ ఉచిత ఇసుక పాలసీని, ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమాలను ప్రజలకు అందించడం జరిగిందన్నారు. తమ కూటమి ప్రభుత్వం మహిళలకు త్వరలోనే ఉచిత బస్సు ప్రయాణం అమలు చేస్తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు వాసిరెడ్డి బాబీ, ఆర్టీసీ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పల్లె పండుగతో గ్రామాల్లో ప్రగతి పరుగులు

రాజమండ్రి రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి





**కడియపులంక, మురమండ (కడియం), పెన్ పవర్, అక్టోబర్ 22 :**
రాష్ట్రంలో గ్రామాల అభివృద్ధే ధ్యేయంగా ఎన్డీఏ కూటమి ప్రభుత్వం తలపెట్టిన పల్లెపండుగతో గ్రామగ్రామాన అభివృద్ధికి బాటలు పడుతున్నాయని రాజమండ్రి రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి పేర్కొన్నారు. కడియం మండలం మురమండలో రూ.13 లక్షలతో రోడ్లు, డ్రైన్లు, కడియపులంకలో రూ 2.49 కోట్లతో రోడ్లు, డ్రైన్లకు సంబంధించి ఉపాధి హామీ నిధులతో చేపట్టే పలు అభివృద్ధి పనులకు ఆయన భూమిపూజను ఎన్డీఏ కూటమి నాయకులతో కలిసి నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే గోరంట్ల మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన పల్లె పండుగ కార్యక్రమం ద్వారా గ్రామీణా ప్రాంతాల్లో ప్రగతి పరుగులు తీస్తుందని అన్నారు. పల్లెపండుగ కార్యక్రమంతో గ్రామాల్లో అభివృద్ధి పనులకు కూటమిప్రభుత్వం శ్రీకారం చుట్టిందన్నారు. సీఎం చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవనకల్యాణ్ గ్రామాల అభివృద్ధి కోసం ప్రత్యేక చొరవ చూపుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కడియపులంక సర్పంచ్ పాఠంశెట్టి రాంజీ, ఎంపీపీ వెలుగుబంటి వెంకట సత్య ప్రసాద్, టూరిజం కార్పొరేషన్ డైరెక్టర్ వాసిరెడ్డి రాంబాబు, రాష్ట్ర టిడిపి తెలుగు రైతు ఉపాధ్యక్షుడు మార్గాని సత్యనారాయణ, ప్రత్తిపాటి రామారావు చౌదరి, పంతం గణపతి, గట్టి నరసయ్య, నర్సరీ అసోసియేషన్ చైర్మన్ మల్లు పోలరాజు, గంగుమళ్ళ సత్యనారాయణ, నాగిరెడ్డి రామకృష్ణ, పాతూరి రాజేష్, మర్రెడ్డి రమేష్, జల్ది కృపారావు, బోడపాటి రాజేశ్వరి, ఎమ్మార్వో పోసి బాబు, ఎంపీడీవో రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధికి మారుపేరు ఆంధ్ర. మద్దిపాటి



**గోపాలపురం, పెన్ పవర్, అక్టోబర్ 22.**ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కూటమి నేతల సహకారంతో ఆంధ్రాని అభివృద్ధిలో అగ్రగామిగా నిలుపుతారని స్థానిక ఎమ్మెల్యే మద్ది పాటి వెంకటరాజు అన్నారు. గోపాలపురం నియోజకవర్గంలోని నల్లజర్ల మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు ఎమ్మెల్యే మంగళవారం శ్రీకారం చుట్టారు. ముందుగా చోడవరం గ్రామంలోని ముత్యాలమ్మ అమ్మవారిని దర్శించుకున్నారు. అనంతరం అనంత పల్లి గ్రామంలోని కమ్యూనిటీ భవనాన్ని ప్రారంభించారు. తరువాత జగన్నాథపురం గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు చేశారు. అనంతరం గ్రామస్తులతో మాట్లాడుతూ ఇటీవల కురిసిన వర్షాల కారణంగా వరద నీరు గ్రామంలో ఇబ్బంది కలిగించిందా అని స్థానికులు అడిగారు. వారు ఎదుర్కొన్న సమస్యల్ని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. ముందు ముందు వాన నీరు కారణంగా ఎ టువంటి సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకుంటారని ఎమ్మెల్యే మద్దిపాటి హామీ ఇచ్చారు. ఆయన వెంట పలువురు టిడిపి నాయకులు ఉన్నారు.

# వరిలో సస్యరక్షణ చర్యలపై శిక్షణ





**పెనుమంత్ర,పెన్ పవర్,అక్టోబర్-23:**మండలంలోని మార్టేరు ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానంలో జరుగుతున్న వరిలో సస్యరక్షణ చర్యలపై ఐదు రోజుల శిక్షణలో భాగంగా, రెండొవ రోజు శిక్షణ మంగళవారం ముగిసింది. ఈ సందర్భంగా పురుగు మందుల వాడకంలో మెళకువలు, సమగ్ర సస్య రక్షణ, సమగ్ర తెగుళ్ళ నివారణ, సమగ్ర కలుపు యాజమాన్యం, రకాల అభివృద్ధిలో బయోటెఖ్నాలజీ పాత్ర, రకాలలో నిర్ర్యష్ఠ ప్రాముఖ్యత వంటి అంశాలపై శిక్షణ ఇచ్చారు. ముందుగా డా.ఎస్. దయాకర్, ప్రాధన శాస్త్రవేత్త (పురుగుల విభాగం) వారు మాట్లాడుతూ పంటపై ఆశించే పురుగును బట్టి సస్య రక్షణ మందులు ఎంపిక చేసుకోవాలని అన్నారు. అదేవిధంగా నల్లి జాతికి చెందిన పురుగుల నివారణకు ప్రత్యేకమైన స్పైరోమెసిఫెన్ వంటి నల్లి మందులు ఏమ్పికచేసుకోవాలని తెలిపారు. తదుపరి గాలివాటం ఎక్కువగా ఉన్నపుఉడు పిచికారీ చేయరాదని అన్నారు. డా.ఎం.నందకిషోర్, కో ఆర్డినేటర్, డాట్ సెంటర్, అమలాపురం వారి మాట్లాడుతూ, పురుగులు ఆర్థిక నష్ట పరిమితి దాటిన తరువాతే పురుగు మందులు పిచికారీ చేయాలని కోరారు.

డా.వి.భువనేశ్వరి, ప్రధాన శాస్త్రవేత్త (తెగుళ్ళ విభాగం) వారు, బాక్టీరియా ఆకు ఎండు తెగులు, కాండం కుళ్ళు తెగుళ్ళు గుర్తించడంలో మెళకువలు గురించి వివరించారు..ఈ కార్యక్రమంలో జాయింట్ డైరెక్టర్ (ప్లాంట్ ప్రొటెక్షన్), కేంద్రీయ సస్య రక్షణా కేంద్రం, డా.ఎ.సిద్ధిఖి, కె.వీరయ్య చౌదరి, ప్లాంట్ ప్రొటెక్షన్ ఆఫీసర్, సురేష్, అసిస్టెంట్ ప్లాంట్ ప్రొటెక్షన్ ఆఫీసర్, ఎ.ఉదయ్ శంకర్, అసిస్టెంట్ ప్లాంట్ ప్రొటెక్షన్ ఆఫీసర్, డా. ఎం.వి.కృష్ణాజీ, ప్రధాన శాస్త్రవేత్త (విస్తరణ విభాగం) పాల్గొన్నారు.

# కలెక్టరేట్లో,ఖరీఫ్ ధాన్యం కొనుగోలు,పై రైస్ మిల్లర్లతో, కలెక్టర్, సమావేశం.





**అమలాపురం, పెన్ పవర్, స్టాఫ్ రిపోర్టర్,అక్టోబర్ 22:** ధాన్యం కొనుగోలుకు సంబంధించి ప్రభుత్వ మార్గదర్శకాలకు రైస్ మిల్లర్లకు మధ్యలో ఉన్న గ్యాప్ లను పూరించి తగు చర్యలు చేపట్టడం జరుగు తుందని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ తెలి పారు మంగళవారం సాయంత్రం స్థానిక కలెక్టరేట్లో జిల్లాలో ఉన్న రెండు రైస్ మిల్లర్ అసోసియేషన్ ప్రతిని ధులతో సమావేశమై ప్రస్తుత ఖరీఫ్ సీజన్ లో ధాన్యం కొనుగోలు ప్రక్రి యపై సమీక్షించారు. ఈ సందర్భంగా మిల్లర్లు భారత ఆహార సంస్థకు లెవీ సేకరణ లో ఉన్న సమస్యలు గోదాముల సమస్యలు గోనెసంచులు తిరిగి మిల్లులకు చేరకపోవడం వంటి జిల్లాను యూనిట్ గా చేయడం లక్ష్యాలు నిర్దేశించడం, రా, రైస్ మిల్ బాయిల్ రైస్ మిల్ లకు విడివిడిగా లక్ష్యాలు నిర్దేశించాలని సీఎంఆర్ జనరేట్ లివి అంశాలలో సమస్యలను పరిష్కరించా లని మిల్ల ర్లు ముక్తకంఠంతో అధికారులను కోరారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మిల్లర్లు సూచించిన పలు సమస్య లను క్షేత్రస్థాయిలో విచారించి అమలు విధానంలో ఉన్న గ్యాప్ లను పరిష్కరించడం జరుగుతుందన్నారు. రైతులు మిల్లర్ల కమిటీలు ఏర్పాటు చేసి ఇరువురి సమన్వయంతో పారదర్శకంగా కొనుగోలు ప్రారంభించి కనీస మద్ద తు ధరలు కల్పించడం జరుగు తుందన్నారు. అంతిమంగా ఆరుగాలం శ్రమించి పండిం చిన రైతుకు గిట్టుబాటు ధరలు కల్పించాలన్నదే ప్రభుత్వ ప్రధానోద్దేశ్యం అన్నారు. మిల్లర్లు 1: 1.5 నిష్పత్తిలో బ్యాంకు గ్యారం టీలను ఈ నెలాఖరులోపు జాయింట్ కలెక్టర్ నిశాంతి తెలిపారు. మిల్లు వద్ద వాహనాలు నిలిచి పోతే ఆన్లైన్ సాఫ్ట్వేర్ ద్వారా తెలుస్తుందని అటువంటి జాప్యాలు, తేమశాతం 17 గా ఉంటే తరుగు ఉండదని 18 శాతం ఉంటే ఒక కేజీ, 19 శాతం ఉంటే రెండు కేజీలు 20% ఉంటే మూడు కేజీలు, 21 శాతం ఉంటే నాలుగు కేజీలు 22 శాతం ఆ పైబడి ఉంటే గరిష్టంగా ఐదు కేజీలు మాత్రమే తగ్గించాలని అంతకుమించి తరుగును తగ్గించినా, మిల్లులు నిబం ధనలకు విరుద్ధంగా ఉన్న ఆయా రైస్ మిల్లర్లును బ్లాక్ లిస్టులో పెట్టడం తో పాటు అప రాధ రుసుము కూడా విధించ డం జరుగుతుం దన్నారు. ఏపీ రైస్ మిల్లర్స్ చట్ట ప్రకారమే రైస్ మిల్లులు అన్ని నిబంధనలతో కొనసాగాలని ఆమె స్పష్టం చేశారు ఈ కార్యక్రమంలో మండపేట శాసనసభ్యులు వేగుళ్ల జోగేశ్వరరావు ఆర్డీవోలు డి ఎం సివిల్ సప్లయిస్ బాల సరస్వతి డీఎస్ఓ ఉదయ భాస్కర్ రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ప్రతినిధులు సిహెచ్ వివి చౌదరి డి లక్ష్మీ నారాయణ, దుర్గారావు నారాయణ రెడ్డి తదితరులు మిల్లర్ల సమస్యలకు అధికారు లకు వివరించగా మిగిలిన ప్రతినిధులు సభ్యులు సమావేశంలో పాల్గొన్నారు.



# గిరిజన చట్టలకు విరుద్ధంగా నిర్వహించిన గ్రామ సభను రద్దు చేయాలి

- ఆదివాసీ జేఏసీ డిమాండ్



**కూనవరం,పెన్ పవర్, అక్టోబర్ 22.**గిరిజన చట్టలకు విరుద్ధంగా కూనవరంలో మద్యం షాప్ కొరకు నిర్వహించిన గ్రామసభలో పీసా గ్రామసభ సభ్యులు లేకుండా నిర్వహించిన గ్రామసభను వెంటనే రద్దు చేసి సంబంధిత అధికారులపై చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని ఆదివాసీ జేఏసీ రాష్ట్ర కార్యదర్శి కుంజా అనిల్ అధికారులను డిమాండ్ చేసారు.జేఏసీ మండల అధ్యక్షులు సోడే ముత్తయ్య ఆధ్వర్యంలో మంగళవారం నాడు చింతూరు ఐటీడీఏ లో సిఎంఓ సత్యనారాయణ రెడ్డి కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది.

అనంతరం అనిల్ మాట్లాడుతూ ఆదిమా సమాజానికి ఊపిరాయినటువంటి పీసా చట్టాన్ని చట్టాల మీద అవగాహనా లేని అధికారులు నిర్వీర్యం చెయ్యడం దారుణమని,ఈ చట్టం మాకు ఒక భగవత్ గీత,బైబిల్, ఖురాన్ తో సమానమని అలాంటి పీసా గ్రామసభ సభ్యులు, ఆదివాసీ ప్రజా ప్రతినిధులు లేకుండా కేవలం గిరిజనేతరులతో గిరిజనేతర సర్పంచ్ తో తీర్మానం చెయ్యడమేంటని ప్రశ్నించారు.

ఇది ముమ్మాటికీ మా ఆదివాసీ చట్టాలను,అవమానించడమేనని చట్టాల గురించి తెలియక పోతే మా ప్రాంతంలో మా చట్టాల పై అవగాహనా ఉన్న అధికారులను అడిగి తెలుసుకోవాలని అన్నారు.ఈ సమస్యకు ఐటీడీఏ అధికారులు స్పందించి వారిపై చర్యలు తీసుకోక పోతే మా ఆదివాసీ సంఘాల ఆధ్వర్యంలో న్యాయ పోరాటం చేస్తామని,అలాగే త్వరలో కోర్టును ఆశ్రయిస్తామని హెచ్చరించారు.

ఐటీడీఏ అధికారులు పిఓ దృష్టికి తీసుకెళ్లి సమస్యను పరిష్కరిస్తామని ఆదివాసీ నాయకులకు హామీ ఇచ్చారు.

మద్యం షాప్ ప్రభుత్వ నిబంధనల ప్రకారం నిర్వహించండి,అంతే గాని ఈ సాకుతో మా చట్టాలను దిక్కరించాదామెంటని,మేం ఏం చేసిన చెల్లిపోద్ది అనుకుంటే పొరపాటని చూస్తూ ఊరుకొనే ప్రసక్తే లేదని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో బేతి. ముత్తయ్య,చంటి,పూసం వేణు పాల్గొన్నారు.

# నేడు ప్రభాస్ జన్మదిన వేడుకలు

**- ఏర్పాట్లు చేస్తున్న దేవీప్రసాద్**

**రాజమహేంద్రవరం, పెన్ పవర్, అక్టోబర్ 22 :** గ్లోబల్ స్టార్ రెబల్ స్టార్ ప్రభాస్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని యంగ్ రెబల్ స్టార్ ఫ్యాన్స్ అండ్ కల్చరల్ అసోసియేషన్ రాజమండ్రి సిటీ ప్రెసిడెంట్ వై దేవీప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా ఉదయం 6 గంటలకు గాంధీపురం శీలం నూకరాజు కాంప్లెక్స్ సమీపంలోని సాయిబాబా ఆలయం వద్ద ప్రత్యేక పూజలు, ఉదయం 7.30 గంటలకు గోదావరి గట్టున గౌతమీ జీవకారుణ్య సంఘంలోని పిల్లలు, వృద్ధుల మధ్య కేక్ కట్టింగ్, అనంతరం అల్పాహారం పంపిణీ చేస్తామని తెలిపారు. 9 గంటలకు దానవాయిపేటలోని జక్కంపూడి బ్లడ్ బ్యాంకులో మెగా రక్తదాన శిబిరం, 11.30 గంటలకు అశోక థియేటర్ వద్ద సుమారు 500 మంది ప్రభాస్ అభిమానుల మధ్య భారీ కేక్ కట్టింగ్, భారీ అన్న సమారాధన నిర్వహిస్తున్నట్టు దేవీప్రసాద్ తెలిపారు. అనంతరం నగరంలోని పలు ప్రాంతాల్లో కేక్ కట్టింగ్ కార్యక్రమాలు ఉంటాయని తెలిపారు. రెబల్ స్టార్ ప్రభాస్ అభిమానులు అధిక సంఖ్యలో ఈ కార్యక్రమాల్లో పాల్గొని విజయవంతం చేయాలని దేవీప్రసాద్ పిలుపునిచ్చారు.

# బీమా పథకాలను సద్వినియోగం చేసుకోవాలి



- జన సురక్ష ప్రచార పోస్టర్ ఆవిష్కరణ
- జిల్లా కలెక్టర్ ఏ.ఎస్.దినేష్ కుమార్

**గంగవరం/పాడేరు,పెన్ పవర్,అక్టోబర్ 22:** ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన, పీఎం జీవన జ్యోతి బీమా యోజన పథకాలను జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్ అన్నారు.మంగళవారం కలెక్టరేట్ లో గ్రామ స్థాయి జన సురక్ష కార్యక్రమం ప్రచార పోస్టరు ఆవిష్కరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రధానమంత్రి జీవన జ్యోతి బీమా యోజన, ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన పథకాలను జిల్లాలో పెద్ద ఎత్తున ప్రచారం చేసేందుకు ఈనెల 15 తేదీ నుంచి జనవరి 15 వరకు మూడు నెలలు పాటు కార్యాచరణ రూపొందించడం జరిగిందన్నారు.జీవితంలో అనుకోని సంఘటనలు జరిగినప్పుడు ఆ వ్యక్తి కుటుంబానికి భరోసాగా నిలిచేందుకు కేంద్ర ప్రభుత్వం రెండు జన సురక్ష బీమా పథకాలను అందుబాటులో తీసుకువచ్చిందన్నారు. బ్యాంకు లేదా పోస్ట్ ఆఫీస్ లో ఖాతా కలిగిన ప్రతి ఒక్కరూ ఈ పథకంలో చేరేందుకు అర్హులన్నారు.బీమా పథకాల పై ప్రజలను చైతన్యవంతం చేయాలి అని చెప్పారు. గిరిజన ప్రాతంలో బీమా పథకాలు అమలు చేయాలి అని ఏంపిడిఓ లకు సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ మాథు నాయుడు,డిఆర్ డిఏ పిడి వి. మురళి,నాబార్డ్ డిడియం చక్రధర్ రావు,వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నివాస ప్రాంతాల మధ్య సెల్ టవర్ నిర్మాణం పట్ల ప్రజల ఆందోళన.



**ఏలేశ్వరం, పెన్ పవర్, అక్టోబర్ 22:** నివాస ప్రాంతాల మధ్య సెల్ టవర్ నిర్మాణం పట్ల ప్రజలు అభ్యంతరం చెబుతూ ఆందోళన చేపట్టారు. స్థానిక లింగంపర్తి రోడ్డు వెంకట్ నగర్ కాలనీలో సెల్ టవర్ నిర్మాణానికి రంగం సిద్ధం చేశారు. విషయం తెలుసుకున్న కాలనీవాసులు గత నాలుగో రోజులుగా అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. అయినప్పటికీ సెల్ టవర్ నిర్వాహకులు అన్ని అనుమతులు ఉన్నాయంటూ సెల్ టవర్ నిర్మించి తీరుతామని స్థానికుల విన్నపాలను పెడచెవిన పెట్టారు. దీంతో ఆ ప్రాంతవాసులు మంగళవారం నిరసన చేపట్టి ధర్నా చేశారు.ఈ నిరసన కార్యక్రమంలో కాలనీవాసులు మాట్లాడుతూ సెల్ టవర్ నిర్మాణం వల్ల హై ఫ్రిక్వెన్సీ రేడియేషన్ తరంగాలు ఏర్పడతాయని వాటి వల్ల తమ కుటుంబాలకు ఆరోగ్య సమస్యలు ఏర్పడతాయని ఆందోళన చెందుతున్నామన్నారు. పిల్లలు పుట్టే అవకాశం కోల్పోయే ప్రమాదం ఉందని, ఒకవేళ పుట్టిన సంతానంలో అంగవైకల్యం ఉంటుందన్నారు. ప్రజల ఆరోగ్యంతో చెలగాటమాడే సెల్ టవర్ల అభివృద్ధి ఎవరికోసమని ప్రశ్నిస్తున్నారు. జనావాసాల మధ్య సెల్ టవర్ల నిర్మాణం చేయరాదని ప్రభుత్వ నిబంధనలు ఉన్నప్పటికీ, అధికారులు ఎన్ఓసి ఎలా ఇచ్చారని ప్రజలు ఆక్షేపిస్తున్నారు. ఇప్పటికే పిచ్చుకలు,కాకులు వంటి అనేక రకాల పక్ష జాతులు చాలావరకు రేడియేషన్ ఎక్కువ అవ్వడంతో నశించిపోయాయని వారన్నారు. సెల్ టవర్ నిర్మాణాన్ని వెంటనే ఆపకపోతే కాలనీవాసులు అంతా కలిసి పోరాటం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో భూపతి సత్యనారాయణ,జేవీఎస్ నారాయణ,పాపారావు, పులిమంతుల ఆనందరావు, సత్యనారాయణ,మారిశెట్టివరలక్ష్మి,లోవరాజు, భూపతి నాగరత్నం రాజు,పెంటకోట సత్తిబాబు,ఎస్ రాజబాబు,చిట్టిబాబు, ప్రజలు పాల్గొన్నారు.

# మురారిలో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

**హాజరైన పౌరసరఫరాల సంస్థ చైర్మన్, జేసీ**





**జగ్గంపేట(గండేపల్లి), పెన్ పవర్, అక్టోబరు 22:** గండేపల్లి మండలం మురారిలో మంగళవారం ఏపీ పౌర సరఫరాల సంస్థ చైర్మన్ తోట సుధీర్ కుమార్ చేతుల మీదుగా ఖరీఫ్ 2024 సీజన్ కు గాను జేసీ రాహూల్ మీనా సమక్షంలో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభోత్సవం జరిగింది. ఈసందర్భంగా చైర్మన్ సుధీర్ మాట్లాడుతూ రైతుకు గిట్టుబాటు ధర కల్పించాలనే లక్ష్యంతో ఈ ప్రభుత్వం పనిచేస్తుందని దానికి గాను చర్యలు తీసుకుంటామన్నారు. ఏ రైతు కూడా దళారులు చేతిలో తక్కువ ధరకు తమ పంటను అమ్ముకోవద్దని తెలిపారు. జేసీ రాహూల్ మీనా మాట్లాడుతూ కాకినాడ జిల్లా వ్యాప్తంగా ఖరీఫ్ 2024 సీజన్ కు ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభ ప్రక్రియ మొదలైందని దానిలో భాగంగా ఇక్కడ కేంద్రం ప్రారంభించామన్నారు. రైతులు తమ పంటకు బయట మంచి ధర దొరికితే అమ్ముకోవచ్చని తక్కువ ధరకు ఎవరూ అమ్ముకునే పరిస్థితి ఉండకుండా రైతు సేవా కేంద్రాలను గ్రామ స్థాయిలో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ జాస్తి వసంత్, పౌర సరఫరాల సంస్థ డైరెక్టర్లు తుమ్మల పద్మజ, కడలి ఈశ్వరి, జడ్పీటీసీ పరిమి బాబు, ఎంపీపీ చలగాళ్ల దొరబాబు, వైస్ ఎంపీపీ కుంచే రాజు, సర్పంచ్ కుక్కల ఆనందబాబు, రైస్ మిల్లర్స్ ప్రెసిడెంట్ నున్న రామకృష్ణ, ఆర్డీవో, జిల్లా పౌరసరఫరాల మేనేజర్ ఎం.దేవులనాయక్, ఎంపీడీవో నాతి బుజ్జి, తహసీల్దార్ ఆర్.శ్రీనివాసరావు, ఏవో సద్గురుమూరి, సీఎస్ఆర్ శివకుమార్త పాల్గొన్నారు.

# టి.మామిడాడలో రెవెన్యూ గ్రామ సభ



**కాజులూరు,పెన్‌పవర్,అక్టోబర్22:**మండల పరిధిలోని టి మామిడాడ గ్రామం తర్లంపూడి సచివాలయం నందు భూ సర్వే గ్రామ సభ జరిగింది.మంగళవారం గ్రామ సర్పంచ్ యాళ్ల బుల్లబ్బాయి ఆధ్వర్యంలో భూ రెవెన్యూ గ్రామ సభ నిర్వహించారు.ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా స్థానికి తహశీల్దార్ ఎల్ శివకుమార్ హాజరయ్యారు. బాధితుల నుంచి రెవెన్యూ బృందం అర్జీలను స్వీకరించి, కొన్ని సమస్యలను రెవెన్యూ సర్వేయర్‌తో రైతుల సమస్యలను పరిష్కరించారు. ఈకృక్రమంలో మండల సర్వేయర్, సచివాలయం సర్వేయర్, రెవెన్యూ అధికారులు,వీఆర్వో పి.విష్ణు, కార్యదర్శి ఎం.శ్రీనివాస్, విశాంత్, సర్వేయర్ నవీన్,తర్లంపూడి సర్పంచ్ నరాల బాలరాజు, ఎంపీటీసీ గొల్లపల్లి సింహాద్రి,రైతులు,కూటమి నాయకులు తదితరులు హాజరయ్యారు.

# గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూటమి అభ్యర్థి విజయం తథ్యం

**పెద్దాపురం, పెన్ పవర్, అక్టోబర్ 22 :** కూటమి ప్రభుత్వానికి ప్రజల్లో ఆదరణ బాగా పెరిగిందని, గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో తమ అభ్యర్థి విజయం తథ్యమని పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప స్పష్టం చేశారు. పట్టణ పరిధిలోని స్థానిక పాత బస్టాండ్ వద్ద గల వెలమ కళ్యాణ మండపంలో గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ సభ్యత్వ నమోదుపై మంగళవారం అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే చినరాజప్ప మాట్లాడుతూ కూటమి ప్రభుత్వానికి రాష్ట్రమంతా గుర్తింపు పెరిగిందన్నారు. ముందుగా గ్రాడ్యుయేట్‌లను గుర్తించి వారికి ఓటు వచ్చే విధంగా కూటమి శ్రేణులు కృషి చేయాలన్నారు. సమయం తక్కువగా ఉన్నందున ప్రతీ ఒక్క కార్యకర్త ఓటర్ల నమోదుపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ఇది మన ప్రభుత్వం మంచి ప్రభుత్వం అని వారందరికీ తెలియజేసి ప్రభుత్వం ఎమ్మెల్సీ అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖర్ ను అఖండ మెజారిటీతో గెలిపించాలని కూటమి నాయకులు, కార్యకర్తలకు ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ జిల్లా అధ్యక్షుడు తుమ్మల రామస్వామి (బాబు), టిడిపి పార్టీ జిల్లా అధ్యక్షుడు జ్యోతుల నవీన్ కుమార్, భారతీయ జనతా పార్టీ పెద్దాపురం నియోజకవర్గ ఇన్ ఛార్జి విత్తనాల వెంకటరమణ గారు, ఎమ్మెల్సీ ఎన్నికల అబ్జర్వర్ వ్యాపాడ



చిరంజీవి, పెద్దాపురం ఎలక్షన్ అబ్జర్వర్ బొల్లా వెంకటరమణ, కూటమి ఎమ్మెల్సీ అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖర్, మాజీ మున్సిపల్ చైర్మన్ రాజా సూరిబాబు రాజు, అడబాల కుమారస్వామి, పొలమరశెట్టి సత్తిబాబు, రంధి సత్యనారాయణ, తోటకూర శ్రీనివాసరావు, అల్లు ప్రసాద్ తో పాటు అధిక సంఖ్యలో తెలుగుదేశం, జనసేన, బీజేపీ పార్టీ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.


# తాళ్ళపూడిలో పద్మశ్రీ డా.గరికపాటి నరసింహారావు ప్రవచనాలు



**తాళ్ళపూడి, పెన్ పవర్, అక్టోబర్ 22:**తాళ్ళపూడిలోని శ్రీ నవదుర్గాది పరివార శ్రీ చక్ర సహిత శ్రీ కనకదుర్గ అమ్మవార్ల దేవాలయంలో మహా కుంభాభిషేకం, శత చండీయాగం మహోత్సవములు ఆలయ అర్చకులు శివ ప్రసాద్ శర్మ ఆధ్వర్యంలో ఈ నెల 21వ తేదీ సోమవారం నుండి 23వ తేదీ బుధవారం వరకు జరుగుతాయని ఆలయ నిర్వాహకులు నీలి సూర్యనారాయణ, నీలి శ్రీనివాస్ తెలియజేశారు. సోమవారం మహోత్సవాలు ప్రారంభం కాగా ప్రతిరోజు ఉదయం, సాయంత్రం ప్రత్యేక పూజలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. మంగళవారం సాయంత్రం 4 గంటలకు 108 మంది దంపతులచే శత చండీ హోమం జరిగింది. ఈ హోమంలో దంపతులు పాల్గొని పూజాది కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం సాయంత్రం 6 గంటలకు పద్మశ్రీ డా.గరికపాటి నరసింహారావుచే ప్రవచన కార్యక్రమం జరిగింది. ఈ ప్రవచన కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా బుధవారం ఉదయం 8 గంటలకు ఆలయ శిఖరానికి కుంభాభిషేకం, అనంతరం శ్రీ దుర్గామల్లేశ్వర స్వామి శాంతి కళ్యాణం, మధ్యాహ్నం 12 గంటల నుండి మహా అన్న ప్రసాద వితరణ కార్యక్రమం జరుగునని భక్తులందరూ విచ్చేసి అమ్మవారి ప్రసాదాన్ని స్వీకరించాలని ఆలయ అర్చకులు శివ ప్రసాద్ శర్మ తెలిపారు.



# ఆలయ శంకుస్థాపనకు సీఎం చంద్రబాబును ఆహ్వానించిన ఎమ్మెల్యే



**జగ్గంపేట, పెన్ పవర్, అక్టోబర్ 22:** రాష్ట్ర సచివాలయంలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని మంగళవారం జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ కలిసారు. కాకినాడ జిల్లా నాయకంపల్లి గ్రామంలో నిర్మాణమవుతున్న అతిపెద్ద అగ్నిహోత్రుని ఆలయ శంకుస్థాపన నవంబర్ 26వ తేదీన నిర్వహిస్తున్నారు. ఈ శంకుస్థాపనకు శృంగేరి పీఠాధిపతులు విచ్చేస్తున్నారని ఈ శంకుస్థాపన కార్యక్రమానికి విచ్చేయవలసిందిగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని ఆంధ్ర, తెలంగాణ శృంగేరి ప్రతినిధి బంగారయ్య శర్మ, జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ ఆహ్వానించారు. అనంతరం గోకవరం ఆటో యూనియన్ అందించిన రూ.88 వేల చెక్కును ముఖ్యమంత్రి సహాయ నిధి నిమిత్తం చంద్రబాబుకి అందించారు. అనంతరం జై ద్వారకా ప్రచార పోస్టర్ ను ముఖ్యమంత్రి చంద్రబాబుతో కలిసి ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ టీడీ జనార్ధన్, మాజీ ఎమ్మెల్సీ చైతన్య విద్యాసంస్థల అధినేత చైతన్యరాజు పాల్గొన్నారు.

# ఏపీలో సీఐడీ సోదాలు.. డిస్టలరీలలో తనిఖీలు



**అనపర్తి,పెన్ పవర్,అక్టోబర్22:**ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా సీఐడీ సోదాలు జరుగుతున్నాయి. మద్యం డిస్టలరీలపై ఆకస్మిక దాడులు నిర్వహించి తనిఖీలు నిర్వహించారు. మద్యం డిస్టలరీలపై ఆకస్మిక దాడులు నిర్వహించి సోదాలు నిర్వహిస్తున్నారు. మంగళవారం ఉదయం నుంచి ఈ తనిఖీలు కొనసాగుతున్నాయి. గత ప్రభుత్వ హయాంలో మద్యాన్ని ప్రభుత్వమే విక్రయించడంతో పాటు అక్కడి నుంచే మద్యాన్ని కొనుగోలు చేసింది. మద్యం నాణ్యతపై కూడా ఈ సోదాలు జరుగుతున్నాయి. మద్యం ఆర్డర్, సరఫరా వంటి అంశాలపై డిస్టలరీల వారితో ఆరా తీస్తున్నారు. కొన్ని కీలక ఫైళ్లను స్వాధీనం చేసుకున్నారు. రేపు కూడా ఈ సోదాలు కొనసాగే అవకాశాలున్నాయని తెలుస్తోంది.

తూర్పుగోదావరి జిల్లా అనపర్తి. నియోజకవర్గంలో పలుచోట డిస్టలరీలో సిఐడి అధికారులు లో తనిఖీలు చేపట్టారు. ఇందులో భాగంగాఅనపర్తి మండలం కొప్పవరం శివారు బీడీహెచ్ ఆగ్రో వెంచర్స్ ప్రైవేట్ లిమిటెడ్ పరిశ్రమ( లిక్కర్ ఫ్యాక్టరీ)లో, కోటపాడు పీఎం కి డిస్టలరీస్ లో సిఐడి సోదాలు నిర్వహించిన సిఐడి డిఎస్పి నాగేంద్ర భూపాల్ ఆధ్వర్యంలో సోదాలు చేపట్టిన ఎక్సైజ్ శాఖ, సిఐడిఉదయం 10 గంటల నుంచి సాయంత్రం వరకు తనిఖీలు నిర్వహించారు.

# విప్లవ యోధుడు చంద్రయ్య. మంత్రి మనోహర్



**గోపాలపురం, పెన్ పవర్, అక్టోబర్ 22.** గోదావరి జిల్లా ల మొట్టమొదటి స్వాతంత్ర్య సమరయోధుడు ద్వార బంధాల చంద్రయ్య ఆదర్శనీయుడని రాష్ట్ర మంత్రి జిల్లా ఇన్చార్జి మంత్రి నాదెండ్ల మనోహర్ కొనియాడారు. నియోజకవర్గంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ వెంకటేశ్వర స్వామి వారి మంత్రి దర్శించుకున్నారు. అనంతరం దేశ స్వాతంత్రం కోసం పోరాడిన ఈ ప్రాంత యోధుడు చంద్రయ్య చరిత్ర అనే పుస్తకాన్ని మంత్రి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మనోహర్ మాట్లాడుతూ ఆ రోజుల్లో మెట్ట ప్రాంతంలో దేశ స్వాతంత్రం కోసం పోరాటం చెయ్యాలని ఆలోచన రావడం గర్వించదగ్గ విషయం అన్నారు. చంద్రయ్య లాంటి మహానుభావుల త్యాగాల ఫలితంగానే మనం నేడు స్వాతంత్ర్యాన్ని అనుభవిస్తున్నామన్నారు. అనంతరం గోపాలపురం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ దొడ్డిగర్ల సువర్ణ రాజు మాట్లాడుతూ చంద్రయ్య లాంటి స్వాతంత్ర్య సమరయోధుడి చరిత్ర ప్రజలకు తెలియడంతో పాటు ఆయన విగ్రహాలను ఏర్పాటు చేయవలసిన అవసరం ఎంతైనా ఉందని మంత్రికి వివరించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు కోటికలపూడి గోవిందరావు అనిశెట్టి మధు, దేవరపల్లిఆనంద్ విద్యాసంస్థల పాలన అధికారి డాక్టర్ దొడ్డిగర్ల ఆనంద ప్రసాద్, జనసేన ద్వారకాతిరుమల మండలం అధ్యక్షులు దాకరపు నరసింహమూర్తి, చిలుకూరి ఫణి, నాయకులు పోతుల కనకరాజు,బళ్ళ రాము, జుత్తిగ శ్రీనివాస్, పవన్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు

# తాటిపర్తిలో పొలం పిలుస్తోంది




**పెద్దాపురం, పెన్ పవర్, అక్టోబర్ 22 :** తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడులను సాధించే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని అమలు చేస్తోందని వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు నల్లి దైవ కుమార్ పేర్కొన్నారు. మండల పరిధిలోని తాటిపర్తి గ్రామంలో మంగళవారం నిర్వహించిన పొలం పిలుస్తోంది కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. మండల వ్యవసాయ అధికారి కొమ్మోజు సంజయ్ కుమార్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఏడీఏ దైవకుమార్ మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయం, ఆధునిక సాంకేతిక వ్యవసాయ పద్ధతులు, సమగ్ర యాజమాన్య పద్ధతులు పాటించడం ద్వారా తక్కువ ఖర్చుతో ఎక్కువ ఫలసాయం సాధించవచ్చని తెలిపారు. రసాయనాలు, పురుగుమందులు వినియోగం తగ్గించాలని, వ్యవసాయ అధికారులు సూచించిన మోతాదులోనే పంటలకు రసాయన ఎరువులు వాడాలని, తద్వారా పెట్టుబడి వ్యయం తగ్గుతుందని, మట్టి నాణ్యత పెరుగుతుందని అన్నారు. సాగు ఖర్చులు తగ్గించి నాణ్యమైన దిగుబడి పెంపే లక్ష్యంగా పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని రూపొందించినట్లు పేర్కొన్నారు. పంట నమోదుకు సంబంధించి తుది జాబితా సచివాలయం, రైతు సేవ కేంద్రంలో అందుబాటులో ఉంచామని తెలిపారు. మండల వ్యవసాయ అధికారి సంజయ్ కుమార్ మాట్లాడుతూ వచ్చే 10వ తేదీ నుంచి రైతు సేవ కేంద్రంలో పంట నమోదు చేయించుకున్న రైతులు వరి ధాన్యం అమ్ముకోవచ్చని తెలిపారు. వరి సాధారణ రకం 75 కేజీలకు రూ. 1725, గ్రేడ్-ఏ రూ. 1740 గా కనీస మద్దతు ధర ప్రభుత్వం ప్రకటించిందని, ఈ మద్దతు ధర పొందేందుకు నాణ్యతా ప్రమాణాలతో పాటు తేమ శాతం 17నకు దిగువున ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పశు వైద్యురాలు డాక్టర్ మస్తాన్ బి, ఏఇవో ఎన్.వి.వి. ప్రసాద్, విహెచ్ఏ సిహెచ్ మధు, ఏహెచ్ఏ గోపి, గోపు చంద్రశేఖర్, కొమ్మిరెడ్డి బుజ్జి, కొమ్మిరెడ్డి రమణ, కొమ్మిరెడ్డి రామచంద్రరావు, పోకల కృష్ణ, అధిక సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

# రైతులు పథకాలను సద్వినియోగం చేసుకోవాలి. ఏవో




**గోపాలపురం, పెన్ పవర్, అక్టోబర్ 22.** ప్రభుత్వ పథకాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని మండల వ్యవసాయ శాఖ అధికారి బి రాజారావు కోరారు. పొలం పిలుస్తుంది కార్యక్రమం మండలంలోని కరిచర్ల గూడెం, జగన్నాథపురం గ్రామాలలో వ్యవసాయ అనుబంధ శాఖల ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించారు. కరిచర్ల గూడెంలో గ్రామ సర్పంచ్ పటాన్ అన్సర్ భాష అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఏవో మాట్లాడారు. రైతులు తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడి సాధించాలన్నారు. క్రిమిసంహారక, రసాయనికఎరువుల వాడకాన్ని తగ్గించాలన్నారు. ప్రకృతి వ్యవసాయంపై దృష్టి సారించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ కనకదుర్గ రైతులు వేముల నాగరాజు, ఈడ్పిన సుబ్రహ్మణ్యం, పసుమర్తి గంగాధర్, సచ్చిదానంద అధికారులు దరీం బాబు, వివేక్, మాల్కిన్, మేరీ సుజాత తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుడు, కవి,డాక్టర్ పోచిరాజు చిరస్మరణీయుడు..



**అనపర్తి,పెన్ పవర్,అక్టోబర్22:**అనపర్తి బాలుర ఉన్నత పాఠశాలలో తెలుగు భాషాభిమానుల సంఘం ఆధ్వర్యంలో జరిగిన 1948-58 మధ్య కాలంలో ఈ పాఠశాలలో ఉపాధ్యాయులుగా పనిచేసిన కీర్తి శేషులు డాక్టర్ పోచిరాజు శేషగిరి రావు శతజయంతి సభ ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా విచ్చేసిన నారాయణ రెడ్డి కంటి ఆసుపత్రి అధినేత ప్రముఖ వైద్యులు తేతలి సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ ఆనాటి కాలంలో శేషగిరి రావు వంటి వారి దగ్గర మాజీ ఎమ్మెల్యే స్వర్గీయ తేతలి రామారెడ్డి, కవి సత్తి హనుమంత రెడ్డి వంటి వారు శిష్యులు అని క్రమశిక్షణకు మారుపేరుగా నిలిచి ఉపాధ్యాయుడుగా, కవిగా డాక్టర్ పోచిరాజు శేషగిరి రావు చిరస్మరణీయుడు అని తెలియజేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు పులగం వెంకటరెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సభలో ప్రత్యేక అతిథిగా వచ్చిన ప్రముఖ షుగర్ వ్యాధి నిపుణులు డాక్టర్ రామగుర్రెడ్డి మాట్లాడుతూ శేషగిరిరావు మాస్టారు ఈ ఉన్నత పాఠశాలలో గురువుగా పనిచేసిన ఇదే పాఠశాలలో నేను చదువుకున్నందుకు ఎంతో గర్వపడుతున్నానని అన్నారు. ప్రత్యేక అతిథిగా వచ్చిన రిటైర్డ్ తహసీల్దార్ గౌరీ నాయుడు డాక్టర్ పోచిరాజు శేషగిరి రావు గారు 1924 లో కోనసీమ లో జన్మించారని, అనపర్తి బాలుర ఉన్నత పాఠశాలలో 1947 నుండి 1958 వరకు తెలుగు మాస్టారుగా పనిచేశారని, తదుపరి వివిధ చోట్ల పనిచేసి తరువాత పెద్దాపురం మహారాణీ కళాశాల లో తెలుగు లెక్చరర్ గా, తెలుగు శాఖ అధిపతిగా, కొంతకాలం ఆర్ట్స్ క్యాంపస్ ఇంచార్జి ప్రిన్సిపాల్ గా పనిచేశారని, వారు ప్రముఖ పద్యకవిగా రెండు రాష్ట్రాలలో వినుతికెక్కారని, బహు కావ్యాలు రచించిన మహానుభావుడని ఆయన గురించి అద్భుతంగా వివరించారు. అనంతరం వైద్యులు సత్యనారాయణ రెడ్డి , రామగుర్రెడ్డి, ప్రధానోపాధ్యాయులు వెంకటరెడ్డి, ప్రముఖ వ్యాపారవేత్త మేడపాటి చెల్లారెడ్డి, రిటైర్డ్ తహసిల్దార్ గౌరీ నాయుడులను తెలుగు భాషాభిమానులు సంఘం సాదరంగా సత్కరించింది. ఈ కార్యక్రమంలో



పాఠశాల చైర్ పర్సన్ లు పార్వతి , రాజేశ్వరి,భాషాభిమానులు వైబిఎస్ ఆచార్యులు, రవి కిషోర్, విను రెడ్డి , చావల శ్రీనివాస్ , ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు ఉపాధ్యయేతర సిబ్బంది మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# నేడు అమరులకు వందనం..విద్యార్థుల ర్యాలీ

**కాజులూరు,పెన్‌పవర్,అక్టోబర్22:**పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా మండల పరిధిలోని బంధనపూడి గ్రామ సర్పంచ్ దేగల తిరుమలవేణి ఆధ్వర్యంలో వారోత్సవాల్లో భాగంగా జేఏసీ లీడర్ల సమక్షంలో 1000 మందికి పైగా విద్యార్థులతో బుధవారం కాజులూరు సెంటర్ నుంచి గొల్లపాలెం పోలీస్ స్టేషన్ వరకు భారీ ర్యాలీ నిర్వహించేందుకు డాక్టర్ దేగల నాగేంద్ర సన్నాహాలు చేస్తున్నట్లు ఆయన మీడియాకు వివరించారు.విధి నిర్వహణలో ఎంతోమంది పోలీస్ అమరవీరులు అసువులు భాసిల్లారని ఆయన గుర్తుచేశారు.అమరవీరులకు గొల్లపాలెం సబ్ ఇన్స్పెక్టర్ ఎం.మోహన్ కుమార్, ప్రజాప్రతినిధులు, విద్యార్థులు గొల్లపాలెం పోలీస్ స్టేషన్ వద్ద అమరులకు ఘనంగా నివాళులు అర్పించడం జరుగుతుందని కూటమి నాయకులు దేగల సత్యనారాణ (అబ్బు) తెలియజేశారు. అమరవీరులకు వందనం ..విద్యార్థుల నిర్వహించనున్న ర్యాలీలో ప్రతి ఒక్కరు పాల్గొని పోలీస్ సిబ్బందికి నివాళి తెలపాలని ఆయన కూటమి నాయకులకు,విద్యార్థులకు పిలుపునిచ్చారు.విద్యార్థుల ర్యాలీ ఉదయం 10-30 గంటలకు కాజులూరు సెంటర్‌లో బంధనపూడి గ్రామ సర్పంచ్ ప్రారంభిస్తారని ఆయన తెలిపారు.

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, H.NO: 38-4-216, Maharani street, Marripalem, Visakhapatnam, Andhrapradesh-530018, Printed by GANTYADA APPARAO, Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS, H.NO: 38-4-216, Maharani street, Marripalem, Visakhapatnam, Andhrapradesh-530018, And Published at Flat No: F5 C/o M.Ramesh kumar,1st Floor, Prasanthi Appt,Sriram Nagar, Station Road, Bhanugudi, Kakinda, East Godavari -533003, Andhra Pradesh, Editor: G.APPARAO, Mobile : 9059465965, RNI : APTEL/2017/73154, e-mail:penpower9@gmail.com

# విజయవాడలో జరుగు ప్రజా హక్కుల ర్యాలీ జయప్రదం చేయండి: బుగతా బంగారు రాజు.





**ఏలేశ్వరం, పెన్ పవర్, అక్టోబర్ 22:** విజయవాడలో మెంబర్ నాలుగో తారీఖున జరిగే ప్రజా హక్కుల ర్యాలీని విజయవంతం చేయాలని సిపిఐ ఎమ్ ఎల్ లిబరషన్ రాష్ట్ర కార్యదర్శి బుగత బంగారు రావు పిలుపునిచ్చారు. స్థానిక లింగంపర్తి రోడ్ ఎన్ కన్వెన్షన్ హాల్లో సిపిఐ ఎంఎల్ లిబరేషన్ జిల్లా కార్యదర్శి ఏగుపాటి అర్జునరావు అధ్యక్షతన మంగళవారం సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా పార్టీ పొలిట్ బ్యూరో సభ్యుడు వి.శంకర్,రాష్ట్ర కార్యదర్శి బుగతా బంగా[్ర]రావు విచ్చేశారు. ఈ సందర్భంగా బుగతా బంగారవు మాట్లాడుతూ డిసెంబర్ 4 తేదీన విజయవాడలో నిర్వహించే ప్రజా హక్కుల ర్యాలీని జయప్రదం చేయాలని ఆయన కోరారు. ఎన్డీఏ ప్రభుత్వం అధికారం చేజిక్కించుకునే వరకు ప్రజలపై కపట ప్రేమ చూపించి, అబద్దాల హామీలతో గద్దెనెక్కారని, జగన్ పాలనపై విసుగు చెందిన ప్రజలు ఎన్డీఏ కూటమికి పట్టం కట్టారన్నారు.కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ అన్నారని అమలు చేయలేదన్నారు. ఒక పింఛన్ పథకం మాత్రమే అమలు చేశారన్నారు. కూటమి ప్రభుత్వం మత రాజకీయాలను చేస్తున్నారని ఈ కూటమి ప్రభుత్వాన్ని గద్దె దింపాలని ఆయన పిలుపునిచ్చారు. పిఠాపురం ఎమ్మెల్యే ఉపముఖ్యమంత్రి అయిన పవన్ కళ్యాణ్ తిరుపతి లడ్డు మీద ఉన్న శ్రద్ధ రాష్ట్రంలో ప్రజా సమస్యలపై లేదన్నారు. ఓటమి ప్రభుత్వం అనుసరిస్తున్న మత చాందస విధానాలు ప్రజాస్వామ్య వ్యవస్థలో కరెక్ట్ కాదన్నారు. ప్రజా సమస్యల పోరాట దిశగా సిపిఐ ఎంఎల్ లిబరేషన్ పార్టీ పోరాటం చేస్తుందని ఆయన అన్నారు.అనంతరం పోలిట్ బ్యూరో సభ్యులు వి.శంకర్ మాట్లాడుతూ దేశంలో బిజెపి ప్రభుత్వం ఘోరమైన పాలనను చేస్తుందని, సామాన్యులపై అధిక రేట్లు పెంచి గుది బండగా మారిందని ఆయన అన్నారు. అంతేకాకుండా రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారం చేతికించుకుని వంద రోజులు దాటిన మహిళలకు ఉచిత బస్సు పథకాన్ని కూడా ప్రవేశ పెట్టలేక పోయిందన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఐఎంఎల్ లిబరేషన్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

# జగ్గంపేట డొక్కా సీతమ్మ క్యాంటీన్ లో అన్నదానం



**జగ్గంపేట, పెన్ పవర్, అక్టోబర్ 22:** జగ్గంపేటలో పాత పోలీస్ స్టేషన్ వద్ద ప్రతీ మంగళవారం జనసేన పార్టీ జగ్గంపేట నియోజకవర్గ ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్ ఆధ్వర్యంలో డొక్కా సీతమ్మ ఉచిత క్యాంటీన్ ను నిర్వహిస్తున్నారు. ఈ మంగళవారం ఈ డొక్కా సీతమ్మ క్యాంటీన్ ద్వారా 400 మందికి అన్నదానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాదారపు వీరబాబు, రామవరం ఎంపీటీసీ దొడ్డా శ్రీను, సురపురెడ్డి నరేష్, మొగిలి గంగాధర్, గంధం శ్రీనివాస్, జనసైనికులు పాల్గొన్నారు.

# ఉచిత కుట్టు శిక్షణ కేంద్రం ఎర్పాటు.

కుట్టు శిక్షణా కేంద్రాన్ని ప్రారంభోత్సవం చేస్తున్న నాయకులు





**టీ నర్సాపురం, పెన్ పవర్, అక్టోబరు22:** గ్రామీణ ప్రాంత మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు తపన ఫౌండేషన్ ఆధ్వర్యంలో కుట్టు శిక్షణా కేంద్రాలు ఏర్పాటు చేయటం అభినందనీయమని శ్రీరామవరం గ్రామాభివృద్ధికి అహర్నిశలు శ్రమించి గ్రామ పెద్దలు కాల్నిడి శ్రీరాములు అన్నారు. మండలంలోని బుచ్చిలేటి గూడెం గ్రామంలో మంగళవారం కుట్టు శిక్షణా కేంద్రాన్ని ఆయన చేతులమీదుగా ప్రారంబోత్సవం చేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ తపన ఫౌండేషన్ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా మహిళలకు స్వయం ఉపాధి కోసం కుట్టు శిక్షణ , పేద విద్యార్థులకు స్కాలర్షిప్ అందించటం, త్రాగునీటి ఎద్దడి ప్రాంతాల్లో ఉచిత మంచినీటి సరఫరా కోసం వాటర్ ట్యాంకుల ఏర్పాటు వంటివి 2008 నుండి తపన ఫౌండేషన్ వ్యవస్థాపకులు గారపాటి సీతారామాంజనేయ చౌదరి ఆధ్వర్యంలో నిర్వహించడం అభినందనీయం అన్నారు.ఫౌండేషన్ ప్రతినిధి గణేష్ మాట్లాడుతూ

గ్రామంలో మూడు నెలల పాటు ఉచితంగా నిర్వహించే కుట్టు శిక్షణ శిబిరాన్ని మహిళలందరు వినియోగించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు జట్ల రాంబాబు, వేగేశ్న సత్రం రాజు, కురుసం రామచంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

# ఉభయగోదావరి జిల్లాల ఎమ్మెల్సీ పట్టభద్రుల ఓటర్ నమోదుపై అవగాహన సదస్సు



**జగ్గంపేట, పెన్ పవర్, అక్టోబర్ 22:** స్థానిక రావులమ్మ నగర్ లోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో కాకినాడ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు జ్యోతుల నవీన్ అధ్యక్షతన ఉభయగోదావరి జిల్లా పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటర్ నమోదుపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఉత్తరాంధ్ర పట్టబద్ధుల ఎమ్మెల్సీ చిరంజీవి రాజు, ఉభయ గోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ కుటమి అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖర్, జనసేన పార్టీ ఇంచార్జి తుమ్మలపల్లి రమేష్ అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ అభ్యర్థి రాజశేఖర్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీలో జడ్పిటిసిగా ఎంపీపీగా పనిచేశానని పార్టీకి విధేయుడుగా పని చేయడంతో పార్టీ గుర్తించి ఎమ్మెల్సీ అభ్యర్థిగా అవకాశం కల్పించిందన్నారు. జనసేన, బిజెపి, టిడిపి కార్యకర్తలు కలిసి పనిచేసి అత్యధిక మెజార్టీతో నన్ను గెలిపించాలని డిగ్రీ పూర్తి చేసిన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించే విధంగా పనిచేయాలని కోరారు. ఎమ్మెల్సీ చిరంజీవి రాజు మాట్లాడుతూ ఈరోజు శాసనసభలో 164 మందితో బలంగా ఉన్న కూటమికి శాసనమండలిలో బలం లేదని ఈరోజు పార్టీ కోసం 30 సంవత్సరాల గా పని చేస్తూ అనేక పదవులను అలంకరించి ఈరోజు పార్టీ అధిష్టానం ఆయనను గుర్తించి ఎమ్మెల్సీ అభ్యర్థిగా ప్రకటించడం జరిగిందన్నారు. మీరందరూ కష్టపడి పనిచేసి రాజశేఖర్ ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా జ్యోతుల నవీన్ మాట్లాడుతూ నా పార్టీ కష్ట కాలంలో ఉన్నప్పుడు నాకు జిల్లా అధ్యక్షుడిగా అవకాశం ఇవ్వడం జిల్లాలోనే కాదు ఇతర జిల్లాల్లో కూడా కార్యక్రమాలు చేసినప్పుడు నియోజవర్గం లో కార్యకర్తలు ఏ విధంగా నాకు అండగా ఉన్నారో అదేవిధంగా నేను జిల్లా అధ్యక్షుడు అయినప్పటి నుండి నాకు అన్ని విధాల సహాయ సహకారాలు అందించిన పేరాబత్తుల రాజశేఖర్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేస్తున్నారని మీరందరూ నేను పోటీ చేస్తే ఏ విధంగా కష్టపడతారో అదే విధంగా కష్టపడి అత్యధిక మెజార్టీతో రాజశేఖర్ ని ఎమ్మెల్సీగా గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ వి ఎస్ అప్పలరాజు, తోట రవి, తోట గాంధీ, మారిశెట్టి భద్రం, చదరం చంటిబాబు, కొత్త కొండబాబు, బిజెపి ఇన్చార్జి దాట్ల కృష్ణ వర్మ, వీరంరెడ్డి కాశిబాబు, కందుల చిట్టిబాబు, అడప భరత్, జంపన సీతారామచంద్ర వర్మ, పైడిపాల సూరిబాబు, పాలకుర్తి ఆదినారాయణ, బస్వ చిన్నబాబు, యర్రంశెట్టి బాబ్జి, సూరపురెడ్డి నరేష్, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అంగన్వాడీ కేంద్రాల్లో మౌలిక వసతులు పై దృష్టి పెట్టాలి

## 15 వ ఆర్థిక సంఘం నిధులను సద్వినియోగం చేసుకోవాలి -కలక్టర్ పి ప్రశాంతి




**రాజమహేంద్రవరం, పెన్ పవర్, అక్టోబర్ 22:** పిల్లలు, కౌమారదశలో ఉన్న బాలికలు, గర్భిణీ స్త్రీలు మరియు పాలిచ్చే తల్లులలో పోషకాహార లోపం యొక్క సవాళ్లను పరిష్కరించడానికి సక్షం అంగన్వాడీ మరియు పోషణ్ 2.0 సమీకృత పోషకాహార మద్దతు కార్యక్రమం అమలు , 15 వ ఆర్థిక సంఘం నిధులతో అంగన్వాడీ కేంద్రాల రూపురేఖలను మెరుగు పరచడంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి పేర్కొన్నారు. మంగళవారం మధ్యాహ్నం స్థానిక కలెక్టరేట్ లో " సక్షం అంగన్వాడీ మరియు పోషణ్ 2.0 - 2024-25 " అమలు చేస్తున్న తీరుపై సమన్వయ శాఖల అధికారులతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ పి ప్రశాంతి మాట్లాడుతూ, అంగన్వాడీ కేంద్రాలలో మెరుగైన వసతుల కల్పన కోసం స్త్రీ శిశు సంక్షేమ శాఖ కు సక్షం పథకం కింద కేంద్ర ప్రభుత్వం నిధులను విడుదల చెయ్యడం జరిగిందన్నారు. 2024-25 సంవత్సరానికి గాను చేపట్టనున్న పనులను అనుసరించి చక్కటి ప్రణాళిక అమలు చేయాలని ఆదేశించారు. ఇందుకోసం ఐ సి డి ఎస్, ఇతర సమన్వయ శాఖలు, ఇంజనీరింగ్ విభాగం అధ్వర్యంలో అందజేసే ప్రతిపాదనలు అందుబాటులో ఉన్న నిధులను సంపూర్ణంగా సద్వినియోగం చేసుకోవాల్సి ఉంటుందన్నారు. ఐ సి డి ఎస్ పిడి కె విజయ కుమారి మాట్లాడుతూ జిల్లాలో 704 అంగన్వాడీ సొంత భవనాలు ఉండగా , 115 కేంద్రాల్లో మరుగుదొడ్లు, 39 త్రాగునీటి వ్యవస్థ ఏర్పాటు చెయ్యాల్సి వుందన్నారు.

టాయిలెట్స్, వాల్ పెయింటింగ్, త్రాగునీటి వ్యవస్థ కోసం నిధులను విడుదల చెయ్యడం జరిగిందని కలెక్టర్ పి ప్రశాంతి తెలిపారు. వాల్ పెయింటింగ్ అనుబంధంగా చేపట్టాల్సిన పెయింట్ పనుల కోసం రూ.19,800, మరుగుదొడ్ల నిర్మాణం చేపట్టడం కోసం 36 వేల రూపాయలను, పోషన్ వాటికాస్ కోసం రూ 10 వేలు కేటాయించడం జరిగిందన్నారు. ఆమేరకు నిధులను ఫలవంతం అయ్యే విధంగా ఐసిడిఎస్, ఇంజనీరింగ్ విభాగాల , డ్వామా , గ్రామ పంచాయతి అధికారులు చర్యలకు ఉపక్రమించాల్సి ఉంటుందన్నారు. మరుగుదొడ్ల నిర్మాణం చేపట్టడం లో ఉపాధిహామీ పథకం మార్గదర్శకాలని అనుసరించాల్సి ఉంటుందన్నారు. వాటితో పాటు గా విద్యుత్ సరఫరా, త్రాగునీరు సరఫరా తదితర అంశాలపై దృష్టి పెట్టాలని పేర్కొన్నారు. ఇందుకోసం 45 రోజుల కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని తెలిపారు. అంగన్వాడీ కేంద్రాలలో త్రాగునీరు సరఫరా కోసం గ్రామ పంచాయతీ ద్వారా పైప్ లైన్లు ద్వారా త్రాగునీటి సరఫరా చేసేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ పి ప్రశాంతి ఆదేశించారు. ఆయా అంగన్వాడీ కేంద్రాల్లో ఆర్ వో ప్లాంట్ ఏర్పాటు చేసి శుద్ధమైన త్రాగునీటినీ చిన్నారులకు అంద చెయ్యాల్సి ఉంటుందఎన్నారు. అంగన్వాడీ కేంద్రాల్లో పోషన్ వాటికాస్ కాంపోనెంట్ కింద యూనిట్ ఖర్చు 10 వేల రూపాయలతో పచ్చని ఆకు కూరలు (8 రకాలు), ఔషధ మొక్కలు/ పండ్ల చెట్లు (5 లేదా 6 చెట్లు) పెంచాల్సి ఉంటుందనీ కలెక్టర్ ప్రశాంతి తెలిపారు. ఈ క్రమంలో వ్యవసాయ శాఖ ఆద్వర్యంలో సాంకేతికత తో కూడిన ప్రతిపాదనలు సిద్ధం చెయ్యాలని ఆదేశించారు. ఆయా అంగన్వాడీ కేంద్రాల్లో మొక్కలు నాటడం, వాటి పరిరక్షణ దిశగా తగిన ప్రతిపాదనలతో రావాలని సూచించారు. ఆయా అంగన్వాడీ కేంద్రాల్లో రైన్ హార్వెస్టింగ్ విధానం ను ఆచరణీయం చేసేలా చొరవ చూపాలని డ్వామా పిడి ప్రతిపాదనలు సిద్ధం చెయ్యాలని ఆదేశించారు. ఈ సమావేశంలో డ్వామా పీడీ ఆర్. నాగ మల్లేశ్వర రావు, ఆర్ డబ్ల్యూ ఎస్ ఎస్ ఈ - బివి గిరి , జిల్లా వ్యవసాయ అధికారి ఎస్ మాధవరావు, ఏపీఈపిడిసియల్ ఎస్ ఈ - కే. తిలక్ కుమార్, ఇన్చార్జి డి వి పి వో ఎమ్. నాగలత, సిడిపివో లు, ఇతర అధికారులు ఇంజినీరింగ్ సహాయకులు పాల్గొన్నారు.

# బాల కార్మిక వ్యవస్థ లేకుండా చూడాలి



జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి

**రాజమహేంద్రవరం, పెన్ పవర్, అక్టోబర్ 22 :** బాల కార్మిక వ్యవస్థ లేకుండా చూడాలని, అందుకోసం క్షేత్ర స్థాయిలో దుర్బలమైన ప్రాంతాలపై మరింతగా అప్రమత్తంగా వ్యవహరించాల్సి ఉంటుందని జిల్లా కలెక్టర్, టాస్క్ ఫోర్స్ కమిటి చైర్మన్ పి ప్రశాంతి ఆదేశించారు. రాజమండ్రి రూరల్ కలెక్టరేట్లో బాలకార్మిక వ్యవస్థ నిర్మూలన కొరకు జిల్లా స్థాయి టాస్క్ ఫోర్స్ కమిటి చైర్మన్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ పి ప్రశాంతి మాట్లాడుతూ ఆర్థిక, సామాజిక నేపథ్యం కారణంగా సమాజంలో నేడు బాల కార్మిక వ్యవస్థ అంతర్లీనంగా ఉందని, బాల కార్మికులు లేకుండా చూడడంలో మరింత జాగృతితో కమిటి సభ్యులు పనితీరు చూపాల్సి ఉందన్నారు. ప్రజలను ఆమేరకు చైతన్యం కలిగించే కార్యక్రమాలు చేపట్టాలన్నారు. సమాజంలో ఎంత జాగృతితో కూడిన కార్యక్రమాలు నిర్వహించినా ఇంకా బాల కార్మిక వ్యవస్థ ఉందన్నారు. ప్రధాన కూడళ్ళలో బిక్షటన, చేపల చెరువులు, హెూటల్స్, జాతీయ రహదారిలోని డాబాలు, కంపెనీల్లో, మెకానిక్ షెడ్స్, ఇటుక బట్టీలు తదితర ప్రాంతాల్లో బాల కార్మికులు పని చేస్తున్నట్లు అనేక సందర్భాల్లో గమనించడం జరిగిందన్నారు. అటువంటి చోట్ల బాల కార్మికులు పునరావృత్తం కాకుండా చూసుకోవాల్సిన బాధ్యత వహించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. పలు సందర్భాల్లో గుర్తించిన దుర్బలమైన ప్రాంతాల్లో సిసి కెమెరాలు ఏర్పాటు చెయ్యాలని సంబంధిత యాజమాన్యాలకు ఆదేశాలు జారీ చేయాలన్నారు. నిబంధనలు పాటించని వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించి, తగిన విజిలెన్స్ చేపట్టాల్సి ఉందన్నారు. బాల కార్మికులును గుర్తించిన సమయంలో ఆయా రోజుల్లో కమిటీ సభ్యులు సమావేశమై భవిష్యత్ కార్యాచరణ ప్రణాళిక పై దృష్టి పెట్టాలని పేర్కొన్నారు. పిల్లల రక్షణ కమిటీ అధ్వర్యంలో వైద్య అధికారుల సమక్షంలో వైద్య పరీక్షలు చేయించాలని పేర్కొన్నారు. ఇప్పటికే పోలీసుల ఆధ్వర్యంలో ప్రధాన కూడళు ఇతర ప్రధాన ప్రాంతాలలో సిసి కెమెరాలు ఏర్పాటు చేసి భద్రత కోసం నిఘా పెట్టడం జరిగిందని, అటువంటి సందర్భాల్లో బాల కార్మికులు ఉండడం తమ దృష్టికి రావడం జరిగిందన్నారు. వాటి వివరాలు పోలీసులు అందచేస్తారని, ఆయా ప్రాంతాలలో ప్రత్యేక తనిఖీలు తరచుగా నిర్వహించాల్సి ఉంటుందన్నారు. విజిలెన్స్ సాధారణ తనిఖీలా కాకుండా ఫలవంతంగా ఉండాలనీ కలెక్టర్ పి ప్రశాంతి తెలియ చేశారు. 14 ఏళ్లు వయస్సు నిండని బాల కార్మికులు వివిధ పని చేస్తున్నట్లు గానీ భిక్షాటన చేస్తునట్లు గానీ ప్రజల దృష్టికి వొస్తే వెంటనే జిల్లా యంత్రాంగం దృష్టికి తీసుకుని రావాల్సి ఉందనీ జిల్లా కార్మిక శాఖ సహాయ లేబర్ కమిషనర్ బిఎస్ఎమ్ వలి తెలిపారు. ఇందుకోసం 94925 55064 , 949255 55065 , 94925 55066 , 94925 55067 నంబర్లకు ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలని కోరారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యత పాటించడం జరుగుతుందని తెలియ చేశారు. సమన్వయ కర్త, సహాయ కార్మిక కమిషనర్ బి.ఎస్.ఎం.వల్లి, శిశు సంక్షేమ కమిటీ చైర్మన్ పి. సూర్య ప్రభావతు, ఆర్ఎంసి డిప్యూటీ కమిషనర్ ఎస్వి రమణ, డిప్యూటీ డిఎంహెచ్ఓ డా జె సంధ్య, ఎస్ఎస్ఎ అధికారి డి.ఎస్తేర్ రాణి, జిల్లా ప్రొబేషనరీ అధికారి జె.ప్రసాద్, డిఎల్ఎస్ఎ ప్రతినిధి బి.వీర్రాజు, ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్, కుం.జి.స్వాతి, ఎస్ఐ ఎల్ కనక రాజు, సహాయ కార్మిక అధికారులు ఇతర కమిటి సభ్యులు పాల్గొన్నారు.

# ప్రతి కుటుంబానికి 100 రోజుల పని దినాలు కల్పించాలి కలెక్టర్ నాగరాణి

**పోడూరు, పెన్ పవర్, అక్టోబర్ -22:** ప్రతి కుటుంబానికి వంద రోజులు పని దినాలు కల్పించాలని జిల్లా కలెక్టర్ సిహెచ్ నాగరాణి అన్నారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్ వశిష్ట కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా కలెక్టర్ నాగరాణి ఉపాధి హామీ పనులపై డ్వామా అధికారులు, ఎంపీడీవోలతో సమావేశమై సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ నాగరాణి మాట్లాడుతూ. జిల్లాలో 2024-25 ఆర్థిక సంవత్సరానికి 42 లక్షల పని దినాలు కల్పన లక్ష్యంకాగా నేటి వరకు 30,48,005 పని దినాలను కల్పించి 72.57 శాతంతో రాష్ట్రంలో ఎనిమిదవ స్థానంలో నిలిచామన్నారు. ఈ ఆర్థిక సంవత్సరంలో 42 లక్షల పని దినాలు లక్ష్యాన్ని 76 లక్షలుగా నిర్దేశించుకుని పూర్తి చేయాలని ఆదేశించారు. జిల్లాలో అత్యధికంగా పాలకొల్లు మండలంలో 91.94 శాతం పని దినాలను కల్పించగా, అత్యల్పంగా వీరవాసరం మండలంలో 64.76 శాతం పని దినాలను కల్పించడం జరిగిందన్నారు. పని దినాల కల్పనలో వెనుకబడిన మండలాలు మరింత శ్రద్ధ వహించాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలిపారు. పేదవర్గాలకు మరింత పని దినాలు కల్పన ద్వారా ఇతర దేశాలకు వలసలను నిరోధించవచ్చని, ఈ విధంగా ఆలోచన చేసి ఎక్కువ పని దినాలను కల్పించాలని సూచించారు. కొబ్బరి చెట్టులు, మామిడి చెట్లు చుట్టూ ట్రెంచ్ (గాడి త్రవ్వ కం) పనులను ఉపాధి కూలీల ద్వారా చేపట్టాలన్నారు. రైతులు ఈ అవకాశాన్ని చేసుకోవాలని తెలిపారు. ప్రతి కుటుంబానికి వంద రోజుల ఉపాధి లక్ష్యాన్ని ఎట్టి పరిస్థితుల్లో పూర్తి చేయాలని ఆదేశించారు. డిసిసి, ఎంసీసీ పనులు పెండెన్సీ ఎక్కువగా ఉందని వీటిని ఇంజనీరింగ్ అధికారులు త్వరితగతిన ముగించాలని ఆదేశించారు. ఒకవేళ కోర్టు కేసులు ఉంటే కోర్టు డబ్ల్యూ పి నెంబర్, అలాగే నగదు పెండింగ్ ఉంటే ఎఫ్టీఓ నెంబరు, సాంకేతిక సమస్యలు ఉంటే అవన్నీ రిమార్క్స్ కాలంలో పొందుపరిచి డ్వామా పిడికి సమర్పించాలన్నారు. గత ఆర్థిక సంవత్సరాల్లో చేపట్టిన పనులు పూర్తిచేసేలా క్లోజర్ ఆఫ్ వర్క్స్ పై దృష్టి సారించాలన్నారు. జిల్లాలో మంజూరైన 850 పశువుల షెడ్లకు రూపొందించి ప్రతిపాదనలను వెంటనే సమర్పించాలన్నారు. జాబ్ కార్డుల అప్డేషన్ ప్రక్రియను ప్రత్యేక శ్రద్ధ తీసుకొని పూర్తి చేయాలన్నారు. ఈ ఆర్థిక సంవత్సరంలో ఉద్యానవన పంటల సాగుకు 15 మండలాల్లో 200 ఎకరాలలో ప్లాంటేషన్ చేపట్టాల్సి ఉండగా, 158 ఎకరాల్లో ప్లాంటేషన్ పూర్తి చేయడం జరిగింది అన్నారు. జిల్లాలో రైతులు వరదలు, అధిక వర్షాలు కారణంగా చాలా ఇబ్బందులను ఎదుర్కొన్నారని, వీటంతటికి కారణం డ్రెయిన్స్, కెనాల్సు, పంట బోదులు ఎక్కువగా కూడుకుపోవడంతో పంట పొలాలు ముంపు బారిన పడటం జరిగిందన్నారు. దీని దృష్టిలో ఉంచుకొని సాగుకు ఇబ్బంది లేని విధంగా పంట బోదులు పనులను పెద్ద ఎత్తున చేపట్టే ఉపాధిని కల్పించడంతోపాటు, సాగునీరు సాఫీగా పారేలా చూడాలని ఆదేశించారు. పుంతరోడ్లను కూడా ఉపాధి హామీ పనుల్లో పెద్ద ఎత్తున చేపట్టాలన్నారు. దినసరి కూలీ సగటున రూ.285 లకు తగ్గకుండా చూడాలని ఆదేశించారు. కార్యక్రమంలో డ్వామా పిడి డా.కె.సిహెచ్ అప్పారావు, జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి కె.మురళీకృష్ణ, జిల్లా ఆర్డబ్ల్యూఎస్ అధికారి బి వి వి నాగేశ్వరరావు, జిల్లా పంచాయతీ రాజ్ శాఖ అధికారి కె. ఎస్ ఎస్ శ్రీనివాస్ రావు, జిల్లా అడిషనల్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ పి శ్యాంసుందర్, ఏపిడిలు పి.సుజాత ఎ వి.ప్రసాద్, ఎపిఒసిబి జె.కనకదుర్గ, ఎం పి డి వోలు ఎన్ ఆర్ జి ఎస్ ఏపిఒలు, ఈసిలు, డి టీ లు, పాల్గొన్నారు.



# అభివృద్ధి బిజెపి కే సాధ్యం.



● మండపేట లో సభ్యత్వాలు.

**మండపేట. పెన్ పవర్.అక్టోబర్ 22:** అభివృద్ధి కేవలం బిజెపి కి మాత్రమే సాధ్యమని బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు కోన సత్యనారాయణ తెలిపారు. మండపేట లో బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమం లో ఆయన పాల్గొన్నారు. మండపేట 98 వ పోలింగ్ కేంద్రం లో మున్సిపల్ కార్యలయం వద్ద మంగళవారం తాపీ మేస్త్రిలకు ఆన్ లైన్ సభ్యత్వాలు నమోదు చేసారు. సందక వీరవెంకట సత్యనారాయణ అద్యక్షతన నియోజకవర్గ కన్వీనర్ కోటిపల్లి సాయిరాం ఆద్వర్యంలో సభ్యత్వాలు విస్తృతం గా చేపట్టారు. జిల్లా సభ్యత్వ ప్రముఖ్ కో కన్వీనర్ కోన సత్యనారాయణ మాట్లాడుతూ రాష్ట్ర అద్యక్షురాలు పురందేశ్వరి పిలుపు మేరకు జిల్లా అద్యక్షులు యాళ్ల దొరబాబు సూచనలతో జిల్లాలో సబ్యత్వాలు జోరందుకున్నాయని తెలిపారు. మోదీ పేదలకోసం అనేక సంక్షేమ పధకాలు పెట్టారని పేర్కొన్నారు. రాష్ట్రభివృద్ధికి వేలకోట్ల రూపాయిలు ఇచ్చారని పేర్కొన్నారు .వాటి ద్వారా రాష్ట్రంలో పల్లెలు నుండి పట్టణాలు అభివృద్ధి దిశగా పరుగులు పెడుతున్నాయని కోన తెలిపారు.



# ఆధార్ కార్డ్ లేదని ఫిర్యాదులు వస్తే చర్యలు తప్పవు: కలెక్టర్ నాగరాణి

**పోడూరు, పెన్ పవర్, అక్టోబర్ -22:** ఆధార్ కార్డు లేదని ఫిర్యాదులు వస్తే సంబంధిత అధికారుల పై చర్యలు తప్పవు అని జిల్లా కలెక్టర్ సిహెచ్ నాగరాణి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో ఏర్పాటుచేసిన ఆధార్ సవరణ ప్రత్యేక మొబైల్ క్యాంపులను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని, ఆధార్ లేని ఎరుకుల, యానాది కుటుంబాలు ఒక్కటి కూడా ఉండకూడదని తహసిల్దార్లను ఆదేశించారు. అక్టోబర్ 22 నుండి 25 వరకు ఆధార్ ప్రత్యేక మొబైల్ క్యాంపులను జిల్లాలో నిర్వహించడం జరుగుతుందన్నారు. జిల్లాలో నిర్దేశించిన షెడ్యూల్ ప్రకారం సచివాలయములు, పాఠశాలలు, కళాశాలల, అంగన్వాడి ప్రాంగణములలో ప్రత్యేక మొబైల్ ఆధార్ క్యాంపులను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఆధార్ సవరణ కార్యక్రమంలో భాగంగా కొత్తగా ఆధార్ నమోదు, ఐదు నుండి 15 సంవత్సరాల వయసు కలిగిన వారికి మరియు 15 నుండి 17 సంవత్సరాల వయసు కలిగిన వారికి తప్పనిసరిగా బయోమెట్రిక్ అప్డేషన్, డెమోగ్రాఫిక్ అప్డేట్, బయోమెట్రిక్ అప్డేట్, అలాగే డాక్యుమెంట్ అప్డేట్ సర్వీస్ (ఆధార్ పొంది పది సంవత్సరాలు అయిన ప్రతి ఒక్క పౌరునికి చేయవలసి ఉంది) వంటి సేవలను ఈ ప్రత్యేక క్యాంపుల ద్వారా పొందవచ్చు అన్నారు. జిల్లాలో మొత్తం 88 ఆధార్ కేంద్రాలలో ప్రత్యేక ఆధార్ క్యాంపులు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఏదైనా ఆధార్ సమాచారం కోసం స్థానిక సచివాలయాలను సంప్రదించాలని తెలిపారు. జిల్లాలోని ఎరుకుల, యానాది కుటుంబాలకు ఆధారం కల్పించడంలో తహసీల్దార్లు ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆదేశించారు. క్యాంపులు ముగిసిన అనంతరం ఆయా కుటుంబాలలో ఆధార్ లేదు అని నా దృష్టికి వస్తే సంబంధిత అధికారిపై చర్యలు ఉంటాయని తెలిపారు.

# అర్హులైన నిరుపేదలకు ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలి



**జగ్గంపేట, పెన్ పవర్, అక్టోబర్ 22:** నియోజకవర్గ కేంద్రం జగ్గంపేట లో ఇల్లు లేని నిరుపేదలు స్థానిక కాపు కళ్యాణ్ మండపం సమీపంలో ఆంధ్రప్రదేశ్ రైతు కూలీ సంఘం ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సుమారు 300 మంది తో సమావేశం నిర్వహించారు. అనంతరం అర్హులైన నిరుపేదలకు ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని డిమాండ్ చేస్తూ ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా ఏపీ ఆర్ సి ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కర్నాకుల వీరాంజనేయులు మాట్లాడుతూ జగ్గంపేటలో ఉండడానికి ఇల్లు లేక అనేకమంది ఇబ్బంది పడుతున్నారన్నారు. శ్రమజీవులు, కష్టజీవులు కష్టపడి తెచ్చుకున్న రోజు కూలి ఇంటి అద్దెలకే సరిపోక మరోపక్క పెరిగిన నిత్యవసర సరుకుల అధిక ధరలతో సతమతం అవుతుంటే ఇంటి హద్దులు కట్టుకోలేక ఆధిక వడ్డీలకి ప్రైవేటు అప్పులు చేస్తూ అప్పులు ఊబిలో కూరుకుపోతున్నారన్నారు. గత ప్రభుత్వంలో జగనన్న కాలనీలో నాయకులకు సంబంధించిన వారికే కేటాయించుకున్నారు తప్ప నిజమైన అర్హులకు ఇళ్ల స్థలాలు ఇవ్వలేదని ఆరోపించారు. జగనన్న కాలనీ పై సమగ్ర విచారణ జరిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీ ఆర్ సి ఎస్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు వల్లూరి రాజబాబు, జిల్లా సహాయ కార్యదర్శి కడితి సతీష్, ఏఐఎఫ్టియు ఉమ్మడి జిల్లా అధ్యక్షులు కుంచె అంజిబాబు, సురేష్, పోరాట కమిటీ నాయకులు నాగమణి, నక్క దేవి, రాజు, వరలక్ష్మి, సుబ్రహ్మణ్యం, గొర్రెల రమణ, అప్పలరాజు, సూర్యవతి, శ్రీనాద్ తదితరులు పాల్గొన్నారు.

# గంగ వరంలో భారీ వర్షం స్తంభించినరవాణ



**గంగవరం, పెన్ పవర్, అక్టోబర్ 22** :గంగవరంలో మంగళవారం మధ్యాహ్నం ఉరుములు మెరుపులతో లతో భారీ వర్షం కురిసింది. దీంతో జాతీయ రహదారిలో ని రంపచోడవరం రహదారిలో నీ గ్రామ శివారులో నిర్మిస్తున్న బ్రిడ్జి వద్ద ఏర్పాటుచేసిన తాత్కాలిక రహదారి కొండ వాగు ఉధృతికి కొట్టుకపోవడంతో ఈ రహదారిలో రవాణా స్తంభించింది .అలాగే మండలంలోని పలుకొండ వాగులు ఉధృతంగా ప్రవహించడంతో ప్రజల తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు.

# అమరవీరుల త్యాగాలు ప్రతి విద్యార్థి తెలుసుకోవాలి.

పోలీస్ అమరవీరుల వీడియోలు తిలకిస్తున్న విద్యార్థులు





**టి నరసాపురం, పెన్ పవర్, అక్టోబరు 22:** పోలీస్ అమరవీరుల త్యాగాలను ప్రతి విద్యార్థి తెలుసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని టి నరసాపురం సబ్ ఇన్స్పెక్టర్ జయబాబు అన్నారు. పోలీస్ సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా మంగళవారం టి నరసాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు బలిమెల ఘటన, మేజర్ సందీప్ ఉన్ని కృష్ణన్,నంద్యాల పిసి సురేంద్ర దారుణ హత్య,ముఖ్యమంత్రి ప్రసంగం వంటి అనేకవీడియోలను విద్యార్థులు తిలకించే ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంటే ఏ ఎస్ ఐ జయకుమార్ తదితరులు పాల్గొన్నారు .

# ఆదివాసీ గిరిజనుల హక్కుల కోసం పోరాడిన- కొమరం భీమ్

కొమరం భీమ్ కు నివాళులర్పిస్తున్న ఆదివాసులు



**టి. నరసాపురం, పెన్ పవర్, అక్టోబర్ 22 :** ఆదివాసీ గిరిజన హక్కులు కోసం పోరాడిన కొమరం భీం ఆశయాలను కొనసాగిస్తామని మండలంలోని మర్రిగూడెం పంచాయితీ గిరిజన పెద్దలు అన్నారు. కొమరం భీం జయంతిని పురస్కరించుకుని మంగళవారం మర్రిగూడెంలో పంచాయితీ పెద్దలంతా జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కొమరం భీం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆదివాసీ గిరిజన జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆదివాసీల జీవితాల్లో వెలుగులు నింపేందుకు గిరిజన హక్కులు కాపాడేందుకు జల్ జంగిల్ జమేల్ నినాదంతో కొమరం భీం పోరాడారన్నారు. ఈ సందర్భంగా పంచాయితీ గిరిజన పెద్దలందరూ కలిసి మర్రిగూడెంను మద్యం రహిత పంచాయితీ గా తీర్మానించారు. పంచాయతీల్లో ఎటువంటి మద్యం షాపులు, సారా వంటి విక్రయాలు తయారీలు చేపట్టకూడదని ఎవరైనా విక్రయాలు చేస్తే పోలీసులకు పిర్యాదు చేసి చట్టపరమైన చర్యలు చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ గిరిజన పెద్దలు పొట్టా రామారావు, కురసం నిరీక్షణరావు, కుంజా లోకేష్, పూనెం ఆదిత్య, నాగేశ్వరరావు, కుంజా వీరాస్వామి, తుట్టి చిన్న నాగేశ్వరరావు, గొంది ప్రసాద్, మడకం వెంకటేశ్వరరావు, ఆళ్ళ పోలయ్య తదితరులు పాల్గొన్నారు.

# అస్పోగో కంపెనీ సమస్యను డిప్యూటీ సీఎం దృష్టికి తీసుకు వెళ్తా

● జనసేన ఇంచార్జ్ తుమ్మలపల్లి



**జగ్గంపేట(గోకవరం), పెన్ పవర్, అక్టోబర్ 22:** గోకవరం మండలం గుమ్మల్లదొడ్డి గ్రామంలో ఉన్నటువంటి అసాగో ఫ్యాక్టరీ నుండి వచ్చే కాలుష్యం కారణంగా బాధిత గ్రామాలు చేస్తున్న ఆందోళనకు స్పందించిన జగ్గంపేట జనసేన ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్ మంగళవారం గుమ్మల దొడ్డిలో ఉన్న అసాగో ఫ్యాక్టరీని పరిశీలించి యాజమాన్యంతో చర్చలు జరిపారు. ఈ సందర్భంగా తుమ్మలపల్లి రమేష్ మీడియాతో మాట్లాడుతూ అస్సాగో ఫ్యాక్టరీ నుంచి వెలువడుతున్న కాలుష్యం కారణంగా గత కొన్ని రోజుల నుంచి చుట్టుపక్కల ఐదు గ్రామాలు చేస్తున్న పోరాటాలు నా దృష్టికి వచ్చాయని అందుకే ఫ్యాక్టరీని సందర్శించి యాజమాన్యంతో చర్చించానన్నారు. ఫ్యాక్టరీ నుంచి వచ్చే కాలుష్యం కారణంగా చుట్టుపక్కల గ్రామాల్లో ఉన్న ప్రజలు అనేక అనారోగ్య సమస్యలకు లోనవుతున్నారని, వెంటనే యాజమాన్యం వీటి మీద స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. యాజమాన్యం పది రోజుల సమయం అడిగారని కానీ అక్కడ ఉన్న పరిస్థితులు దృష్ట్యా ఈ యొక్క సమస్యను వెంటనే పరిష్కారమయ్యే విధంగా ఫ్యాక్టరీలో కాలుష్యాన్ని తగ్గించే యంత్రాలు ఏర్పాటు చేసి ప్రజలకు న్యాయం చేయాలన్నారు. అలాగే ఈ పది రోజులలో ఈ ఐదు గ్రామాలలో ఉన్నటువంటి ప్రజల బాగోగులు చూసుకునే బాధ్యత కంపెనీ యాజమాన్యం తీసుకోవాలని, ప్రజలకు ఏమైనా జరిగితే యాజమాన్యం సంపూర్ణ బాధ్యత వహించాలని తెలియచేసారు. అలాగే కంపెనీ వారు మెడికల్ క్యాంపులు ఈ ఐదు గ్రామాలలో ఏర్పాటు చేసి ప్రజలకు భరోసా కల్పించాలని కోరారు. చెప్పిన సమయంలోపు ఈ సమస్య పరిష్కారం అవ్వకపోతే ఈ విషయాన్ని ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని రమేష్ తెలియజేశారు.

# బాణసంచా విక్రయాలకు లైసెన్సులు తప్పనిసరి: తహసిల్దార్ ఫాజిల్



**పోడూరు, పెన్ పవర్, అక్టోబర్ - 22:**దీపావళి బాణసంచా మందులు విక్రయించేందుకు తాత్కాలిక లైసెన్సులు తప్పనిసరిగా పొందాలని పోడూరు తహసిల్దార్ సయ్యద్ మౌలానా ఫాజిల్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. దీపావళి పండుగ నేపథ్యంలో మందులు విక్రయించే చిల్లర వ్యాపారస్తులు తాత్కాలిక లైసెన్సులు పొందాలన్నారు. లైసెన్సు పొందేందుకు నిర్ణీత సమయానికి గాను ప్రభుత్వానికి చాలానా చెల్లించి తహసిల్దార్ కార్యాలయం ద్వారా నర్సాపురం రెవెన్యూ డివిజనల్ అధికారి (ఆర్టీవో) వారికి దరఖాస్తు చేసుకుని పొందాలన్నారు. లైసెన్స్ పొందకుండా బాణసంచా ముందులు విక్రయిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# డ్రంక్ అండ్ డ్రైవ్ లో ఐదుగురికి జరిమానా, నలుగురికి జైలు శిక్ష

**జగ్గంపేట, పెన్ పవర్, అక్టోబర్ 22:** జగ్గంపేట, గండేపల్లి పోలీస్ స్టేషన్ల పరిధిలో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు విస్తృతంగా చేపడుతున్నారు. దీనిలో భాగంగా జగ్గంపేటలో ఒకరు మరియు గండేపల్లిలో ఎనిమిది మంది పట్టుబడ్డారు. వారిపై కేసులు నమోదు చేశారు. వారిని మంగళవారం పెద్దాపురం కోర్టులో హాజరు పరచగా మేజిస్ట్రేట్ జి.కృష్ణ శేషచార్య ఐదుగురు వ్యక్తులకు ఒక్కొక్కరికి రూ.10 వేల చొప్పున 50 వేలు జరిమానా విధించారు. మరో నలుగురికి రెండు రోజుల పాటు జైలు శిక్ష, అలాగే జగ్గంపేట బహిరంగ ప్రాంతంలో మద్యం తాగిన ఇద్దరికి రూ. 600 జరిమానా విధించినట్లు జగ్గంపేట సీఐ వై ఆర్ కె శ్రీనివాస్ తెలిపారు. మద్యం సేవించి వాహనాలు నడుపుతూ పట్టుబడిన వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని సీఐ హెచ్చరించారు.

# సారా బట్టి పై దాడి

200 లీటర్ల బెల్లపు ఊట ధ్వంసం





**గంగవరం, పెన్ పవర్, అక్టోబర్ 22:**మండలంలోని పాత రామవరం గ్రామ శివారులో నిర్వహిస్తున్న సారా బట్టి పై దాడి చేసి 200 లీటర్ల బెల్లపుఉట్టను చేసి, 10 లీటర్ల సారాను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై డి. భూషణం తెలిపారు. పాత రామవరం గ్రామం సమీపంలోని రిజర్వ్ ఫారెస్ట్ ప్రాంతంలో పాతర అరవాలు రాజు అనే వ్యక్తి సారా బట్టి నిర్వహిస్తున్నట్లు సమాచారం రావడంతో తన సిబ్బందితో దాడి చేసి అతని అదుపులోకి తీసుకున్నట్లు ఎస్సైతెలిపారు.కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# రాష్ట్రానికి సేవ చేసే అవకాశం ఆ భగవంతుడు వేగుళ్ళకు ప్రసాదించాలి.

**౧-తమ మొక్కు నెరవేరాలని అన్నవరం పాదయాత్ర.**

**మండపేట.పెన్ పవర్. అక్టోబర్ 22:**మండపేట నియోజకవర్గ అభివృద్ది కొరకు పాటుబడుతున్న ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు గారి సేవలు రాష్ట్ర వ్యాప్తంగా కూడా అందించే అవకాశం ఆ భగవంతుడు వేగుళ్ళకు ప్రసాదించాలని కపిలేశ్వరపురం మండలం, వాకతిప్ప గ్రామానికి చెందిన శ్రీ అల్లూరి రామకృష్ణ చౌదరి, చెల్లూరు టీడీపీ గ్రామశాఖ అధ్యక్షులు చంద్రు రాజు, రాయవరం గ్రామ టీడీపీ నాయకులు ఉండవల్లి రాంబాబు లు అన్నవరం శ్రీ సత్యన్నారాయణ స్వామికి మొక్కుకుని మంగళవారం పాదయాత్రగా బయలుదేరారు. తొలుత మండపేట వేగుళ్ళ వీర్రాజు సెంటర్ (కలువపువ్వు సెంటర్) నందు శ్రీ వేంకటేశ్వరస్వామి మరియు శ్రీ ఆంజనేయస్వామి గుడిలో రామకృష్ణ చౌదరి, చంద్రు రాజు, ఉండవల్లి రాంబాబు లతో కలసి ఎమ్మెల్యే వేగుళ్ళ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఈ యాత్రను ఎమ్మెల్యే వేగుళ్ల ప్రారంభించారు. 4 రోజులపాటు సాగే యాత్రలో ఎటువంటి ఆటంకాలు కలగకూడదని ఎమ్మెల్యే ఆ భగవంతున్ని ప్రార్ధించారు.

ఈ సంధర్బంగా అల్లూరి రామకృష్ణ చౌదరి మాట్లాడుతూ ఎన్నికల ముందు రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావాలని, మండపేట ఎమ్మెల్యే గా వేగుళ్ళ జోగేశ్వరరావు గారు నాల్గవసారి ఘనవిజయం సాధించాలని మొక్కుకున్న మొక్కు నెరవేరటంతో మొదటి సంకల్ప యాత్ర ది.19-07-2024వ తేదీన మండపేట నుండి తిరుమల కు పాదయాత్ర మొదలుపెట్టి 18 రోజులు అనంతరం అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడైన తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామి ని దర్శించుకోవటం జరిగిందన్నారు.

అనంతరం ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు గారు నియోజకవర్గ అభివృద్ధి కోసం రాత్రింబవళ్ళు కృషి చేస్తూ ప్రణాళిక బద్దంగా ముందుకు సాగుతున్న సంధర్భంలో ఆ అమ్మలగన్న అమ్మ విజయవాడ కనక దుర్గమ్మ ఆయనకు ఆరోగ్యం, ఆయుస్సు, ఐశ్వర్యం ప్రసాదించాలని కోరుకుంటూ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పువ్వుల చిట్టిబాబు గారితో కలసి రెండవ సంకల్ప యాత్ర ది.07-10-2024వ తేదీన మండపేట నుండి విజయవాడ మొదలుపెట్టి 5 రోజులు పాదయాత్ర చేసి ఆ కనక దుర్గమ్మ ను దర్శించుకోవటం జరిగిందన్నారు.



అదేవిధంగా నియోజకవర్గ అభివృద్ధి కొరకు పాటుబడుతున్న ఎమ్మెల్యే వేగుళ్ళ సేవలు రాష్ట్ర వ్యాప్తంగా కూడా అందించే అవకాశం ఆయనకు కల్పించాలని మనసా వాచా కోరుకుంటూ మూడవ సంకల్ప యాత్ర గా మంగళవారం మండపేట నుండి అన్నవరం శ్రీ సత్యన్నారాయణ స్వామి సన్నిధికి చెల్లూరు టీడీపీ గ్రామపార్టీ అధ్యక్షులు చంద్రు రాజు గారు, రాయవరం టీడీపీ నాయకులు ఉండవల్లి రాంబాబు గార్లతో కలసి పాదయాత్ర గా అన్నవరం శ్రీ సత్యనారాయణ స్వామి వారి దర్శనానికై బయలుదేరుతున్నామని రామకృష్ణ చౌదరి అన్నారు. ఈ కార్యక్రమంలో కపిలేశ్వరపురం మండల అధ్యక్షులు ముత్యాల వెంకట్రావు, బీజేపీ నాయకులు కోన సత్యనారాయణ, టీడీపీ నాయకులు నూని ఏసుబాబు, మార్ని రామకృష్ణ, కర్రి తాతరావు, వాకతిప్ప ఎంపిటిసి ప్రసన్న కుమార్, తదితర్లు పాల్గొన్నారు.

# నీటి సంఘాల ఎన్నికల షెడ్యూల్ విడుదల: కలెక్టర్ నాగరాణి



**పోడూరు పెన్ పవర్ అక్టోబర్ 24:**నీటి సంఘాల ఎన్నికల షెడ్యూల్ విడుదల ప్రక్రియ ప్రారంభమైందని జిల్లా కలెక్టర్ సిహెచ్. నాగరాణి తెలిపారు.నీటి వినియోగదారుల సంఘాల ఎన్నికల నిర్వహణకు సోమవారం షెడ్యూల్‌ను ప్రకటించి, గెజిట్ నోటిఫికేషన్ ప్రచురణ పంపడం జరిగిందన్నారు. ఎన్నికల ప్రక్రియ అక్టోబర్ 21తో ప్రారంభమై నవంబర్ 29 తో ముగుస్తుందన్నారు. ఆయా మండలాలకు సంబంధించి తహసీల్దార్లను, జల వనరుల శాఖ ఏఈలను ఆథరైజ్డ్ అధికారులుగా నియమించడం జరిగిందన్నారు. ఆయకట్టు సర్వే నంబర్ల వారీగా ఓటర్ల జాబితాలను సిద్ధం చేసామన్నారు.జిల్లాలో మొత్తం 112 నీటి వినియోగదారుల సంఘాలకు నోటిఫికేషన్ విడుదల చేయగా, వీటిలో మేజర్ ఇరిగేషన్ పరిధిలో 98, మైనర్ ఇరిగేషన్ పరిధిలో 14 సంఘాలు ఉన్నాయన్నారు.అక్టోబర్ 22 నుండి 31 వరకు జలవనరుల శాఖ అధీకృత అధికారి ద్వారా ప్రాదేశిక నియోజకవర్గాల వారిగా జాబితా సిద్ధంచెసి, అక్టోబర్ 31 న ప్రాదేశిక నియోజకవర్గాలను ప్రకటించడం జరుగుతుందన్నారు. నవంబరు ఒకటి, రెండు తేదీల్లో అభ్యంతరాలు ప్రకటన, అక్టోబర్ మూడో తేదీన అభ్యంతరాలు పరిష్కారం, అనంతరం మూడో తేదీనే ప్రాదేశిక నియోజకవర్గాల తుది ప్రకటన చేయడం జరుగుతుందని తెలిపారు. నవంబర్ 3న నీటి పంపిణీ సంఘాలకు, ప్రాజెక్ట్ కమిటీలకు నోటిఫికేషన్ విడుదల చేయడం జరుగుతుందని తెలిపారు. నవంబర్ 6 నుండి 10వ తేదీ వరకు భూ యజమానుల జాబితా, ఓటర్ల జాబితాను ఆథరైజ్డ్ రెవెన్యూ అధికారుల ద్వారా తయారు చేయడం జరుగుతుందన్నారు. నవంబర్ 11, 12 తేదీల్లో ఓటర్ల జాబితా పై అభ్యంతరాలు, 13వ తేదీన అభ్యంతరాల పరిష్కారం, అదే రోజు ప్రాదేశిక నియోజకవర్గాల వారీగా తుది ఓటర్ల జాబితా ప్రకటించడం జరుగుతుందని తెలిపారు. తుది ఓటర్ల తుది జాబితాపై అభ్యంతరాలను నవంబర్ 14, 15 తేదీల్లో సంబంధిత డివిజనల్ రెవిన్యూ అధికారులకు సమర్పించాల్సి ఉంటుందని, నవంబర్ 16, 17 తేదీలలో అభ్యంతరాల పరిష్కారం ఉంటుందన్నారు. ఇంకా అభ్యంతరాలు ఉంటే కడా కమిషనర్ పరిధిలో నవంబర్ 18 నుండి 20 తేదీల మధ్య అభ్యంతరాల పరిష్కారం చేయడం జరుగుతుంది అన్నారు.నవంబర్ 20వ తేదీన నీటి వినియోగదారుల సంఘాలకు, నీటి పంపిణీ కమిటీలకు, ప్రాజెక్టు కమిటీలకు ఎన్నికల నోటిఫికేషన్ జారీ చేయడం జరుగుతుందన్నారు. నవంబరు 21 నుండి 23 తేదీల మధ్య అన్ని నీటి వినియోగదారుల సంఘాల్లోని సభ్యులు అధ్యక్ష, ఉపాధ్యక్షులను ఎన్నుకుంటారు. నవంబరు 24 నుండి 26 తేదీల మధ్య నీటి పంపిణీ సంఘాలకు, నవంబర్ 27 నుండి 29 తేదీల మధ్య ప్రాజెక్టు కమిటీలకు ఎన్నికలు జరుగుతాయని జిల్లా కలెక్టర్ తెలిపారు.

# సర్వే సమస్యల పరిష్కారానికి రీ సర్వే గ్రామసభలు: తహసిల్దార్ సయ్యద్

రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో కవిటంలో రీ సర్వే గ్రామసభ





**పోడూరు, పెన్ పవర్, అక్టోబర్ -22:** సర్వే సమస్యల పరిష్కారానికి భూ రీ సర్వేలను ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా గ్రామసభలను నిర్వహిస్తోందని పోడూరు తహసీల్దార్ సయ్యద్ మౌలానా ఫాజిల్ అన్నారు. రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో కమిటీ సచివాలయం వద్ద మంగళవారం సర్పంచి సిహెచ్ పూర్ణిమ అధ్యక్షతన గ్రామసభ నిర్వహించారు. ఈ సభలో వివిధ సమస్యలపై 20 మంది రైతుల నుంచి దరఖాస్తులను స్వీకరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్వే నెంబర్లు, పేర్లలో తప్పులు, భూమి విస్తీర్ణంలో తేడాలు తదితర సమస్యలతో రైతులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. రైతు సమస్యలను ప్రభుత్వం దృష్టికి గ్రామసభల ద్వారా సరిచేసుకునే అవకాశాన్ని కల్పించిందన్నారు. రైతులు గ్రామసభను సద్వినియోగినియోగం చేసుకుని రెవెన్యూ శాఖ అధికారులకు దరఖాస్తు రూపంలో సమస్యను వెల్లడించాలన్నారు. దీంతో దరఖాస్తులు క్షుణ్ణంగా పరిశీలించి క్షేత్రస్థాయిలో సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో టిడిపి నియోజకవర్గ లీగల్సేల్ అధ్యక్షులు మేడపాటి గంగాధర్ రెడ్డి, టిడిపి సీనియర్ నాయకులు బి వి కె శివన్నారాయణ, టిడిపి గ్రామ అధ్యక్షుడు గుబ్బల అప్పన్న స్వామి, ప్రధాన కార్యదర్శి ఊడిగ శ్రీనివాసరావు, దొంగ గౌరయ్య, బోరాబత్తుల దుర్గాప్రసాద్. బొక్క శ్రీనివాస్. గుబ్బల వెంకటేశ్వరరావు. పెనుమాక వెంకటేశ్వర్లు. మేడిది చిట్టిబాబు, ఆర్ ఐ కందుల రాంబాబు, వీఆర్వో కుమార్, పంచాయతీ కార్యదర్శి కృష్ణవేణి, నాయకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు

# తామరాడలో అయ్యప్ప స్వామి లక్ష బిల్వార్చన పూజ



**జగ్గంపేట(కిర్లంపూడి), పెన్ పవర్, అక్టోబర్ 22 :** కిర్లంపూడి మండలం తామరాడ గ్రామంలో లక్ష బిల్వార్చన పూజ, పడిపూజ ఘనంగా నిర్వహించారు. కాయల వీరబాబు స్వామి 18 సార్లు అయ్యప్పమాల పూర్తి చేసుకుంటున్న సందర్భంగా లక్ష బిల్వార్చన పూజను తామరాడ స్వాములు ఏర్పాటు చేశారు. అయ్యప్పస్వామి లక్ష బిల్వార్చన మరియు పడిపూజకు తామరాడ స్వాముల ఆహ్వానం మేరకు జగ్గంపేట జనసేన ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో కాయల మణికంఠ, గంధం బాబీ, కాయల వీరబాబు స్వామి, సుంకర రాజు, ఎలుగుబంటి శ్రీను, ఉన్నారు.

# జొన్నాడ దొంగతనం కేస్ లో అంతర్ జిల్లా నేరస్తుల అరెస్ట్ సీఐ విద్యాసాగర్.

- **జల్సాలకు అలవాటు పడి అనేక నేరాలకు పాల్పడిన నిందితులు..**

**రావులపాలెం/అమలాపురం, పెన్ పవర్ స్టాఫ్ రిపోర్టర్ అక్టోబర్ 22:**డా బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కొత్తపేట నియోజక వర్గం, ఆలమూరు మండలం ,జొన్నడ గ్రామంలో ఇటీవల జరిగిన దొంగతనం కేస్ లో నిందితులు పందిరి వెంకటనారాయణ అలియాస్ బుజ్జి( 32 )సం,మరియు షేక్ అహ్మద్ బాషా, (42) లను అరెస్ట్ చేయడం జరిగింది అని స్థానిక ఆలమూరు పోలీస్ స్టేషన్ లో మంగళవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశం లో రావులపాలెం రూరల్ సి.ఐ సిహెచ్ విద్యాసాగర్ తెలియచేసారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలమూరు మండలం జొన్నాడ గ్రామానికి చెందిన చిటికెన సోమరాజు తన భార్య అనారోగ్యం కారణంగా వైద్యం నిమిత్తం తన పెద్ద కుమార్తె ఇంటికి హైదరాబాద్ కు సుమారు నెల రోజుల క్రితం వెళ్లగా, 15.10.2024వ తేదిన సాయంత్రం దొంగతనం జరిగింది అని,17.10.2024వ తేది ఉదయం సదరు ఇంటి పనిమనిషి సమాచారం మేరకు కుటుంబ సభ్యులు ఇంటికి వచ్చి చూడగా ఇంటి తలుపులు బద్దల కొట్టి ఇంటిలో ఉన్న బంగారు వస్తువులను ఎవరో గుర్తుతెలియని వ్యక్తులు దొంగిలించినట్లు గుర్తించి,ఆలమూరు పోలీస్ స్టేషన్ నందు పిర్యాదు చేశారని, సదరు పిర్యాదుపై ఎస్సై ఎం అశోక్ కేసు నమోదు చేసి ,ఏలూరు రేంజ్ ఐజీ జి వి జి అశోక్ కుమార్ ఆదేశాలతో రావులపాలెం రూరల్ సీఐ సీహెచ్ విద్యాసాగర్ దర్యాప్తు చేసి ,నిందితులను అరెస్టు చేసి ఇద్దరు ముద్దాయిల వద్ద నుండి దొంగిలించబడిన 312 గ్రాములు బంగారు వస్తువులు మరియు



రెండు రోల్డ్ గోల్డ్ గాజులు లోనుండి 121 గ్రాములు బంగారు వస్తువులు మరియు రెండవోల్డ్ గోల్డ్ గాజులు రికవరీ చేశాము అని తెలియచేసారు.మిగిలిన వస్తువులను నెల్లూరు ప్రాంతం నుండి రికవరీ చేయవలసి ఉన్నందున ముద్దాయిలను ఆలమూరు కోర్టు మేజిస్ట్రేట్ వారి ముందు హాజరు పరచి, తదుపరి కస్టడీకి తీసుకొని మిగిలిన వస్తువులను రికవరీ చేయడం జరుగుతుంది అని మీడియా కు తెలియచేసారు .ఈ కార్య క్రమంలో రూరల్ సి.ఐ సి హెచ్ విద్యాసాగర్ ఆలమూరు ఎస్సై ఎం అశోక్ మరియు సిబ్బంది పాల్గొన్నారు..

# రైతులు క్రొత్త రకాలు సాగుచేసుకోవాలి-ఏరువాక శాస్త్రవేత్తలు





**తాళ్ళపూడి, పెన్ పవర్, అక్టోబర్ 22:**రైతు కమతాలలో ప్రదర్శన నిమిత్తం వేసిన నూతన వరి రకాల పనితీరు, పంట ఎదుగుదల, దిగుబడులు ఆశాజనకంగా ఉన్నాయని, రైతులు కూడా సంతృప్తి వ్యక్తం చేస్తున్నారని తూర్పుగోదావరి జిల్లా ఏరువాక కేంద్రం కోఆర్డినేటర్ డా.చల్లా వెంకట నరసింహారావు, డా.మానుకొండ శ్రీనివాస్ తెలిపారు. ఈ సార్వాలో పరిశోధన నిమిత్తం రైతు కమతాలలో పరిశీలిస్తున్న రకాలైన బిపిటి 3082, బిపిటి 2841(నల్ల బియ్యం), బిపిటి 2858(ఎర్ర బియ్యం) వంటి నూతన రకాలు మంచి ఫలితాలు ఇస్తున్నాయని మంగళవారం తాళ్లపూడి మండలంలోని వేగేశ్వరపురం, తాళ్లపూడి గ్రామాల వద్ద పొలం పిలుస్తోందని కార్యక్రమంలో క్షేత్ర పరిశీలనలో శాస్త్రవేత్తలు తెలిపారు. డా.నరసింహారావు మాట్లాడుతూ సార్వాలో సాగుచేస్తున్న వరి నూతన రకమైన బిపిటి 2858(ఎర్ర బియ్యం) రకం పంట చేనుపై పడకుండా, సుడిదోమ లేకుండా, కంకి నిండా గింజలతో ఆశాజనకమైన దిగుబడినిస్తున్నదని తెలిపారు. నల్ల బియ్యం రకమైన బీపీటీ 2841 పంట కోత ప్రయోగంలో ఎకరాకు సార్వాలో 36 బస్తాల(75 కిలోలు) ఇచ్చిందన్నారు. ఎర్ర బియ్యం, నల్ల బియ్యం ఆరోగ్యానికి మంచిదని, మంచి పోషక విలువలు కలిగి ఉన్నాయని, సేంద్రియ వ్యవసాయ విధానంలో పండిస్తే మంచి మార్కెట్ విలువ వస్తుందన్నారు. ఎంటియు 1275 కొత్త రకంను కూడా పరిశీలించారని చెప్పారు. డా.మానుకొండ శ్రీనివాస్ మాట్లాడుతూ తూర్పు గోదావరి జిల్లాలో వచ్చే దాల్వాలో సాగుకు అనుకూలమైన రకాలైన ఎంటియు 1121, ఎంటియు 1293, ఎన్ ఎల్ ఆర్ 34449 వంటి రకాలు వేసుకోవాలన్నారు. మినుములో చిత్త పురుగు, పల్లాకు తెగులు గుర్తించి రైతులకు నివారణ చర్యలు సూచించారు. రైతుల పొలాల్లో యాంత్రీకరణలో భాగంగా వరిలో కోత మిషన్లతో పంటను కోసే విధానం ప్రయోజనాలను రైతులకు కార్యక్రమంలో వివరించారు.

ఈ క్షేత్ర ప్రదర్శనలో ఏరువాక కేంద్రం శాత్రవేత్తలు డా.చల్లా వెంకట నరసింహారావు, డా.మానుకొండ శ్రీనివాస్ లతోపాటు జిల్లా వనరుల కేంద్రం ఏడిఏ ఎస్.జయరామలక్ష్మి, మండల వ్యవసాయ అధికారి జి.రుచిత, బి.వెంకన్నబాబు, విఏఏలు పోశమ్మ, గౌతమి, శ్యామ్, సుధీర్, అభ్యుదయ రైతులు బుద్దాల సురేష్, తైలం వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# అస్సాగో బాధితులకు అండగా ఆమరణ నిరాహార నిరసన దీక్ష





**జగ్గంపేట(గోకవరం), పెన్ పవర్, అక్టోబర్ 22:** గోకవరం మండలం గుమ్మళ్ల దొడ్డి గ్రామంలో నిర్మాణం చేసిన అస్సాగో ఇథైల్ ఆల్కహాల్ పరిశ్రమ నుండి వెలువడుతున్న దుర్వాసన, యాష్ వల్ల గుమ్మళ్లదొడ్డి, అచ్యుతాపురం, బాబాజీ పేట, వెదురుపాక గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. సంపూర్ణంగా ఊపిరి పీల్చుకోలేని పరిస్థితి, దయనీయంగా మారిన గర్భిణీల పరిస్థితి, చంటి బిడ్డలు ఊపిరాడక తల్లడిల్లుతున్న కారణంగా అస్సాగో ఈథైల్ ఆల్కహాల్ పరిశ్రమను వెంటనే మూసి వెయ్యాలని, సముద్ర తీర ప్రాంతానికి తరలించుకుపోవాలని ప్రజల తరఫున డిమాండ్ చేస్తూ జగ్గంపేట నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి మరోతి శివ గణేష్, సామాజిక ఉద్యమ కారుడు పాటంశెట్టి సూర్య చంద్రతో కలసి ఆమరణ నిరహార నిరసన దీక్ష మంగళవారం ప్రారంభించారు. ఆమరణ నిరహార దీక్ష కు మద్దతుగా నాలుగు గ్రామాల ప్రజలు మద్దతుగా రాజమండ్రి - మారేడుమిల్లి హైవే రోడ్ పై గుమ్మళ్లదొడ్డి వద్ద రాస్తారోకో నిర్వహించి వాహనాలను గంటకు పైగా నిలువరించి నిరసన తెలియజేశారు. అస్సాగో కంపెనీ ని వెంటనే మూసివేయాలని నినదించారు. దీక్ష శిబిరాన్ని గోకవరం తహసీల్దార్, కోరుకొండ సీఐ , గోకవరం ఎస్ఐ తదితర అధికార్లు సందర్శించారు. కాకినాడ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాదేపల్లి సత్యానందరావు దీక్ష శిబిరాన్ని సందర్శించి మద్దతు తెలియజేశారు. ఈ సందర్భంగా శివ గణేష్, సూర్య చంద్ర లు మాట్లాడుతూ అసాగో ఈథైల్ ఆల్కహాల్ పరిశ్రమ మూసే వరకు, ప్రజలకు న్యాయం జరిగే వరకు ఆమరణ నిరాహారదీక్ష కొనసాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శ్రీ వత్సవాయి సత్యనారాయణ రాజు అనే బాబు, డాక్టర్ నక్క సత్యనారాయణ, గుర్రాల రత్నాజీరావు, బోల్లం బాపిరాజు, సమ్మెట మోహన్, అబ్బిరెడ్డీ రామ భద్రం, గుమ్మల్లదొడ్డి సర్పంచ్ సర్కనం మురళి, వైస్ సర్పంచ్ అభిరెడ్డి సత్యనారాయణ, ఎంపీటీసీ కోట సత్యవతి సూరి బాబు, అధికారి కృష్ణ ప్రసాద్, సందాసు చిన్నబాబు, అచ్చుతాపురం సర్పంచ్ బత్తుల రామకృష్ణ, అధికారి బుజ్జయ్య, నల్లల వెంకన్న బాబు, బాబాజీ పేట ఎంపీటీసీ గొంతిన రామ కృష్ణ, వెదురుపాక బాబు, అధిక సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు.

# నాణ్యతలేని నిర్మాణాలు-
# ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రజలు





**తాళ్ళపూడి, పెన్ పవర్, అక్టోబర్ 22:**తాళ్లపూడి గ్రామ పంచాయతీ పరిధిలో చాలా చోట్ల డ్రైనేజీల పైకప్పులు నాణ్యత లేకపోవడం వల్ల పగిలిపోవడం జరిగింది. ఇలాంటి పరిస్థితుల వలన గ్రామ ప్రజలు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇలాంటి పరిస్థితులకు కారణం అధికారుల లోపమో, కాంట్రాక్టర్ల లోపమో అర్థం కాని పరిస్థితి. అదేవిధంగా తాళ్ళపూడి పంచాయతీ పరిధిలో ప్రైవేటు లేఅవుట్లకి చూపే శ్రద్ధ మండల అధికారులైనా, గ్రామ అధికారులైనా చూపడం లేదని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. తాళ్ళపూడి యూనియన్ బ్యాంక్ వీధిలో నాలుగు రోడ్ల కూడలిలో డ్రైనేజీ పైకప్పు విరిగిపోయి దాన్ని పూడ్చే నాధుడే లేక చాలాకాలం ఉండిపోయింది. గతంలో కొన్ని పత్రికల్లో ఈ విషయం ప్రచురించడం జరిగింది. ఈ మధ్యకాలంలో దానిని పంచాయతీ ఆధ్వర్యంలో సిమెంట్ దిమ్మలతో పూడ్చడం జరిగింది. ఇది కొన్ని రోజులు కూడా నిలబడకుండా మళ్ళీ అదేస్థితికి వచ్చింది. అయితే ఈ నాలుగు రోడ్ల కూడలిలో హాస్పటళ్లు, స్కూళ్ళు, కాలేజీలు అధికంగా ఉండి జనసంచారం ఎక్కువగా ఉంటుంది. పైగా స్కూల్ విద్యార్థులు సైకిళ్ళపై, కాలినడకన ప్రయాణిస్తూ ఉంటారు. ఇలా గోతులతో రోడ్లు ఉండటం వల్ల చాలా ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉన్నాయి. ఇలాంటి పరిణామాలకు భాద్యులు ఎవరు. అదేవిధంగా మెయిన్ రోడ్డు నుండి మాంటిస్సోరి స్కూల్ కి వెళ్ళే దారిలో డ్రైనేజీ నిర్మించి పైకప్పు ఈ మధ్య కాలంలో వేయడం జరిగింది. అది కనీసం కొన్ని రోజులు కూడా మన్నకుండా విరిగిపోవడం జరిగింది. ఇలాంటి నాణ్యతలేని పనులు చేయడం వల్ల ప్రమాదాలు సంభవించవచ్చునని, ప్రభుత్వ సొమ్ముకు గండి పడుతుందని పలువురు అంటున్నారు. ఇలాంటి పరిణామాలకు ఎవరి లోపమో తెలియదు కాని తాళ్లపూడి పంచాయతీ పరిధిలో పనులు నత్త నడకన నడవడం పరిపాటి అయ్యింది. ఇప్పటికైనా తాళ్లపూడి పంచాయతీ పరిధిలోని సంబంధిత అధికారులు స్పందించి ప్రజలకు ఇబ్బంది కలిగే పనులపై శ్రద్ధ పెట్టి పనులు సరిగ్గా అయ్యేలా ప్రయత్నించాలని పలువురు కోరుకుంటున్నారు. అదేవిధంగా తాళ్ళపూడి పంచాయతీ పరిధిలో ప్రైవేటు లేఅవుట్లకి చూపే శ్రద్ధ మిగతా విషయాల్లో అధికారులు చూపడం లేదని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. కేవలం రెండు, మూడు గృహాలు ఉన్న ప్రైవేటు లేఅవుట్లలో పటిష్టమైన సీసీ రోడ్లు, డ్రైనేజీలు, విద్యుత్ వంటి సౌకర్యాలు పుష్కలంగా ఏర్పాటు చేయబడ్డాయి, చేయబడుతున్నాయి. కాంట్రాక్టర్లు, ప్రైవేటు లేఅవుట్ యజమానులు ఇచ్చే కాసులకు కక్కుర్తిపడి అధికారులు ఇలాంటి పనులు చేస్తున్నారేమోనని గ్రామ ప్రజల్లో అనుమానాలు రేకెత్తుతున్నాయి. ఎన్నో సంవత్సరాల నుండి ప్రజలు నివసిస్తున్న ప్రాంతాల్లో మాత్రం చాలా విషయాల్లో అంటే డ్రైనేజీ, రోడ్లు వంటి వాటిలో అరకొర సౌకర్యాలు మాత్రమే కల్పించబడ్డాయి. ఇలాంటి విషయాలలో పై అధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని తాళ్ళపూడి గ్రామ ప్రజలు కోరుతున్నారు.

# నూరు శాతం చిన్న పిల్లల సురక్షితమైన జిల్లాగా కాకినాడ

**జిల్లా కలెక్టర్ షణ్మోహన్**





**కాకినాడ.పెన్ పవర్ అక్టోబరు 22 :** జిల్లాలో చిన్నారుల భద్రత రక్షణకు అధిక ప్రాధాన్యతనిస్తూ నూరు శాతం చిన్న పిల్లల సురక్షితమైన జిల్లాగా కాకినాడను తీర్చిదిద్దేందుకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ అధికారులను ఆదేశించారు. చిన్నారుల భద్రతా, సంరక్షణ, లైంగిక వేధింపులకు గురవకుండా చిన్నారులను కాపాడుకోవడం వంటి అంశాలపై కాకినాడ సీపోర్ట్ లిమిటెడ్,పడాల చారిటబుల్ ట్రస్ట్ సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో మంగళవారం కాకినాడ కలెక్టర్ కార్యాలయంలో వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులకు వర్క్ షాప్ నిర్వహించారు. ఈ వర్క్ షాప్ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ షణ్మోహన్.. ట్రైనీ కలెక్టర్ హెచ్ఎస్ భావనా, అడిషనల్ ఎస్పీ ఎంజేవీ భాస్కర రావులతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రస్తుత రోజుల్లో నిత్యం చిన్నారులు ఏదో ఒకరకంగా లైంగిక వేధింపులకు గురవుతున్నారు. చిన్న వయసులో జరిగే లైంగిక వేధింపుల నుంచి మన పిల్లలను కాపాడుకోవడానికి తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలన్నారు.జిల్లాలో చిన్నారుల భద్రత రక్షణకు అధిక ప్రాధాన్యతనిస్తూ నూరు శాతం చిన్న పిల్లల సురక్షితమైన జిల్లాగా కాకినాడను తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులకు సూచించారు.చిన్నపిల్లల పట్ల ప్రవర్తించాల్సిన తీరుపై సరైన అవగాహన లేకపోవడం వలన మన చుట్టుపక్కల ప్రాంతాల్లోని చిన్నారులు తరుచుగా లైంగిక వేధింపులకు గురవుతున్నారన్నారు.18 సంవత్సరాల లోపు ఉన్న ప్రతి ఒక్కరు పిల్లలేనని,97 శాతం అందరూ తెలిసిన వారి నుంచే పిల్లలు తరచుగా లైంగిక వేధింపుల బారిన పడుతున్నారన్నారు. పిల్లలతో కలిసి పని చేసే ప్రభుత్వ ప్రైవేటు స్వచ్ఛంద సంస్థల భాగస్వామ్యంతో తల్లిదండ్రులతో పాటు చిన్నారులకు సురక్షితమైన స్పర్శ,చెడు స్పర్శ వంటి అంశాలపై అవగాహన కల్పించాలన్నారు. చిన్నారులను లైంగిక వేధింపుల భారీ నుంచి కాపాడేందుకు జిల్లాలో విద్య జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ డ్రామా,పోలీస్, వైద్య ఆరోగ్యశాఖ అధికారులు ప్రత్యేకంగా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ తెలిపారు.అలాగే జిల్లా హెల్ప్ లైన్ నెంబర్ ఒకటి ఏర్పాటు చేసి పిల్లలపై వేధింపుల విషయంలో వచ్చే సమస్యలు స్వయంగా పడాల చారిటబుల్ ట్రస్ట్ ఆధర్యంలో,జిల్లా స్థాయి అధికారుల సహాయంతో పరిష్కరించే దిశగా ఆలోచిస్తున్నామని ఆయన వివరించారు.పడాల చారిటబుల్ ట్రస్ట్ సీఈవో సూర్య ప్రసాద్ మాట్లాడుతూ చిన్నారులలో భౌతికంగా వారి శరీరంలో కలిగే మార్పులు,భావోద్వేగాలు,నిర్లక్ష్యం వంటి కారణాలతో లైంగిక వేధింపులకు గురవుతున్నారన్నారు.తరచుగా చిన్నారులు లైంగిక వేధింపులకు గురికావడాని గల కారణాలు, చిన్నారులకు రక్షణ కల్పిస్తూ భారత రాజ్యాంగంలో పొందుపరిచిన వివిధ చట్టాలకు సంబంధించి ఎన్సీపీఆర్, పోక్సో చట్టాలపై ఆయన పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అధికారులకు అవగాహన కల్పించారు.లైంగిక వేధింపుల పరిష్కార మార్గంలో భాగంగా మండల స్థాయిలో బాలల రక్షణ కమిటీలు ఏర్పాటు వేసి,తద్వారా ట్రెయిన్సర్స్ ని తయారు చేసి ప్రతీ స్కూల్, హాస్టల్, గ్రామంలో అవగాహనా తరగతులు నిర్వహించాలని ఆయన సూచించారు.ఈ వర్క్ షాప్ లో జేడ్పీ సీఈవో వీవీవీఎస్.లక్ష్మణ రావు,ఇంచార్జ్ డీఆర్డీఏ పీడీ కె శ్రీరమణి, ఐసీడీఎస్ పీడీ కె.ప్రవీణ,డ్వామా పీడీ ఎ.వెంకటలక్ష్మి, డీఈవో పీ.రమేశ్, సీపీవో పీ త్రినాథ్, డీపీవో వి.రవికూమార్, ఇతర వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మండిభలో జిల్లా పరిషత్ నిధులతో డ్రైనేజి పనులు ప్రారంభం

- 5లక్షలు జిల్లా పరిషత్ నిధులు కేటాయించిన జెడ్పీ చైర్ పర్సన్ జల్లిపల్లి సుభద్ర.
- జర్రెల పంచాయతీ సర్పంచ్ బొరగం భాగ్యవతి.



**ముంచంగిపుట్టు, పెన్ పవర్, అక్టోబరు 22.**ముంచంగిపుట్టు మండలం జర్రేల పంచాయతీ, మండిభ గ్రామంలో ఐదు లక్షల రూపాయలు జిల్లా పరిషత్ నిధులతో డ్రైనేజీ కాలువ నిర్మాణానికి జర్రేల పంచాయతి సర్పంచ్ బొరగం భాగ్యవతి పూజా కార్యక్రమం చేసి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ భాగ్యవతి మాట్లాడుతూ.. గ్రామంలో డ్రైనేజీ కాలువలేక వర్షాకాలంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ప్రజలు తమకు తెలుపగా ఈ విషయమై జిల్లా పరిషత్ చైర్పర్సన్ జల్లిపల్లి సుభద్ర దృష్టికి తీసుకువెళ్లడం జరిగిందన్నారు. సానుకూలంగా స్పందించిన ఆమె ఐదు లక్షల రూపాయలు నిధులు మంజూరు చేశారని సర్పంచ్ తెలిపారు. దీంతో మండిభ గ్రామంలో డ్రైనేజీ కాలువ నిర్మాణానికి పనులు ప్రారంభించ మన్నారు. ఈ పనులు పూర్తయితే గ్రామస్తులకు డ్రైనేజీ వ్యవస్థ సమస్య తీరుతుందని ఆమె హర్షం వ్యక్తం చేశారు. 5లక్షల నిధులు మంజూరు చేసిన జిల్లా చైర్పర్సన్ సుభద్ర కు గ్రామస్తులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్లు పాలసీ శాంతమ్మ, వైసీపీ నేత ఎన్ సురేష్, నీలకంఠం, సుబ్బారావు, ధనుర్జయ్, సోని, రేణుక,గ్రామ పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.